WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, డిసెంబర్ 26, 2024 | సంపుటి - 21 | సంచిక 99 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



# ఆందోళనలో అన్నదాతలు

- కమ్ముకున్న కారు మబ్బులు
- రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న చిరుజల్లులు
- మూడు రోజులు తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం
- కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం నిల్వలు

## 4 గ్రామాల్లో పూర్తికాని ధాన్యం కొనుగోళ్లు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం అన్నదాతలపై తీవ్ర ప్రబావం చూపుతోంది. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవాలని చూస్తున్న రైతులను ప్రకృతి వైపరీత్యాలు వెంటాడుతూనే ఉన్నాయి. ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంట చేతికందగా ఆ పంటను అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాల్లో నిల్వ చేశారు. అయితే కేంద్రాల్లో కొనుగోళ్లు ఆలస్యం కావడం మరోవైపు బంగాళా ఖాతంలో అల్పపీడనం ఏర్పడి చిరుజల్లులు కురుస్తుండటంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. అంతేకాకుండా రబీ సీజన్‌లో పంటల సాగుకు సమాయాత్తం అవుతున్న రైతులకు సైతం అల్పపీడన ప్రభావ తీవ్రత నారుమడులపై పడుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం నుంచి చిరుజల్లులు పడుతుండగా మరో మూడు రోజుల పాటు తేలిక పాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం ప్రకటించడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది.

## శబరిమలకు పోటెత్తుతున్న భక్తులు

### మకరజ్యోతి నాటికి పెరగనున్న సంఖ్య

4 శబరిమలలో అయ్యప్ప భక్తులు హరిహర సుతుడు అయ్యప్ప దర్శనం కోసం పోటెత్తుతున్నారు. రోజులో వేలాది మంది స్వాములు అయ్యప్పను దర్శనం కోసం బారులు తీరుతున్నారు.



# మాది పేదల ప్రభుత్వం

## పేదలకు అనుకూలంగా నిర్ణయాలు

- మెదక్ చర్చి క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్
- వనదుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన

వందేళ్లు పూర్తిచేసుకున్న మెదక్ చర్చికి దేశస్థాయిలో గుర్తింపు ఉందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ సందర్భంగా మెదక్ చర్చిలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

వివరాలు 2లో.. 12లో..

మెదక్,డిసెంబర్25(నినాదం):

స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు విజ్ఞప్తి మేరకు మెదక్ చర్చి అభివృద్ధికి నిధులు కేటాయించామని సీఎం రేవంత్ చెప్పారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఇక్కడికి వచ్చానని.. సీఎం హోదాలో మళ్లీ వస్తానని అప్పట్లో మాటిచ్చానని రేవంత్‌రెడ్డి గుర్తుచేసుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా అందరినీ కలుసుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లలో దళిత, గిరిజన క్రైస్తవులకు అత్యధికంగా లబ్ది చేకూరుతుందన్నారు. ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.10లక్షలకు పెంచామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పారు. రైతులకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేశామని సీఎం వివరించారు. మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఏసు భక్తులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. వందేళ్లు పూర్తి చేసుకున్న మెదక్ చర్చి గొప్ప దేవాలయంగా గుర్తింపు పొందిందని తెలిపారు. చారిత్రక చర్చి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. మెదక్ చర్చితో తనకున్న అనుబంధాన్ని రేవంత్ గుర్తుచేశారు.

## త్వరలో అతిషిని అరెస్టు చేసే అవకాశం : కేజ్రీవాల్



న్యూఢిల్లీ, నినాదం:

ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. త్వరలో ఢల్లీ సీఎం అతిశీని అరెస్ట్ చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేజ్రీ ట్వీట్ పెట్టారు. త్వరలో జరగబోయే ఢల్లీ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆప్ ప్రభుత్వం రెండు రోజుల క్రితం మహిళా సమ్మాన్ యోజన, సంజీవన యోజన పథకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పథకాలు ప్రకటిండచం కొందరికి నచ్చలేదని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఇందులో భాగంగానే సీఎం అతిశీని తప్పుడు కేసులో అరెస్ట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు. అంతకంటే ముందు పలువురు ఆప్ నేతల ఇళ్లలో సోదాలు జరగొచ్చని పేర్కొన్నారు.

2

## గ్రామ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలి

### విఆర్‌వో, విఏవోలతో మళ్లీ గాడిన పడేసే యత్నం

హైదరాబాద్, నినాదం:

పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దుతో తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నది. రికార్డులకు భద్రత లేకుండా పోయింది. భూముల లెక్కాపత్రం లేదు. జమాబందీ వల్ల భూములు, ప్రభుత్వ ఆస్తులకు లెక్క గట్టేవారు. సరిహద్దులు పక్కాగా ఉండేవి. కానీ అవన్నీ దెబ్బతిన్నా, వాటిని రక్షించే ప్రయత్నం చేయడం లేదు. కెసిఆర్ హయాంలో విఆర్‌వో వ్యవస్థ రద్దుతో ఉన్నది కూడా మాయం చేశారు.

దీంతో తెలంగాణలో భూదోపిడీ కేసులు పెరిగాయి. ప్రభుత్వ, దేవాదాయ, అసైన్డ్ భూములు మాయమయ్యాయి.

02

## అటల్ బిహారీ వాజ్‌పేయి నాణేన్ని విడుదల చేసిన ప్రధాని

### వాజ్‌పేయికి ఘన నివాళులర్పించిన రాష్ట్రపతి, ప్రధాని, ప్రముఖులు





న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (నినాదం):

దివంగత ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయీ 100వ జయంతి ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక నాణేన్ని విడుదల చేశారు. వాజ్‌పేయీ వందవ జయంతి సందర్భంగా రూ.100 స్మారక నాణేన్ని రిలీజ్ చేశారు.

4లో..

## ప్రేమ వేధింపులకు యువతి బలి

### యాసిడ్ తాగి బలవన్మరణం

హైదరాబాద్, (నినాదం):

హైదరాబాద్ జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటు చేసుకుంది. ప్రేమ వేధింపులు తట్టుకోలేక యాసిడ్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన డిగ్రీ విద్యార్థిని చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. న్యూ భవానీ నగర్‌కు చెందిన డిగ్రీ విద్యార్థిని పూర్ణిమ.. మంగళవారం సాయంత్రం కళాశాల నుంచి ఇంటికి రాగానే యాసిడ్ తాగి ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన తల్లిదండ్రులు వెంటనే ఆమెను స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

2

## ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు



- బతికినన్ని రోజులు అంబేడ్కర్‌ను అవమానించిన పార్టీ అది..
- వాజ్‌పేయ్ శతజయంతి వేడుకల్లో కిషన్ రెడ్డి

హైదరాబాద్, నినాదం:

ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. అంబేడ్కర్ బతికినన్ని రోజులు ఆయన్ను కాంగ్రెస్ అవమానించిందని అన్నారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడారు.

▸▸తరువాయి2లో

## హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్

### మహిళలను నమ్మించి మోసం చేసిన రేవంత్‌రెడ్డి

### పండుగలకు కనీసం బట్టలు కూడా ఇవ్వలేని ప్రభుత్వం : ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్, (నినాదం):

ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. రేవంత్ రెడ్డి సర్కార్ మహిళలను నమ్మించి మోసం చేసిందని కవిత ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరల పంపిణీ ఎగిరిపోయాయని ఆమె ఎద్దేవా చేశారు. మెదక్ చర్చిని సందర్శించిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు.

2

## మిత్రపక్షాల మధ్య మరింత సమన్వయం



- నడ్డా నివాసంలో ఎన్డీఏ పక్షాల భేటీ
- అమిత్ షా, చంద్రబాబు తదితరుల హాజరు

పార్లమెంట్ లోపల, బయటా మిత్రపక్షాల సమన్వయం మరింత పెంచుకోవడంపై ఎన్డీయే పక్షాలు దృష్టి సారించాయి. ఈ మేరకు దిల్లీలో భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో ఎన్డీయే పక్షాల ముఖ్య నేతలు చర్చలు జరిపారు. ఈ సమావేశానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, తెలుగుదేశం అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు, జేడీఎస్ ముఖ్యనేత కుమారస్వామి, ఇతర నేతలు హాజరయ్యారు.

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (నినాదం):

అంబేడ్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యల నేపథ్యంలో పార్లమెంట్‌లో రేగిన దుమారం సహా పలు రాజకీయ అంశాలపై ఎన్డీయే నేతలు చర్చించినట్లు తెలిసింది. వాజ్‌పేయీ శత జయంతి వేళ సుపరిపాలన అంశంపైనా నేతలు సమాలోచనలు జరిపారని సమాచారం. జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లును ఇప్పటికే జేపీసీకి పంపినందున అక్కడ కూడా సమన్వయం ఆవశ్యకతపై చర్చించినట్లు తెలిసింది. మిత్రపక్షాల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకోవడం సహా కేంద్ర ప్రభుత్వ పథకాలను లోక్‌సభ నియోజకవర్గాల్లో సమర్థంగా అమలు చేసే అంశాలపై చర్చించినట్లు సమావేశం అనంతరం

▸▸తరువాయి2లో

## రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

### మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



2

యాదాద్రి భువనగిరి, నినాదం:

కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.

## కాంగ్రెస్‌కు అంబేద్కర్ గురించి మాట్లాడే అర్హత లేదు

### అల్లు అర్జున్ విషయంలో ఏదో మతలబు ఉంది: బండి

హైదరాబాద్, (నినాదం):

అంబేడ్కర్ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ నేతలకు లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. మీ డియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. 'ఎన్టీఆర్ మార్గ్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి తాళాలు వేశారు. ఆయన చరిత్ర తెలిపేలా ఉన్న గదుల్లోకి వెళ్లనివ్వడం లేదు. సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి ఒక్కసారి కూడా అక్కడికి వెళ్లలేదు. భాజపా ఒత్తిడి మేరకు గత భారాస ప్రభుత్వం ఆ విగ్రహ నిర్మాణం పూర్తి చేసింది.

2



## హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని సీఎం ప్రకటిస్తారని మహిళలకు ఆశించారు. కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామని ప్రకటన చేస్తారని ఊహించారు. కానీ ప్రభుత్వం ఎటువంటి ఆలోచన చేయడం లేదు. రాష్ట్రంలోని ఒక్కో ఆడబిడ్డకు ప్రభుత్వం రూ. 30 వేలు బాకీ పడిరది. 18 ఏళ్లు నిండిన ఆడ పిల్లలకు స్కూటీ ఇవ్వలేదు. తక్షణమే స్కూటీల పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టాలని కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 40 శాతం నేరాలు పెరిగాయి. నేరాల పెరుగుదల.. ప్రభుత్వం మహిళల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనం. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసే సోయి ప్రభుత్వానికి లేదు. మహిళలు చూస్తూ ఊరుకోబోరు.. కచ్చితంగా ప్రశ్నిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధును ఎగ్గొట్టింది. తక్షణమే రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలి. రైతు భరోసా కింద అర్హులను తగ్గించే ప్రయత్నం చేయవద్దు. కేంద్ర ప్రభుత్వపు నిబంధలను అమలు చేస్తే 30 శాతం రైతులకు కూడా రైతు భరోసా రాదని కవిత పేర్కొన్నారు. మొక్కజొన్నలు, కందులు, సోయాబీన్, పత్తి వంటి పంటలను మద్దతు ధరను పెంచుతామని ఇచ్చిన హామీ ఏమైంది..? ఏడాది కాలంగా ఏ ఒక్క పంటకు మద్దతు ధర ఇవ్వడం లేదు. చక్కెర ఫ్యాక్టరీలను ఎప్పుడు ఓపెన్ చేస్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా రేషన్ కార్డులు ఇవ్వలేదు. ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి రేషన్ బియ్యం పంపిణీ చేయాల్సిందే. తక్షణమే రేషన్ కార్డులు మంజూరు చేయాలని కవిత డిమాండ్ చేశారు. తెలంగాణకు తలమానికం మెదక్ చర్చి. బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్‌కు క్రైస్తవులకు పేగుబంధం ఉంది. తెలంగాణ కోసం ప్రార్థన చేయని చర్చి లేదు. మత సహనానికి నిదర్శనం మెదక్. మెదక్ జిల్లాను కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారు. కేసీఆర్ గోదావరి జలాలతో సింగూరును నింపారు. మెదక్‌కు నీళ్లు వచ్చే కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను ప్రభుత్వం నిలిపివేదయం దారుణం. కేసీఆర్‌పై కోపాన్ని మెదక్ ప్రజలపై తీర్చుకుంటే ఏమొస్తుంది..? కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను కొనసాగించాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్‌కు అంబేడ్కర్ గురించి మాట్లాడే అర్హత లేదు

అంబేడ్కర్‌కు సంబంధించిన పంచ తీర్థాలను రాహుల్ గాంధీ దర్శనం చేస్కోవాలి. అల్లు అర్జున్ ఎపిసోడ్ వెనక చాలా అనుమానాలు వస్తున్నాయి. సినీ పరిశ్రమ ఆంధ్రాకు పోవాలని కాంగ్రెస్ నాయకులు కోరుకుంటున్నారు. ఇండస్ట్రీ ఆంధ్రాకు తరలివెళ్తే తెలంగాణకే నష్టం. మంత్రులు, కాంగ్రెస్ నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుకుండా వారి అధిష్ఠానం అదుపులో పెట్టాలని బండి సంజయ్ అన్నారు.

## ప్రేమ వేధింపులకు యువతి బలి

చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. ప్రేమ పేరుతో నిఖిల్ అనే యువకుడు వేధిస్తున్నాడని, అతని వేధింపులు తట్టుకోలేక తమ కుమార్తె ఆత్మహత్యకు పాల్పడిరదని తల్లి దండ్రులు ఆరోపించారు. యువతి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన జవహర్‌నగర్ పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం పూర్తయిన తర్వాత మృతదేహాన్ని జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చిన కుటుంబసభ్యులు.. ఆందోళనకు దిగారు. తమ కుమార్తె మరణానికి కారణమైన యువకుడిని ఇప్పటివరకు ఎందుకు అరెస్టు చేయలేదని నిలదీశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని.. నిందితుడిని అరెస్టు చేస్తామని పోలీసులు సర్దిచెప్పడంతో ఆందోళన విరమించారు.

## రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి : శ్రీనివాస్‌గౌడ్

అనంతరం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రైతు బంధు అమలుపై స్పష్టమైన హామీని నిలబెట్టుకోవాలి. యాదాద్రికి రాగానే రైతు బంధు హామీ గుర్తుకువస్తుంది. గ్రామాల వారిగా కలెక్టర్ నుంచి పూర్తి స్థాయి నివేదిక తీసుకురావాలి. జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్ అమలు చేయాలి. అప్పుడే ఎన్నికలకు వెళ్ళాలి. న్యాయ పరమైన చిక్కులకు ప్రభుత్వమే బాధ్యత వ్యవహరించాలి. రూపాయి ఖర్చు లేని హామీ రిజర్వేషన్ అమలు చేయాలి అని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని మన్యంకొండ వద్ద రోప్ వే, సకల వసతులు కల్పించడంలో ప్రభుత్వం చొరవ చూపాలి. టెంపుల్ సిటీలో 200 ఎకరాలు గటంలోనే కేటాయించాం. టూరిజం డెవలప్‌మెంట్ అథారిటీ కింద రూ. 2 కోట్లు కేటాయించాం. సినీ పరిశ్రమ తరలిస్తే ఊరుకోం. సంధ్య థియేటర్‌లో జరిగిన ఘటనపై బాధితులకు న్యాయం చేయాలి. రేపు వచ్చేది మా ప్రభుత్వమే, అన్నివిధాలా ఆదుకుంటాం. రియల్ ఎస్టేట్ వ్యాపారం కేసీఆర్ హయాంలో పుంజుకుంది.. ఇప్పుడు కుదేలైంది అని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

## కేన్-బేట్వా నదీ అనుసంధానం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన మోదీ

న్యూఢిల్లీ : కేన్-బేట్వా నదీ అనుసంధానం ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాండ్వా జిల్లాలో ఏర్పాటు చేసిన ఓంకారేశ్వర్ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టును కూడా ఆయన




వర్చువల్‌గా ప్రారంభించారు. కేంద్ర జలవనరుల మంత్రి సీఆర్ పాటిల్, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేన్-బేట్వా నదుల నుంచి తీసుకువచ్చిన నీటి కలశాలను ప్రధాని మోదీకి అందజేశారు. అయితే ఆ కలశాల్లో ఉన్న నీటిని.. ప్రాజెక్టుకు చెందిన నమోనా మోడల్‌పై ప్రధాని మోదీ పోశారు. మధ్యప్రదేశ్‌లోని 10 జిల్లాలకు చెందిన 44 లక్షల మందికి, యూపీకి చెందిన 21 లక్షల మందికి.. నదీ అనుసంధానం ప్రాజెక్టుతో తాగునీటిని అందించనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం 44 వేల కోట్లు ఖర్చు చేయనున్నారు. రెండు వేల గ్రామాల్లోని 7.18 లక్షల వ్యవసాయ కుటుంబాలు లబ్ధిపొందనున్నాయి.

## పీవీ సింధు రిసార్ట్స్ విశేషాలివే..?

హైదరాబాద్ : బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు హైదరాబాదీ వ్యాపారవేత్త వెంకట దత్త సాయిని పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ఆ జంట ఉదయ్‌పూర్‌లోని ఓ రిసార్టులో పెళ్లాడారు. ఆ వెడ్డింగ్ వేదిక గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం. చాలా విలాసవంతమైన, ప్రత్యేకమైన రఫేల్స్ ఉదయ్‌పూర్ రిసార్టులో సింధు పెళ్లి జరిగింది. ఆ కళ్యాణ వేదిక ఇప్పుడు టాక్ ఆఫ్ ద టౌన్‌గా మారింది. సుందరమైన ప్రదేశంలో ఉన్న ఆ ఫైవ్ స్టార్ స్పాట్.. సింధు జీవితంలో ఓ ప్రత్యేకంగా నిలిచింది. 21 ఎకరాలు ఉన్న ఆ ప్యాలెస్.. ఫ్రెంచ్ అల్ట్రా లగ్జరీ బ్రాండ్ రఫేల్స్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రాపర్టీగా గుర్తింపు ఉన్నది. సింగపూర్‌కు చెందిన రఫేల్స్ హోటల్ కూడా ఆ వేదికలోనే ఉన్నట్లు తెలిసింది. ఉదయ్ సాగర్ చెరువు మధ్యలో ఆ హోటల్ ఉంది. అరావలీ పర్వత అందాలు అక్కడ పర్యాటకుల్ని అమితంగా ఆకర్షిస్తుంటాయి. రిసార్టులోని వృక్షాలు,జంతువులు కూడా స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తాయి. ఆ ఖరీదైన హోటల్‌లో ఒక రాత్రి అకామిడేషన్ సుమారు లక్ష వరకు ఉంటుందని భావిస్తున్నారు. ప్రైవేట్ పూల్స్, ఆర్ట్‌వర్క్స్, లాన్లు.. ఎంతో ప్రత్యేకంగా, ఆకర్షణీయంగా ఉంటాయి. యురోప్‌కు చెందిన పల్లాడియన్ ఆర్కిటెక్చర్ స్టైల్‌లో ఆ హోటల్ ప్రాపర్టీని డెకరేట్ చేశారు.



## మాది పేదల ప్రభుత్వం : సీఎం

శతాబ్ది ఉత్సవాలు, భక్తులతో క్రిస్మస్ జరుపుకోవాలనే ఇక్కడకు వచ్చానని తెలిపారు. తమది పేదల ప్రభుత్వమని.. పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకంలో దళితులు, గిరిజనులకు మేలు జరుగుతోందన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్‌తో పాటు మంత్రులు పొంగులేటి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు. కాగా.. మెదక్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా పాపన్న పేట మండలంలోని ఏడుపాయల వనదుర్గామాత అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మెదక్ చర్చికి చేరుకున్నారు. అక్కడ చర్చి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. ఆపై అక్కడ నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

## ఆర్మీ ఆఫీసర్, బ్రిగేడియర్ అమితాబ్ జా మృతి పట్ల యూఎన్ జనరల్ సెక్రటరీ నివాళి

**న్యూఢిల్లీ, నినాదం:**
ఐక్యరాజ్యసమితికి చెందిన పీస్‌కీపింగ్ దళంలో కమాండర్‌గా చేస్తున్న భారతీయ ఆర్మీ ఆఫీసర్, బ్రిగేడియర్ అమితాబ్ జా ఇటీవల ఆకస్మికంగా మృతిచెందారు. ఆయన మృతి పట్ల యూఎన్ ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటేరస్ నివాళి అర్పించారు. సంక్లిష్టమైన సిరియా-ఇజ్రాయిల్ సరిహద్దు సమీపంలో .. యూఎన్ పీస్‌కీపింగ్ ఫోర్స్‌కు అమితాబ్ జా నాయకత్వం వహించారు. యూఎన్ డిస్ఎంగేజ్మెంట్ అబ్జర్వర్ ఫోర్స్‌కు తాత్కాలిక కమాండర్‌గా చేశారాయన. అయితే ఆయన ఆకస్మికంగా మృతి చెందడం పట్ల సెక్రటరీ జనరల్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సిరియాలో అసద్ ప్రభుత్వం కూలిన సమయంలో.. యూఎన్డీఓఎఫ్‌కు యాక్టింగ్ ఫోర్స్ కమాండర్‌గా అమితాబ్ చేశారు. గత ఏడాది ఏప్రిల్‌లో డిప్యూటీ ఫోర్స్ కమాండర్‌గా చేరారు. అయితే సిరియాలో సంక్షోభం ఏర్పడిన సమయంలో ఆ దళానికి ఆయన యాక్టింగ్ చీఫ్‌గా చేశారు. యూఎన్‌డీఓఎఫ్ దళాన్ని 1974లో ఏర్పాటు చేశారు. భద్రతా మండలి ఆధ్వర్యంలో ఆ దళం .. ఇజ్రాయిల్, సిరియా సరిహద్దుల్లో కాల్పుల విమరణ చేపట్టేలా చూసుకుంటుంది. యూఎన్డీఓఎఫ్ దళంలో 201 మంది భారతీయ సైనిక సిబ్బంది ఉన్నది. ఆ దళంలో వివిధ దేశాలకు చెందిన 1117 మంది సైనికులు ఉన్నారు.

## ఏసుక్రీస్తు మార్గంలో పయనించాలి : జగదీశ్‌రెడ్డి

**సూర్యాపేట, నినాదం:**
ఏసుక్రీస్తు చూపిన మార్గంలో అందరూ పయనించి ప్రేమ, కరుణ ఇతరుల పట్ల చూపించాలని, అందరి ప్రార్థనలు ఫలించి ప్రశాంతంగా జీవించాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నిర్మల మాతా చర్చ్, సిల్వి సిలోయం చర్చ్, గ్రేస్ చర్చ్, మన్నా చర్చ్, సెయింట్ బాప్టిస్ట్ చర్చిలలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. అన్ని మతాల ప్రధాన పండగలను అధికారికంగా నిర్వహిస్తూ వాటి ప్రాధాన్యత పెంచిన ఘనత కేసీఆర్‌దే అని స్పష్టం చేశారు. గత పదేండ్లుగా ఆయా మతాల ప్రధాన పండుగలను అధికారికంగా నిర్వహించుకుంటూ మరింత ఐక్యతను పెంచుకున్నామన్నారు. క్రిస్మస్, రంజాన్, దసరా పండుగలకు ప్రత్యేక విందులు, దుస్తులు, సామాగ్రిని పంచుతూ గంగా, జమున, తహజీబ్‌లకు నిలయంగా తెలంగాణ సమాజాన్ని తయారు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అన్ని మతాల ఆశీర్వాదాలు ప్రజలందరిపై ఉండి తెలంగాణ సమాజం మరింత అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాల్ల అన్నపూర్ణ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్, నాయకులు నంద్యాల దయాకర్ రెడ్డి, ఉప్పల ఆనంద్, మారుపెద్ది శ్రీనివాస్ గౌడ్, నెమ్మది బిక్షం, జీడీ భిక్షం, తూడి నరసింహారావు, పూర్ణ శశికాంత్, తాహెర్ పాషా, బత్తుల జానీ, గండూరి కృపాకర్‌లతో పాటు ఆయా చర్చిల పాస్టర్లు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## క్రిస్మస్‌తో శాంతి, సౌభ్రాతృత్వం, సహనం

**తోటివారిని ప్రేమించండి..**

**తోటి వారికి ఉపకారం చేయండి : మాజీ మంత్రి హరీశ్‌రావు**

**సిద్దిపేట, నినాదం:**
ఏసుక్రీస్తు ప్రబోధించిన ప్రేమ, కరుణ, శాంతి ఇతరుల పట్ల చూపించాలని మాజీ మంత్రి హరీశ్‌రావు కోరారు. సిద్దిపేటలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏసు క్రీస్తు జన్మించిన డిసెంబర్ మాసం వచ్చిందంటే క్రైస్తవులందరికీ సంతోషంగా ఉంటుందని అన్నారు. ఈ క్రిస్మస్ మనందరికీ శాంతిని, సౌభ్రాతృత్వాన్ని, సహనాన్ని, క్షమాగుణాన్ని నేర్పుతుందని పేర్కొన్నారు. ఎదుటివారి పట్ల జాలి, దయ, క్షమాగుణం కలిగి ఉండాలని ఏసుక్రీస్తు ప్రబోధించారని హరీశ్‌రావు అన్నారు. తోటివారిని ప్రేమించండి.. తోటి వారికి ఉపకారం చేయండి.. పది మందికి సహాయం చేసినపుడే నీ జన్మ ధన్యమవుతుందని ప్రభువు చెప్పారని తెలిపారు. తనను శిలువ వేసిన వారిని, తనను నానా మాటలు అన్నవారిని కూడా క్షమించండి అన్న గొప్ప దయామయుడు ఏసు క్రీస్తు అని కొనియాడారు. అందుకే ఏసుక్రీస్తు గొప్పతనాన్ని ప్రపంచమంతా గుర్తించిందని అన్నారు. దేశంలో క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా జరిపిన ఒకే ఒక ముఖ్యమంత్రి కేసీఆర్ అని హరీశ్‌రావు కొనియాడారు. క్రిస్మస్ తెల్లవారి బాక్సింగ్ డే రోజు కూడా కేసీఆర్ సెలవుగా ప్రకటించారని గుర్తుచేశారు. బతుకమ్మ పండుగకు హిందువులు, రంజాన్ పండుగకు ముస్లింలు, క్రిస్మస్ పండుగకు క్రైస్తవులు కొత్త బట్టలతో ఉండాలని కేసీఆర్ పదేళ్లపాటు తోఫాను అందించారని తెలిపారు. మీ భవిష్యత్తు బంగారుమయం కావాలని, ఉజ్వలంగా ఉండాలని ఆ ఏసు ప్రభువును మనసారా ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఏసు ప్రభువు చెప్పిన విషయాలన్నింటినీ మనం జీవితంలో ఆచరించాలన్నారు. అప్పుడే అపుడే ఏసు ప్రభువు పట్ల మనం నిజమైన భక్తి చూపిన వారమవుతామని పేర్కొన్నారు.



## ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు



.. ఎన్నికల్లో పోటీ చేసిన అంబేడ్కర్‌ను కాంగ్రెస్ ఓడిరచిందని తెలిపారు. మంత్రిగా ఉన్న అంబేడ్కర్‌తో నెహ్రూ రాజీనామా చేయించారని పేర్కొన్నారు. 1954 నుంచి 88 వరకు నెహ్రూ, ఇందిరాగాంధీ సహా 21 మందికి కాంగ్రెస్ భారతరత్న ఇచ్చిందని.. కానీ అంబేడ్కర్‌ను ఎందుకు విస్మరించిందో సమాధానం చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో అంబేడ్కర్ ఫొటో కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. అంబేడ్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. అబద్ధాలతో ముందుకు వెళ్తున్న పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. దేశ ప్రజల స్ఫూర్తి ప్రదాత వాజ్‌పేయి అని.. భారత దేశ వైభవాన్ని, నైతిక విలువలకు ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. ఆయన ఎప్పుడూ పదవులకు ఆశపడకుండా నిస్వార్థంగా పనిచేశారని చెప్పారు. ఒక్క ఓటుతో అధికారం కోల్పోయినా ప్రజా తీర్పు కోరి మళ్లీ అధికారంలోకి వచ్చారని గుర్తుచేశారు. మోదీ ప్రభుత్వం వాజ్‌పేయి ఆశయాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని చెప్పారు. కుటుంబ రాజకీయాలకు కాంగ్రెస్ తీసుకొచ్చిందని మండిపడ్డారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ నిజస్వరూపాన్ని ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. మాజీ ప్రధాని వాజ్‌పేయి భారత దేశ వైభవాన్ని, నైతిక విలువలను ప్రపంచానికి చాటారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన వాజ్‌పేయి శత జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. చిత్రపటానికి నివాళి అర్పించిన అనంతరం మాట్లాడారు. వాజ్‌పేయి పదవులకు ఆశపడకుండా నిస్వార్థంగా పని చేశారని పేర్కొన్నారు. ఒక్క ఓటుతో అధికారం కోల్పోయినా.. ప్రజాతీర్పు కోరి మళ్లీ అధికారంలోకి వచ్చారని కొనియాడారు. అంబేడ్కర్ రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్తున్న పార్టీ భాజపా అన్నారు. అబద్ధాలతో ముందుకు వెళ్తున్న పార్టీ కాంగ్రెస్ అని ఎద్దేవా చేశారు. అబద్ధాల్లో ఆ పార్టీకి ఆస్కార్ అవార్డు ఇవ్వవచ్చన్నారు. బడుగు, బలహీనవర్గాలు ప్రధాని నరేంద్ర మోదీకి (ఖఓ ఓనీఠతి) మద్దతుగా ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమ్యూనిస్టు వేషాన్ని వేసుకొని ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని భాజపా ఎంపీ లక్ష్మణ్ అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతోందని చెప్పారు. ఆ పార్టీ నేతలు భాజపా, కేంద్ర ప్రభుత్వం మీద విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. దేశానికి వెన్నుపోటు పొడిచి.. మీడియా ముందుకొచ్చి మొసలి కన్నీరు కారుస్తానంటే ఎవరు నమ్మరని ఎద్దేవా చేశారు. సైనికులను కూడా కాంగ్రెస్ పార్టీ అవహేళన చేసి మాట్లాడుతోందని మండిపడ్డారు.

### సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన

## బాధిత కుటుంబానికి 2కోట్ల సాయం

**- ఆస్పత్రిలో బాలుడు శ్రీతేజ్‌కు పరామర్శ - చెక్కును దిల్‌రాజ్‌కు అందించిన అరవింద్**

హైదరాబాద్ :
సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో బాధిత కుటుంబానికి రూ.2కోట్ల సాయం అందజేయనున్నట్లు నిర్మాత అల్లు అరవింద్ తెలిపారు. కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించిన అనంతరం ఆయన ఈ మేరకు తన నిర్ణయాన్ని ప్రకటించారు. నటుడు అల్లు అర్జున్ తరపున రూ.కోటి.. పుష్ప2 నిర్మాతలు, దర్శకుడు సుకుమార్ చెరో రూ.50లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సంబంధిత చెక్కులను ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజుకు అల్లు అరవింద్ అందజేశారు. దిల్ రాజు, పుష్ప 2 నిర్మాత రవిశంకర్‌తో కలిసి అల్లు అరవింద్ కిమ్స్ ఆస్పత్రికి వెళ్లారు. శ్రీతేజ్‌ను ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. బాలుడు తండ్రి భాస్కర్‌తో మాట్లాడారు. అనంతరం అల్లు అరవింద్ మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడిరచారు. 'శ్రీతేజ్ ప్రస్తుతం కోలుకుంటున్నాడని, వెంటిలేషన్ తీసేశారని,. బాలుడు త్వరలోనే మనందరి మధ్య తిరుగుతాడని ఆశిస్తున్నానని అన్నారు. న్యాయపరమైన అంశాల కారణంగా బాధిత కుటుంబ సభ్యులను కలవలేకపోతున్నా. అన్ని రకాల అనుమతులు తీసుకుని శ్రీతేజ్‌ను 10 రోజుల క్రితం పరామర్శించా. ఆ సమయంలో వెంటిలేషన్‌పై ఉన్నాడని అల్లు అరవింద్ తెలిపారు. 'నిన్నటికి, ఈరోజుకి బాలుడి ఆరోగ్యం కాస్త మెరుగు పడిరది. అతడి హెల్త్ కండిషన్ బాగుందని వైద్యులు తెలిపారు. బాలుడి కుటుంబానికి అల్లు అర్జున్, 'పుష్ప 2' నిర్మాతలు, దర్శకుడు



ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్‌మెంట్ అడిగాం. సినీ ప్రముఖులతో ముఖ్యమంత్రిని కలిసి చర్చిస్తాం. హీరోలు, దర్శకులు, నిర్మాతలం కలిసి వెళ్తాం. గురువారం ఉదయం 10 గంటలకు సమావేశం ఉంటుందని దిల్ రాజు తెలిపారు.ఎఫ్‌డీసీ ఛైర్మన్ అయినందుకు సీఎంను కలుస్తున్నారా? ప్రభుత్వం, సినీ పరిశ్రమ మధ్య చోటుచేసుకున్న పరిణామాల గురించి వెళ్తున్నారా? అని దిల్ రాజును మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. తాను చిత్ర పరిశ్రమ వ్యక్తినని, ఇండస్ట్రీ-ప్రభుత్వం మధ్య వారధిగా ఉండాలని సీఎం బాధ్యత ఇచ్చారని, అదే చేస్తున్నానన్నారు. అల్లు అర్జున్‌ను కలిశారా అని అడగ్గా ఇంకా లేదని, త్వరలోనే కలుస్తానని చెప్పారు.

# మిత్రపక్షాల మధ్యమరింత సమన్వయం

తెదేపా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చెప్పారు. ఎన్డీయే భేటీ తర్వాత భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సుమారు 15 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఆ తర్వాత నడ్డా నివాసంలోనే కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి.. సీఎం చంద్రబాబును కలిశారు. విశాఖ ఉక్కు పరిశ్రమను గట్టెక్కించడంపై చర్చించారు. అనంతరం రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్.. చంద్రబాబుతో భేటీ అయ్యారు. రైల్వే జోన్ సహా, రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి అంశాలు చర్చకు వచ్చినట్టు తెలిసింది. చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుతో పాటు పలువురు ఎన్డీయే మిత్రపక్షాలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సమావేశానికి సంబంధించిన అజెండాను అధికారికంగా ప్రకటించనప్పటికీ.. సుపరిపాలన, తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం. ఈ భేటీలో పాల్గొన్నవారిలో జేడీయూ నేత,



కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్, అప్నాదళ్ (ఎస్) అధ్యక్షురాలు, కేంద్రమంత్రి అనుప్రియా పటేల్, జేడీఎస్ నేత, కేంద్రమంత్రి హెచ్‌డీ కుమారస్వామి, హిందుస్థానీ అవామ్ మోర్చా (ఎస్) నేత, కేంద్రమంత్రి జితన్ రామ్ మాంఠీa, ఆర్ఎల్ఎం అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాహా, భారత్ ధర్మ జనసేన పార్టీ అధ్యక్షుడు తుషార్ వెల్లప్పల్లి తదితరులు హాజరయ్యారు. మరోవైపు, దేశ వ్యాప్తంగా ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన రెండు బిల్లుల పరిశీలనకు పీపీ చౌధరి సారథ్యంలో ఏర్పాటైన జేపీసీ జనవరి 8న సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## సిఎం రేవంత్ రెడ్డి నుంచి హార్థిక జన్మదిన శుభాకాంక్షలు అందుకున్న వెలిచాల రాజేందర్ రావు

### ప్రజాసేవలో నిమగ్నమయ్యేందుకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ముఖ్యమంత్రి ఆకాంక్ష



కరీంనగర్, డిసెంబర్ 25 (నినాదం న్యూస్): కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు తన జన్మదినం సందర్భంగా బుధవారం ఉదయం హైదరాబాద్‌లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లి ప్రత్యేకంగా కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజేందర్ రావుకు హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజేందర్ రావు ముఖ్యమంత్రికి పూల కుండిని అందజేశారు. రాజేందర్ రావు నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ కరీంనగర్ అభివృద్ధికి పాటుపడడంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయు రారోగ్యాలు ప్రసాదించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాం క్షించారు. రాజేందర్ రావుతో పాటు ఆయన కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో విలసిల్లాలని, ప్రజలకు మరింత అత్యుత్తమైన సేవలు అందించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించి రాజేందర్ రావు ముఖ్యమంత్రితో మాట్లాడారు. కరీంనగర్ పర్యట నకు రావాలని మరో సారి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సాను కూలంగా స్పందించి త్వరలో కరీంనగర్‌కు వస్తానని పేర్కొన్నారని రాజేందర్ రావు తెలిపారు. కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రికి వివరించారు.

## క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు..

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు....



పెద్దపల్లి, డిసెంబర్ 25 (నినాదం): క్రైస్తవ సోదరీ సోదరులకు ఎమ్మెల్యే విజయ రమణారావు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. బుదవారం పెద్ద పల్లి పట్టణంలోని శాంతినగర్ కాలువ కట్ట సమీపంలోని న్యూ బిలివర్ చర్చ్, కల్వరి ప్రత్యేక్ష ప్రార్థన మంది రంలో, కల్వరెంట్, సి.ఎస్.ఐ చర్చి, క్రిస్మస్ పర్వదినం సందర్భం గా పలు చర్చులల్లో నిర్వహించే ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శు భాకాంక్షలు తెలిపారు ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ, క్రిస్మస్ ఒక ప్రాంత పండుగనే కాదు ప్రపంచ వ్యాప్తంగా జరుపు కుంటున్న పండుగ క్రిస్మస్ పండుగనీ,అలాగే నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని చెప్పిన యేసు క్రీస్తు బోధనలు విశ్వమా నవాళికి మార్గదర్శకం అన్నారు.శాంతి సహనం కరుణ ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని బోధించిన జీసస్ మాటలు సదా అనుసరించాల్సిన మార్గం అన్నారు.మరియు కరుణామయుడు జీసస్ పుట్టినరోజున మీ జీవితంలో ఆనందాలు నిండాలని,శాంతి, సౌభాగ్యాలు కలగాలని కోరు కుంటున్నారు.అలాగే ఏసుక్రీస్తు నేర్పిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం సర్వమత హితంగా పరిపాలన చేస్తుందనీ అన్నారు. అన్ని మతాల ప్రజల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం స్థిర సంకల్పంతో కట్టు బడి పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప మరియు పట్టణ కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, మస్రథ్, భూతగడ్డ సంపత్, తూముల సుభాష్, ఎరుకల కల్పన రమేష్, శ్రీమాన్, బొడ్డుపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## సిఎంతో నేడు టాలీవుడ్ ప్రముఖుల భేటీ

- కమాండ్ కంట్రోల్ వేదికగా సమావేశం
- చిరంజీవి తదితరులు హాజరు కానున్నట్లు సమాచారం



హైదరాబాద్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో టాలీవుడ్ సినీ ప్రముఖులు సమావే శానికి అపాయింట్ మెంట్ ఖరారు అయింది. గురు వారం ఉదయం 10.00 గంటలకు బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ ప్రముఖులు సమావేశం కానున్నారు. టాలీవుడ్ నుంచి మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజుతోపాటు పలువురు నిర్మాతలు, దర్శకులు ఈ సమావేశానికి హాజరుకా నున్నారు. ఇక ప్రభుత్వం తరఫున డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహా తదితరులు ఈ సమావేశంలో పాల్గొను న్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా సినిమా పరిశ్రమల సమస్యలే ఎజెండాపైనే చర్చ జరగనుందని ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నా యి. కానీ అల్లు అర్జున్ ఎపిసోడ్ నేపథ్యంలో రేపటి భేటీపై తీవ్ర ఆసక్తి నెలకొంది. అల్లు అర్జున్, రష్మిక జంటగా నటించిన పుష్ప 2 డిసెంబర్ 5వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. అయితే డిసెంబర్ 04వ తేదీ రాత్రి ఈ చిత్రాన్ని హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్‌లో ప్రీ రిలీజ్ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ చిత్రాన్ని అభిమానులతో వీక్షించేందుకు హీరో అల్లు అర్జున్, హీరోయిన్ రష్మిక తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తొక్కిసలాట చోటు చేసుకుంది. దీంతో రేవతి అనే మహిళ చనిపోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయ పడ్డారు. దీంతో కిమ్స్ ఆసు పత్రిలో శ్రీతేజ్ చికిత్స పొందు తున్నాడు. మరోవైపు ఈ వ్యవహా రంలో హీరో అల్లు అర్జున్‌పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ క్రమంలో అతడిని పోలీసులు అరెస్ట్ చేసి.. జైలుకు తరలించారు. దీంతో అతడు కోర్టును ఆశ్రయించగా.. బెయిల్ మంజూరు అయింది. దీంతో అల్లు అర్జున్ బెయిల్‌పై విడుదల య్యారు. ఈ పరిణామాల నేపథ్యంలో అసెంబ్లీలో సైతం ఈ వ్యవహారంపై తీవ్ర చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం వ్యాఖ్యలపై హీరో అల్లు అర్జున్ స్పందించారు. నేపథ్యంలో పుష్ప 2 చిత్రం విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద చోటు చేసుకున్న పరిణామాలకు సంబంధించిన సీసీ ఫుటేజ్‌లతోపాటు ఆ సమ యంలో విధుల్లో ఉన్న పోలీసులు సైతం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇంకోవైపు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను టాలీవుడ్ పరిశ్రమకు చెందిన వారు పరామర్శిస్తున్నారు.

# కోదాడ వీఆర్వో... మళ్లీ వచ్చేనా..?

- నాలుగేళ్ల తర్వాత తెరపైకి
- ఇతర శాఖల్లోకి వెళ్లిన వాళ్ళు త్వరలోనే సొంత శాఖకు
- సంక్రాంతి నాటికి గ్రామానికో రెవెన్యూ అధికారి, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు
- జిల్లాలో 23 మండలాలు రెండు రెవెన్యూ డివిజన్‌లు, 475 గ్రామాలు
- ప్రభుత్వానికి వారది లేకపోవడంతోనే ఈ నిర్ణయం..?



కోదాడ, డిసెంబర్ 25 (నినాదం న్యూస్): గ్రామీణ నుంచి మండల, జిల్లా, రాష్ట్రస్థాయి వరకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే అధికారులు లేకపోవడంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి వీఆర్వో వ్యవస్థను ప్రారంభించాలని కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే రద్దయిన వ్యవస్థను మళ్లీ ప్రారంభించాలని భావిస్తున్నట్లు సమాచారం. వీఆర్వో వ్యవస్థను రద్దు చేస్తూ 2020 సంవత్సరం లో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్లు వీఆర్వోల నుంచి రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ లేకుండానే పని సులువుగా చేయడానికి ప్రభుత్వం ధరణి వెబ్సైట్ ను తెరపైకి తెచ్చింది. ప్రస్తుత కాంగ్రెస్ రాష్ట్ర సర్కారు కీలక నిర్ణయంతో ఏళుగా రెవెన్యూ శాఖలో వీఆర్వో (విలేజ్ రెవెన్యూ ఆఫీసర్) వ్యవస్థ మళ్లీ ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వం నుంచి వస్తున్న సంకేతాలు దీనికి బలం చేకూర్చుతున్నాయి. రెవెన్యూ ప్రక్షాళనలో భాగంగా సెప్టెంబర్ 7, 2020లో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం విఆర్వో వ్యవస్థను రద్దు చేసిన విషయం తెలిసిందే. దీంతో ఆ శాఖలో వీఆర్వోలుగా పనిచేసిన వారిని ఇతర శాఖలకు బదిలీ చేసింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను తిరిగి ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నట్లు తాజాగా ఆ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంక్రాంతికి గ్రామానికో రెవెన్యూ అధికారి అందుబాటులోకి వస్తారని ప్రకటించారు. ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని తీసుకురానుంది. దీంతో నాలుగేళ్లుగా ఇతర శాఖల్లో పనిచేస్తున్న వీఆర్వోల్లో హర్షం వ్యక్తమవుతోంది.

**అయిష్టంగానే వేరే శాఖల్లోకి...**

ఏళ్లుగా రెవెన్యూ శాఖలో వీఆర్వోలుగా పనిచేసిన వారు ఆ వ్యవస్థ రద్దు కావడంతో ఇతర శాఖలకు వెళ్లక తప్పని పరిస్థితి. అయితే వీరంతా నాలుగేళ్లు గా అయిష్టంగానే పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఆ శాఖల్లో సర్వీసూ రూల్స్ అందు బాటులోకి రాకపోవడంతో పాటు ఇతర అలవెన్స్ లు సైతం ఇవ్వకపోవడంతో అసంతృప్తిగా ఉన్నట్లు పలువురు పేర్కొంటున్నారు. అయితే సూర్యాపేట జిల్లాలో మాత్రం అధికంగా వైద్య విద్య శాఖలోకి విఆర్వోలు వెళ్లారు .ఆ తర్వాత వివిధ కార్పొరేషన్లు మున్సిపాలిటీలు రిజిస్ట్రేషన్ శాఖ ఇలా వివిధ రకాల 33 శాఖలలో చేరే ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు ఉండగా, 475 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి.కోదాడ ,సూర్యాపేట రెవెన్యూ డివిజన్లుగా ఉన్నాయి. గతంలో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా సుమారు 205 మందికి పైగా విఆర్వోలు ప్రజలకు సేవలను అందించారు.

**ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్న విఆర్వోలు...**

ప్రభుత్వం నిర్ణయం మేరకు గతంలో వీఆర్వోలు, వీఆర్ఎలుగా పనిచేసిన వారి నుండి రెవెన్యూ శాఖ అధికారులు ఆప్షన్స్ కోరుతున్నారు. ఈ నెల 28 నాటికి వివరాలన్నీ పంపాలని ఆదేశించడంతో జిల్లాస్థాయిలో అధికారులు వివరాల సేకరణలో నిమగ్నమయ్యారు. గ్రామ రెవెన్యూ అధికారి లేదా సర్వేయర్ గా పనిచేసేందుకు విల్లింగ్ చూపాలి. 15 అంశాలతో కూడిన గూగుల్ ఫామ్ నింపాలని కలెక్టర్లకు సీసీఎల్ఏ ఆదేశాలు జారీ చేసింది. విద్యా అర్హతల ఆధారంగా రెవెన్యూ శాఖలోకి తీసుకునేలా సన్నాహాలు చేస్తున్నారు. ప్రధానంగా డిగ్రీ పూర్తి చేసిన వారిని ముందుగా తీసుకొని మిగిలిన వారిని ఏమి చేయాలని ఆలోచనలో ఉన్నారు. సీసీఎల్ఏ పంపిన ఆదేశాల మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కలెక్టర్లు వివరాలను సేకరించి ఈనెల 28 నాటికి వివరాలు పంపినందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.అర్హతల ఆధారంగా కొంతమందిని సర్వేర్లుగా నియమిస్తున్నందున ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సర్వేయర్ల కొరత కూడా తీరుతుంది. జూనియర్ రెవిన్యూ అధికారి, సర్వేయర్ల పోస్టులను భర్తీ చేసిన తర్వాత ఇంకా ఖాళీగా ఉంటే నోటిఫికేషన్ జారీ చేసి పోస్టులను భర్తీ చేయనున్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని మెజార్టీ వీఆర్వోలు స్వాగతిస్తున్నారు. వీఆర్వోలు లేకపోవడంతో గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులపై భారం ఫడిన సంగతి చూస్తున్నాం. రెవెన్యూ శాఖ నుండి జారీ చేయాల్సిన పలు ధ్రువపత్రాలు పొందేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ క్రమంలో అర్హత కలిగిన వారు సంక్షేమ పథకాలను పొందలేకపోతున్నారు. అన్ని కోణాల్లో పరిశీలించిన ప్రభుత్వం తప్పని పరిస్థితుల్లో తిరిగి గ్రామ స్థాయిలో వీఆర్వోల వ్యవస్థను అమలు చేయాలని నిర్ణయించింది...

# బీజేపీలో చేరిన విశాఖ డెయిరీ పాలక వర్గం

- పురంధేశ్వరి సమక్షంలో చేరిన చైర్మన్
- అవినీతిరహిత పాలన అందిస్తున్న బిజెపి
- మరో రెండు పర్యాయాలు అధికారం బిజెపిదే
- ఎంపి పురంధేశ్వరి స్పష్టీకరణ



రాజమండ్రి: విశాఖ డెయిరీ పాలక వర్గం బీజేపీలో చేరింది. రాజమండ్రిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి సమక్షంలో డెయిరీ చైర్మన్ ఆడారీ ఆనంద్‌తో పాటు డైరెక్టర్లు యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకు మారి బీజేపీ కండువాలను కప్పుకున్నారు. రాజమండ్రి ఎంపీ పురంధేశ్వరి ఆడారి ఆనం ద్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తూ శుభాకాం క్షలు తెలియజేస్తున్నా నన్నారు. వారి తండ్రితో మా నాన్నకు అవినాభావ సంబంధం ఉంద న్నారు. పార్టీలోకి వచ్చిన తరువాత సిద్ధాంతం, క్రమశిక్షణ అవలంబిస్తూ వారి ప్రాంతంలో పార్టీని బలోపేతం చెయ్యడానికి కృషి చేయా లని సూచించారు. ప్రధాని మోడీ అవినీతి రహిత పాలన అందిస్తున్నారని, అలాగే దృఢ నిర్ణయాలు తీసుకోవడంలో దిట్ట అంటూ పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో కూడా బీజేపీని ప్రజలు ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు. 11వ ఆర్థిక శక్తి గా ఉన్న దేశాన్ని 5వ ఆర్థిక శక్తిగా ప్రధాని మోడీ తీర్చిదిద్దారన్నారు. అమిత్ షా అంబేద్కర్‌ను అవమానించారని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందన్నారు. కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్‌కు భారతరత్న ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ట్రైబల్ మహిళను రాష్ట్రపతి చేసిన బీజేపీ.. మహిళ లను ఎంతగా గౌరవిస్తుందో ప్రజలు తెలుసు కోవాలన్నారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలకు బీజేపీ శ్రీకారం చుట్టిందన్నారు. స్వతహాగా బీజేపీలో ప్రజలు చేరుతున్నారని.. 25 లక్షల మంది ప్రజలు పార్టీలో చేరార న్నారు. కేంద్ర ప్రభుత్వం ఏపీకి సహాయ సహ కారాలు అందజేస్తున్నారన్నారు. చిటికెడు మట్టి కూడా గత ప్రభుత్వం విదల్చలేదని విమర్శిం చారు. రాష్ట్రానికి పన్ను రాయితీలు, అమరా వతి నిర్మాణానికి నిధులు, పోలవరం నిర్మాణా నికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుం దన్నారు. గడిచిన 5 ఏళ్లలో రాక్షస విధ్వం సకర పాలన చూశామన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో కచ్చితంగా ఏపీ అభివృద్ధి పదంలో దూసుకుపోతుం దన్నారు. సుపరిపాలన అందిం చడం వల్లే బీజేపీని వరుసగా మూడుసార్లు ప్రజలు గెలిపించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షు రాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధే శ్వరి పేర్కొన్నారు. బీజేపీని మరో రెండు మూడు సార్లు అధికారంలోకి తీసుకురా వడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ బీజేపీకి స్ఫూర్తిదా యకమని ఆయన పేర్కొన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు బీజేపీని సమర్థించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తూర్పుగోదావరి జిల్లా గోక వరం సభలో ఎంపీ పురంధేశ్వరి మాట్లాడారు. కండువా వేసుకోవడమే కాదు.. బాధ్యతలు కూడా తీసుకోవడానికి సిద్ధంగా ఉండాల న్నారు. బీజేపీ రాష్ట్రంలో బలమైన శక్తిగా రూపుదిద్దుకునే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రజలకు ఆమె క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వాజ్‌పేయ్ జన్మదినోత్సవం రోజున చేరికలు రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి నాంది అంటూ ఆమె వ్యాఖ్యానించారు. వాజ్‌పేయ్ జీవిత ప్రస్థానంలో దేశాభివృద్ధికి, పార్టీ ఎదుగుదలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. మహనీయుల ఆశయాలను, సిద్ధాంతాలను ఆచరణలో పెట్టిన రోజు వారికి అర్పించే నిజమైన నివాళులు అంటూ పేర్కొన్నారు. రాజకీయ ప్రజా జీవితంలోకి వచ్చే ప్రతి ఒక్కరూ వాజ్‌పేయ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాల న్నారు. విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలను పెంచే విధంగా సర్వ శిక్షా అభియాన్ ద్వారా ఉచిత విద్యను ప్రవేశపెట్టిన మహనీయుడు వాజ్‌పేయ్ అంటూ చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో 25 లక్షల సభ్యత్వాలను బీజేపీ నమోదు చేయగలిగిందని వెల్లడించారు. ప్రతి వర్గంలో నూ బీజేపీ పట్ల సదుద్దేశం ఉందన్నారు. దేశంలో ఉన్న 1500 పార్టీల్లోనూ బీజేపీ భిన్నమైనదని.. అందుకనే టీ అమ్ముకునే వ్యక్తి ప్రధాని కాగలిగారని .. సాధారణ ట్రైబల్ మహిళ రాష్ట్రపతి కాగలిగిందన్నారు. వాజ్‌పేయ్ అడుగుజాడల్లోనే ప్రధాని మోడీ దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారన్నారు. రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా నిలబెట్టడానికి భారత ప్రధాని మోడీ కృషి చేస్తున్నారన్నారు. బీజేపీ నిమ్న కులాలకు, అట్టడుగు ప్రజలకు న్యాయం చేయడమే బీజేపీ అంతిమ లక్ష్యమని వెల్లడించారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అందరికంటే ఎక్కువ గౌరవించింది బీజేపీ మాత్రమేనన్నారు.

అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చింది బీజేపీనేనని పేర్కొన్నారు. అంబేద్కర్ ఇంటిని సైతం పవిత్ర స్థలంగా మార్చిన పార్టీ బీజేపీనేనని అన్నారు.బీసీ కమిషన్‌కు చట్టబద్ధత కల్పించింది బీజేపీనే అని వెల్లడించారు. కులమతాలకు అతీతంగా బీజేపీ దేశాన్ని అభివృద్ధి చేసిందన్నారు. 33 శాతం మహిళా బిల్లును అమోదించేట్లు చేసిన ఘనత బీజేపీదేనని.. 65 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు మహిళలు గుర్తు రాలేదన్నారు. బెజవాడలో నిర్వహించనున్న హైందవ శంఖారావం విజయవంతం చేయాలని కోరారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌ను కాంగ్రెస్ అనేక సార్లు అవమానించిందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వంలోనే బాబాసాహెబ్ అంబేద్కర్‌కు భారతరత్న వచ్చిందన్నారు. బీసీ కమిషన్‌కు మోడీ ప్రభుత్వమే చట్టబద్ధత కల్పించిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి స్పష్టం చేశారు.

# చెన్నై అన్నా వర్సిటీలో దారుణం : విద్యార్థినిపై అత్యాచారం

చెన్నై: చెన్నైలో అన్నా విశ్వవిద్యాలయం ఆవరణలో 19 ఏళ్ల విద్యార్థినిపై లైంగిక అత్యాచారం జరిగింది. ఆమె మిత్రునిపై గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు దాడి చేశారు. సోమవారం సాయంత్రం జరిగిన ఈ ఘటన మంగళవారం బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసిన తరువాత వెలుగులోకి వచ్చింది. పోలీస్ వర్గాల కథనం ప్రకారం, ఈ కేసు సందర్భంగా కొత్తూరుపురం నుంచి జ్ఞానశేఖరన్ (37) అనే వ్యక్తిని అరెస్టు చేశారు. విశ్వవిద్యాలయం వెలుపల ఫుట్‌పాత్‌పై బిర్యానీ విక్రయిస్తుండే జ్ఞానశేఖరన్ నేరాన్ని ఒప్పుకున్నాడు. అతనికి ఇతర కేసుల్లో ప్రమేయం ఉన్నదా అని పోలీసులు ఆరా తీస్తున్నారు. నిందితుడు ఈ ఘటనను వీడియో తీసి, ఆ ఇద్దరినీ బ్లాక్‌మెయిల్ చేసినట్లు పోలీసులు తెలియజేశారు. మరొక నిందితుని పట్టివేతకు పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. తమిళనాడు బిజెపి అధ్యక్షుడు అన్నామలై దీనిపై స్పందిస్తూ, నిందితులను వెంటనే అరెస్టు చేయాలని కోరారు. శాంతి భద్రతల 'దుస్థితి'పై డిఎంకె ప్రభుత్వాన్ని ఆయన నిశితంగా విమర్శించారు. ఎస్ఎఫ్ఐ, అఖిల భారత మహిళల సంక్షేమ సమాఖ్య సభ్యులు బుధవారం విశ్వవిద్యాలయం ఆవరణ వెలుపల నిరసన ప్రదర్శన నిర్వహించారు.

U GRO CAPITAL LIMITED

4వ అంతస్తు, టవర్ 3, ఈక్వినాక్స్ బిజినెస్ పార్క్, ఎల్‌బిఎస్ రోడ్, కుర్లా, ముంబయి-400070

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ("చట్టం") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని ("రూల్స్") నిబంధనల క్రింద. సదరు చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములు వినియోగించుకొంటూ, UGRO క్యాపిటల్ లిమిటెడ్ అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు స్వీకరణ తేది నుంచి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(ల)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీత(ల)ను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు) జారీచేసినారు. రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల) సర్వీసును నివారిస్తున్నారని దిగువ సంతకందారు సహేతుకంగా నమ్ముతున్నారు. అందువలన నిబంధనల ప్రకారం డిమాండ్ నోటీసులు అతికించడం మరియు ప్రచురణ ద్వారా దానిని అందజేయుచున్నారు. డిమాండ్ నోటీసు(ల) అంశాలు దిగువ తెలుపబడినవి.

| రుణగ్రహీత(ల) పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం |
|---|---|
| 1. మెస్సర్స్ రేణుక సామిల్ మరియు టింబర్ డిపో, 2. చిన్ని నర్సింహా రెడ్డి, 3. చిన్ని రేణుక, 4. చిన్ని నరేష్, 5. చిన్ని సందీప్ రెడ్డి LAN: UGSIDSS0000048949 | నోటీస్ తేది: 13-12-2024 మొత్తం: తేది: 13.12.2024 నాటికి రూ.27,29,227/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల ఇరవై తొమ్మిది వేల రెండు వందల ఇరవై ఏడు మాత్రమే) |

సెక్యూర్డు ఆస్తుల వివరణ: భాగం-1 : (సేల్ డీడ్ నెం.2793/2008), సిద్దిపేట మున్సిపాలిటీ, పట్టణం మరియు జిల్లాలో ప్రస్తుతం కలిసి ఉన్న, పాత జి.పి ప్రశాంత్ నగర్, పాత మదిర లింగారెడ్డిపల్లి గ్రామం వద్ద సర్వే నెం.2035లోని 836.00 చ.గ.లు లేదా 699.002 చ.మీ.ల విస్తీర్ణం ఏరియా, గ్రీన్ కాలనీ, డోర్ నెం.18-1-8/1/ఎ/1 గల స్థిరాస్తి యొక్క యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: శ్రీ జిల్లా కిషన్ ప్లాట్, పడమర: శ్రీ గోపాల్ రావు ప్లాట్, ఉత్తరం: శ్రీ మెరుగు బాలచంద్రం మరియు శ్రీ గడగోని లక్ష్మీనారాయణ ప్లాట్, దక్షిణం: 15' అడుగుల రోడ్డు.
భాగం-2 : (సేల్ డీడ్ నెం.2869/2009), సిద్దిపేట మున్సిపాలిటీ, పట్టణం మరియు జిల్లాలో ప్రస్తుతం కలిసి ఉన్న, పాత జి.పి ప్రశాంత్ నగర్, పాత మదిర లింగారెడ్డిపల్లి గ్రామం వద్ద సర్వే నెం.2035లోని 302.50 చ.గ.లు లేదా 252.92 చ.మీ.ల విస్తీర్ణం ఏరియా, గ్రీన్ కాలనీ, డోర్ నెం.18-1-8/1/ఎ/3 గల ఇంటి స్థిరాస్తి యొక్క యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: శ్రీ చిన్ని నర్సింహా రెడ్డి ఖాళీ ప్రదేశం, పడమర: ప్రభుత్వ భూమి, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: రోడ్డు.

| రుణగ్రహీత(ల) పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం |
|---|---|
| 1. అద్వితి ఫ్యామిలీ రెస్టారెంట్, 2. పంజా ప్రకాష్, 3. పంజా కిష్టవ్వ LAN: HCFSIDSEC00001046716 | నోటీస్ తేది: 06-12-2024 మొత్తం: తేది: 05.12.2024 నాటికి రూ.26,93,563/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల తొంభై మూడు వేల ఐదు వందల అరవై మూడు మాత్రమే) |

సెక్యూర్డు ఆస్తుల వివరణ: దౌల్తాబాద్ మండలం మరియు జిల్లా సిద్దిపేట, దొమ్మాట్ గ్రామం వద్ద (45'-0"అ. × 33'-0"అ.) లేదా 165.00 చ.గ.లు లేదా 137.96 చ.మీ.ల విస్తీర్ణం, ఇం.నెం.4-39 (కొత్త ఇం.నెం.2-4/99) లోని ఖాళీ ప్రదేశం యొక్క ఆర్‌సిసి ఇల్లు మరియు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పొగాకు శ్రీను ఇల్లు, దక్షిణం: సిసి రోడ్డు, తూర్పు: మొహమ్మద్ అమీర్ ఇల్లు, పడమర: బి.చంద్రయ్య ఇల్లు.

| రుణగ్రహీత(ల) పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం |
|---|---|
| 1. లక్ష్మి కిడ్స్ ప్లే మాల్ 2. మాధవి మెర్గు, 3. వేణు మెర్గు, 4. మెర్గు నాగరాజు LAN: HCFSIDSEC00001047121 | నోటీస్ తేది: 06-12-2024 మొత్తం: తేది: 05.12.2024 నాటికి రూ.1,07,72,599/- (రూపాయలు ఒక కోటి ఏడు లక్షల డెబ్బై రెండు వేల ఐదు వందల తొంభై తొమ్మిది మాత్రమే) |

సెక్యూర్డు ఆస్తుల వివరణ: సిద్దిపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సిద్దిపేట వద్ద ప్రస్తుత మున్సిపాలిటీ సిద్దిపేట మరియు జిల్లా సిద్దిపేట, పాత (జి.పి.) ప్రశాంత్ నగర్‌లో కలిగి ఉన్న ఆస్తి యొక్క భాగం. (610.00) చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా, మొదటి అంతస్తు, (757-00) చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్, సర్వే నెం.1608 లోని (150-00) చ.గ.లు లేదా (125.41) చ.మీ.ల విస్తీర్ణం, ఇం.నెం.(17-198/1) గల ఆస్తి యొక్క ఇంటి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: 18' రోడ్డు, దక్షిణం: మెర్గు నాగరాజు ఇల్లు, తూర్పు: బెజుగాం అంజయ్య ఇం.నెం.17-197/1, పడమర: 21' అడుగుల రోడ్డు.
సిద్దిపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సిద్దిపేట వద్ద ప్రస్తుత మున్సిపాలిటీ సిద్దిపేట మరియు జిల్లా సిద్దిపేట, పాత (జి.పి.)లో ప్రశాంత్ నగర్‌లో కలిగి ఉన్న ఆస్తి యొక్క భాగం. 2వ అంతస్తు, (785-00) చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా, మొదటి అంతస్తు (750-00) చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్‌సిసి ప్లింత్ ఏరియా (610-00) చ.అ.ల ప్లింత్ ఏరియా, సర్వే నెం.1608, (130-00) చ.గ.లు లేదా (108.69) చ.మీ.ల విస్తీర్ణం, ఇం.నెం.(17-198/1) గల ఆస్తి యొక్క ఇంటి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: మెర్గు వేణు ఇల్లు, దక్షిణం: పెద్ది విఠల్ ఇల్లు, తూర్పు: బెజుగాం అంజయ్య ఇం.నెం.17-197/1, పడమర: 21' అడుగుల రోడ్డు.

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)ను పాటించాల్సిందిగా మరియు అందులో తెలిపిన డిమాండ్ చేసిన మొత్తాన్ని చెల్లింపు వసూలయ్యే తేదీ వరకు వర్తించు వడ్డీ, ఆలస్య చెల్లింపు జరిమాన, బౌన్స్ చార్జీలు, ఖర్చులు, వ్యయాలు మొదలైన వాటితో పాటు ఈ ప్రచురణ తేది నుంచి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా సూచించడమైనది. UGRO క్యాపిటల్ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం UGRO క్యాపిటల్ లిమిటెడ్ వద్ద రుణగ్రహీత(ల)చే తనఖాపెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(ల) అయిన స్థిరాస్తి(ల)పై సెక్యూర్డ్ రుణము అని రుణగ్రహీత(లు) గమనించవలెను. ఒకవేళ రుణగ్రహీత(లు) నిర్దిష్ట కాలవ్యవధిలోగా పూర్తిగా తమ రుణ బాధ్యతలను తీర్చడంలో విఫలమైన సందర్భములో, రుణగ్రహీత(ల) రుణ ఖాతాలో ఉన్న బకాయిలను వసూలు చేసుకొనుటకు చట్టం మరియు అందులోని నిబంధనల క్రింద లభించే ఏదేని ఇతర పరిష్కారాన్ని కోరడం ద్వారా లేదా అమ్మకం ద్వారా బదిలీతో సహా అయితే పరిమితం కాకుండా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను UGRO క్యాపిటల్ లిమిటెడ్ వినియోగించుకొనుటకు హక్కు కలిగి ఉంటుంది. అమ్మకం లేదా బదిలీ అమలు చేసే ముందు సెక్యూర్డ్ ఆస్తులను అటాచ్ చేయుటకు మరియు/లేదా సీలు వేయుటకు కూడా UGRO క్యాపిటల్ లిమిటెడ్ అధికారం కలిగి ఉంది. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత, UGRO క్యాపిటల్ లిమిటెడ్ రుణగ్రహీత(ల)చే చెల్లించబడే బకాయిలను కవర్‌చేసేందుకు సెక్యూర్డ్ ఆస్తి(ల) విలువ సరిపోయినంతగా లేని సందర్భంలో, మిగిలిన బకాయిలను వసూలుచేయుటకు ప్రత్యేకమైన చట్టబద్దమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు UGRO క్యాపిటల్ లిమిటెడ్ కలిగియుంది. ఏదేని ఇతర చట్టం క్రింద UGRO క్యాపిటల్ లిమిటెడ్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలను ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తి(ల)ను విడిపించుకొనుటకు లభ్యమయ్యే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ని గమనించమని రుణగ్రహీత(ల)ను కోరడమైనది మరియు చట్టంలోని సెక్షన్ 13(13)కు తదుపరి UGRO క్యాపిటల్ లిమిటెడ్ నుండి వ్రాత పూర్వక ముందస్తు సమ్మతి లేకుండా ఏవేని సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం, లీజు లేదా ఇతర విధంగా (సాధారణ వ్యాపార లావాదేవీలు కాకుండా) వాటిని బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/నిషేధించబడినారు మరియు పైన తెలిపిన దానిని పాటించకపోతే చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హులు. డిమాండ్ నోటీసు(ల) కాపీ దిగువ సంతకందారు వద్ద లభించును మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే వాటిని దిగువ సంతకందారు నుండి సేకరించుకోవచ్చును.

ప్రదేశము: తెలంగాణ సం/- సుదెష్ణ నాగ్ (అధీకృత అధికారి)
తేది: 26.12.2024 U GRO క్యాపిటల్ లిమిటెడ్ (authorised.officer@ugrocapital.com) తరఫున

## అల్పపీడనంతో రైతుల్లో ఆందోళన

### వర్షాలతో పంట తడిసి నష్టం



అమరావతి:బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రజల్లో భాయాందో ళనలు కలిగిస్తోంది. ముఖ్యంగా రైతులను మరింత టెన్షన్ పెడుతోంది. మూ డు రోజుల నుంచి అల్ప పీడనం కారణంగా కురుస్తున్న చిరు జల్లులు నిండా ముంచేశాయి. కోతకు సిద్ధంగా ఉన్న పంటను పడుకోబెట్టేశాయి. కొన్ని ప్రాంతాల్లో కోసిన పంట ఎందుకూ పనికి రాకుండా పోతోంది. వరి పనులు నీటిలోనే నానుతున్నాయి. వాటిని ఏం చేయాలో అర్థంకాక ఆకాశం వంక చూస్తున్నారు .రైతులు, వారం పది రోజులు విరామం ఇస్తే పంట చేతికి వస్తుందని ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే రెండు రోజుల నుంచి తేలికపాటి జల్లులు పడుతున్నాయి. రేపు ఎల్లుండి బారీ వర్షాలు పడతాయన్న వాతావరణ శాఖ అంచనాలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ఏడాది పంట బాగా పండిందని మురిసిపోతున్న ఆంధ్రప్రదేశ్ అన్నదాత ఆనందంపై నీళ్లు చల్లుతున్నాయి వరుస అల్పపీడనాలు. ప్రకృతి పగబట్టిందా అన్నట్టు రైతును నట్టేట ముంచుతున్నాయి. నెల రోజుల్లోనే మూడు వాయు గుండాలు బతుకుల్లో సునామీ సృష్టిస్తున్నాయి. అటు శ్రీకాకుళం జిల్లా నుంచి ఇటు చిత్తూరు జిల్లా వరకు అదే పరిస్థితి కనిపిస్తోంది. సంక్రాంతి నాటికి సిరుల పంటను ఇంటికి తీసుకెళ్దామని ఆనందపడుతున్న రైతులకు నిరాశ మిగిలింది. లేకుంటే మొత్తానికే పంటను వదులుకోవాల్సి వస్తుందని వాపోతున్నారు. ఒకట్రెండు రోజులు కాదు నెల రోజుల నుంచి ఎండ మొహం చూసింది లేదని రైతులు అంటున్నారు. ఆకాశం మేఘావృతమై ఉంటోందని దీని వల్ల పొలం పనులు ముందుకు సాగడం లేదని వాపోతున్నారు. కొందరు రైతులు ధైర్యం చేసి కోత కోసినప్పటికీ నూర్పిడి చేసే టైం వర్షాలు ఇవ్వలేదు. పంటలు కుప్ప వేసే లోపు వర్షాలు దంచి కొడుతున్నాయి. మరికొందరు ఏదైతే అది కానీ అని పొలాల్లోనే పంటను వదివలేస్తున్నారు. వరి పంట పరిస్థితి ఇలా ఉంటే పత్తి, మొక్కజొన్న, మిగతా పంటలు మరింత దారుణంగా ఉన్నాయి. కంది, శనగ పూత దశలో ఉందని ఇప్పుడు వర్షాలు పడుతున్నందున ఆ పంట చేతికి అందే పరిస్థితి లేదని వాపోతున్నారు. ఇప్పటికే పత్తి యాభై శాతానికిపైగా ఇటీవల కురిసిన వర్షాలకు పాడైపోయిందని అంటున్నారు. తీత దశలో ఉన్న టైంలో మళ్లీ వర్షాలు అంటే పూర్తిగా ఆ పంట వదులుకోవాల్సిందేనంటున్నారు. ఇప్పటికే దెబ్బతిన్న పొగాకు ఇంకా వర్షాలు పడితే ఆకు రంగు మారిపోతుందని అంటున్నారు. కళ్లముందే పంటలు నీళ్లపాలువుతుంటే ఏం చేయలేక అల్లాడిపోతున్నారు రైతులు. గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో హడావిడిగా పంట నూర్పిడిలు చేసి కోత కోసి సురక్షిత ప్రాంతాలకు తరలించేస్తున్నారు. ఉత్తరాంధ్రలో ఆ పరిస్థితి లేకుండా పోయింది. రైతులకు సరైన వసతులు లేకపోవడం కూడా ఆందోళన కలిగిస్తోంది. రైతులకు అండగా ఉంటామని టీడీపీ నేతలు ధైర్యం చెబుతున్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు పంట నీట మునిగి ప్రాంతాల్లో ఎమ్మెల్యేలు, ఇతర టీడీపీ నేతలు పర్యటిస్తున్నారు. పొలాల్లో తిరుగుతూ రైతులకు భరోసా ఇస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అధైర్య పడొద్దని చెబుతున్నారు. పంట నష్టపోయిన వారికి పరిహారం ఇప్పించే ప్రయత్నాలు కూడా చేస్తామని అంటున్నారు. నీటిలో తడిసిన ధాన్యం మొలకలు రాకుండా ఉండేందుకు ఉప్పు నీటిని పిచికారి చేయాలని అధికారులు సూచిస్తున్నారు.




# అందమైన అబద్ధాలతో ఎంతకాలమీ పాలన!

సంపాదకీయం

వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోందని బిజెపి శ్రేణులు పదేపదే ప్రచారం చేస్తున్నారు. గత పదేళ్లలో క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోవడంలో బిజెపి నేతలు విఫలంఅ వుతూనే ఉన్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారో వారికి పట్టింపు లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పాలన సాగిస్తున్నారు. నిజానికి వికసిత భారత్ లక్ష్యం అయివుంటే ద్రవ్యోల్బణం ఎందుకు దాడి చేస్తోంది. ధరలు ఎందుకు పెరుగుతున్నాయి. నిరుద్యోగం ఎందుకు తాండవిస్తోంది. వీటన్నిటికి పరిష్కారం చూపడంలో మోడీ విఫలం అయ్యారనే చెప్పాలి. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపలేక పోతున్నాం. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపోదు. పీఎం ఫసల్ బీమా యోజన కింద నాలుగు కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోందని చెప్పారు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతున్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిరదంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధంలోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పాలన జరిగిందన్న విషయంలో అబద్ధాలను అందంగా చెప్పారు. 2014కు ముందు దేశం అనేక సవాళ్లను ఎదుర్కొందన్న మోడీ.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని చెప్పడం మోసం చేయడం తప్ప మరోటి కాదు. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని గుర్తించాలి. సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతక గలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్న మాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్య్ర భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నా మని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజల ను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటికల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 60 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి.

# శబరిమలకు పోటెత్తుతున్న భక్తులు

### మకరజ్యోతి నాటికి పెరగనున్న సంఖ్య



**తిరువనంతపురం :**
శబరిమలలో అయ్యప్ప భక్తులు హరిహర సుతుడు అయ్యప్ప దర్శనం కోసం పోటెత్తుతున్నారు. రోజులో వేలాది మంది స్వాములు అయ్యప్పను దర్శనం కోసం బారులు తీరుతున్నారు. మకరజ్యోతికి ముందే దర్శనాలకు భక్తులు పోటెత్తారు. దీంతో పంబాతీరం భక్తజనసంద్రంగా మారింది. శబరిమలకు రికార్డు స్థాయిలో అయ్యప్ప భక్తులు పోటెత్తుతున్నారు. శరణుఘోషతో శబరిమల ప్రతిధ్వనిస్తోంది. కిలో మీటర్ల మేర క్యూ లైన్లు కిక్కిరిసిపోతున్నాయి. అయ్యప్ప దర్శనం కోసం 12 గంటలకు పైగా సమయం పడుతోంది. సన్నిధానాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య రోజుకు లక్ష వరకు ఉంటోందని అంచనా. అయ్యప్ప నెల దర్శనం, నక్షత్ర దర్శనాల కోసం భక్తులు ముందుస్తుగా రిజర్వేషన్ చేసుకుని తరలివచ్చారు. ఇక ఈ సీజన్‌లో ఇప్పటి వరకు మొత్తం30,78,050 మంది భక్తులు శబరిమలను సందర్శించారు. గతేడాది కంటే ఈసారి 4, 45,000 మంది భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. రద్దీ అంతకంతకూ పెరుగుతూనే ఉంది. ఇకనుంచి రోజురోజుకూ రద్దీ మరింత పెరిగే అవకాశం వుంది. ఇప్పటికే కిలోమీటర్ల మేర క్యూ లైన్‌లు కిటకిటలాడుతున్నాయి. రెండు మూడు రోజుల క్రితం వరకు భక్తుల సంఖ్య 80 వేల వరకు ఉండేది. క్రమంగా భక్తుల సంఖ్య లక్షవరకు చేరుకుంటోంది. కానీ ఏర్పాట్లు ఆ స్థాయిలో లేకపోవడంపై భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రద్దీ వేల సంఖ్యలో ఉంటే క్రమబద్ధీకరించడానికి పోలీసుల సంఖ్య వందల్లో కూడా లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కేరళ ప్రభుత్వం ఆదేశించినా.. పోలీసులకు –దేవస్థానంకు మధ్య సమన్వయం కొరవడిరదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పుడే ఇలా వుంటే మకర జ్యోతి నాటికి పరిస్థితి ఏంటన్నది చర్చగా మారింది. మొత్తంగా అయ్యప్పల రాక రోజు రోజుకూ పెరుగుతోంది.

# మెదక్ చర్చిలో శతాబ్ది ఉత్సవాలు

హైదరాబాద్:
మెదక్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు అంగరంగవైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇంచార్జి బిషప్ రైట్ రెవరెండ్ రూబెన్ మార్క్ దైవ వాక్యాన్ని అందించారు. వందేండ్ల మహా దేవాలయంలో ప్రతిష్ట మహోత్సవం జరుపుకుంటున్నందుకు అందరం ధన్యులమని తెలిపారు. దివ్యమైన ఈ మహా దేవాలయంలో 1924 డిసెంబర్ 25న క్రిస్మస్ వేడుకలు జరిగాయని చెప్పారు. తాజాగా వందేండ్ల వేడుకలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో అందరం భాగస్వాములు అయినందుకు ధన్యులమని అన్నారు. ఆసియా ఖండంలోని అతి పెద్దదైన రెండో చారిత్రాత్మక దేవాలయంలో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని ఇంచార్జి బిషప్ రైట్ రెవరెండ్ రూబెన్ మార్క్ తెలిపారు. మన జీవితంలో ఇది ఒక ఒక మైలు రాయి అని పేర్కొన్నారు. జ్ఞానులు ఏసుక్రీస్తు అనుసరించిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. లోక రక్షకుడిగా నన్ను రక్షించడానికి ఏసు వచ్చాడు.. సమస్త మానవాళికి ఏసుప్రభువు ఆశీస్సులు ఉండాలని అన్నారు. స్వార్థం మరియమ్మలో లేదు. ప్రతి ఒక్కరూ నిస్వార్థంగా ఏసుక్రీస్తు మార్గాన్ని అనుసరిస్తూ బతకాలి.' అని సూచించారు.




## అటల్ బిహారీ వాజ్‌పేయి నాణెన్ని విడుదల చేసిన ప్రధాని మోదీ

**వాజ్‌పేయికి ఘన నివాళులర్పించిన రాష్ట్రపతి, ప్రధాని ప్రముఖులు**

న్యూఢిల్లీ :
దివంగత ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయీ 100వ జయంతి ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక నాణేన్ని విడుదల చేశారు. వాజ్‌పేయీ వందవ జయంతి సందర్భంగా రూ.100 స్మారక నాణేన్ని రిలీజ్ చేశారు. అంతేకాకుండా స్టాంప్‌ను కూడా మోదీ విడుదల చేశారు. మరోవైపు వాజ్‌పేయి 100వ జయంతి సందర్భంగా ఇవాళ ఢల్లీలోని సదైవ్ అటల్ స్మారకం వద్ద నేతలు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళి అర్పించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌కడ్, స్పీకర్ ఓం బిర్లా , ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా, హెచ్‌డీ కుమార స్వామి ఇతర కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ఏపీ సీఎం చంద్రబాబు సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, బీజేపీ నేతలు వాజ్‌పేయికి నివాళి అర్పించారు.

# గ్రామ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలి

### విఆర్‌వో, విఎవోలతో మళ్లీ గాడిన పడేసే యత్నం

హైదరాబాద్ :
పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దుతో తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నది. రికార్డులకు భద్రత లేకుండా పోయింది. భూముల లెక్కాపత్రం లేదు. జమాబందీ వల్ల భూములు, ప్రభుత్వ ఆస్తులకు లెక్క గట్టేవారు. సరిహద్దులు పక్కాగా ఉండేవి. కానీ అవన్నీ దెబ్బతిన్నా, వాటిని రక్షించే ప్రయత్నం చేయడం లేదు. కెసిఆర్ హయాంలో విఆర్‌వో వ్యవస్థ రద్దుతో ఉన్నది కూడా మాయం చేశారు. దీంతో తెలంగాణలో భూదోపిడీ కేసులు పెరిగాయి. ప్రభుత్వ, దేవాదాయ, అసైన్డ్ భూములు మాయమయ్యాయి. దీనికి సమాధానం చెప్పకుండా ధరణి పేరుతో మరింతగా దోపిడీ చేశారు. ఈ క్రమంలో మళ్లీ గ్రామీణ రెవెన్యూ వ్యవస్థకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టబోవడం ఆహ్వానించదగ్గ పరిణామం. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ధరణిని రద్దు చేస్తూ భూ భారతి చట్టం తీసుకొచ్చారు. ఈ చట్టంలో భాగంగా వీఆర్వో, వీఆర్‌ఏ వ్యవస్థను తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రెవెన్యూ శాఖలో సంస్కరణల పేరిట వీఆర్‌ఏ, వీఆర్వో లాంటి కీలక వ్యవస్థను రద్దు చేసింది. వాటి స్థానంలో ధరణి పోర్టల్ తీసుకొచ్చి భూములకు సంబంధించిన అనుమతులు మంజూరు చేసి రిజిస్ట్రేషన్లు కొనసాగించారు. ఆ సమయంలో వీఆర్వోలు, వీఆర్‌ఏ లను ఇతర శాఖలకే కేటాయించారు. ఆ సమాచారాన్ని సేకరించి అర్హత ఉన్న ఉద్యోగులను తిరిగి వీఆర్‌ఏ, వీఆర్వోలుగా విధుల్లోకి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. డిసెంబర్ 28 నెలలోగా అందుకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి పెట్టాలని తెలంగాణ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ సోమవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలో మొత్తం 10,911 వరకు రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించాలని నిర్ణయం తీసుకుంది. గతంలో ఉన్న వీఆర్‌ఏ, వీఆర్వోలను ఇతర శాఖల్లోకి బదిలీ చేశారు. వారిని తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకువచ్చేందుకు కసరత్తు మొదలైంది. వారికి తిరిగి వీఆర్‌ఏ, వీఆర్వోలుగా పోస్టింగ్ ఇచ్చే అవకాశం ఉంది. లేకపోతే రెవెన్యూ శాఖలో కాంగ్రెస్ ప్రభుత్వం వేరే ఏదైనా కొత్త పేరుతో వారికి తిరిగి రెవెన్యూ అధికారులుగా పోస్టింగ్ ఇవ్వనున్నారు. ఈ మేరకు భూపరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. డిగ్రీ అర్హత ఉన్న మాజీ వీఆర్‌ఏ, వీఆర్వోలను రెవెన్యూ శాఖలో గతంలో నిర్వహించిన విధులు అప్పగించనున్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో వీఆర్వో వ్యవస్థను పునరుద్ధించాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక వీఆర్వో అధికారిని నియమించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దాంతో పాత ఉద్యోగులను మళ్లీ విధుల్లోకి తీసుకునే దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ నెల 28 వరకు వీఆర్వోలు, వీఆర్‌ఏల పునరుద్ధరణకు గడువు విధిస్తూ తెలంగాణ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్వో, వీఆర్‌ఏలను తిరిగి అదే పోస్టుల్లోకి తీసుకోవడంతో పాటు రెవెన్యూ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేయనుంది. జూనియర్ రెవెన్యూ అధికారి పేరుతో ప్రతి గ్రామంలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తద్వారా భూమి సమస్యల పరిష్కారం అవుతాయని అధికారులు చెబుతున్నారు. ధరణి కారణంగా వేలాది మంది భూములు కోల్పోయారని, అందులో జరిగిన తప్పిదాలను గుర్తించి సమస్య పరిష్కరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు ప్రస్తావించారు.

# ఆందోళనలో అన్నదాతలు

- కమ్ముకున్న కారు మబ్బులు...
- రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న చిరుజల్లులు
- మూడు రోజులు తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం
- కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం నిల్వలు
- గ్రామాల్లో పూర్తికాని ధాన్యం కొనుగోళ్లు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం అన్నదాతలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవాలని చూస్తున్న రైతులను ప్రకృతి వైపరీత్యాలు వెంటాడుతూనే ఉన్నాయి. ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంట చేతికందగా ఆ పంటను అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాల్లో నిల్వ చేశారు. అయితే కేంద్రాల్లో కొనుగోళ్లు ఆలస్యం కావడం మరోవైపు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి చిరుజల్లులు కురుస్తుండటంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. అంతేకాకుండా రబీ సీజన్‌లో పంటల సాగుకు సమాయాత్తం అవుతున్న రైతులకు సైతం అల్పపీడన ప్రభావ తీవ్రత నారుమడులపై పడుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం నుంచి చిరుజల్లులు పడుతుండగా మరో మూడు రోజుల పాటు తేలిక పాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం ప్రకటించడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది.

### గ్రామాల్లో పూర్తి కాని ధాన్యం కొనుగోళ్లు

ఖరీఫ్ సీజన్‌లో పండించిన పంటను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇంకా కొనుగోళ్లు పూర్తి కాలేదు. రాష్ట్రంలోని అనేక కేంద్రాల్లో ఇంకా ధాన్యం నిల్వలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో కేంద్రాలు ప్రారంభం నుంచి కొనుగోళ్లు నెమ్మదిగా సాగాయని దీంతో ఇప్పటి వరకు పూర్తి కాలేకపోయాయని పలువురు రైతులు చెబుతున్నారు. రబీ సీజన్ ప్రారంభం కాక ముందే కొనుగోళ్లు పూర్తి కావాల్సి ఉండగా అలా జరుగలేదని రైతులు వాపోతున్నారు.

### కేంద్రాల్లో తడుస్తున్న ధాన్యం

కొనుగోలు కేంద్రాల్లో మిగిలిన ధాన్యం చిరుజల్లులకు తడిసిపోతున్నాయి. కేంద్రాలకు ధాన్యం ఆలస్యంగా తీసుకురావడం, వాతావరణంలో మార్పుల కారణంగా సరైన మాయిశ్చర్ రాకపోవడంతో తూకం వేయని ధాన్యం తడిసిపోతుంది. మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని తెలిసిన రైతులు ఆయోమయంలో పడుతున్నారు. ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి తమకు నష్టం జరుగకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

### ఇటు కేంద్రం...అటు పంట పొలం

ఖరీఫ్ సీజన్ ముగిసి రబీ సీజన్ ప్రారంభం కావడంతో పంటల సాగుకు రైతులు సమాయత్తం అవుతున్నారు. అయితే ఖరీఫ్‌లో వచ్చిన పంటను అమ్ముకోవడంలో ఆలస్యం జరుతుండటం, మరోవైపు రబీ సీజన్‌లో పంట సాగు చేసుకునే పనుల్లో నిమగ్నం కావడంతో రైతులు ఆగం అవుతున్నారు. కేంద్రాల్లో కొనుగోళ్లు పూర్తికాక నిల్వ ఉన్న ధాన్యం రాశులను వర్షం నుంచి తడవకుండా కాపాడుకునేందుకు నానా తంటాలు పడాల్సి వస్తోంది. మరోవైపు నారుమడులు, దుక్కులు దున్నడంలాంటి పనులు ఉండటంతో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు.

రాష్ట్రంలో రానున్న మూడు రోజులు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. బుధవారం పలు జిల్లాల్లో ఉదయం వేళల్లో దట్టమైన పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే ఐదు రోజులు కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు అధికంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. దక్షిణ ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు తీరం వద్ద, పశ్చిమ మధ్య అల్పపీడన ప్రభావం కొనసాగుతోందని, రాగల 24 గంటల్లో అదే ప్రాంతంలో అల్పపీడనంగా బలహీనపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

### నమోదవుతున్న కనిష్ట ఉష్ణోగ్రతలు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు శాతం కనిష్టంగా ఉండే అవకాశముందని కూడా వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. మంచు కూడా ఏర్పడుతుందని, రహదారులపై ప్రయాణించే వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షాలు పడతాయని,ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది.

### వారం రోజులుగా కేంద్రంలోనే

**రజాక్, రైతు, నాగారం భూపాలపల్లి**



వారం రోజుల నుంచి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్నా. ఇప్పటి వరకు వడ్లు కాంటా కాలేదు. వాతావరణంలో మార్పులు వచ్చి చిరుజల్లులు పడుతున్నయ్. వడ్లు తడవకుండా పరదాలు కప్పినం.. బాగా వాన పడితే వడ్లు మొత్తం తడిసిపోతయ్. వానలు పడకముందే కాంటాలు తొందరగా పెట్టితే ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

### సరైన మాయిశ్చర్ రాలేదని

**బుర్రి మదనయ్య,రైతు నాగారం జయశంకర్ భూపాలపల్లి**



పదిహేను రోజులుగా కేంద్రంలోనే ధాన్యం ఆరబోసిన. గీ మబ్బులకు వడ్లు సరిగ్గాఎండుతలేదు. మాయిశ్చర్ రాలేదని కాంటా పెట్టలేదు. ఇప్పుడేమో వానలు పడుతానయ్. గీ వానకు వడ్లు తడిసిపోయేటట్లు ఉన్నయి. పంట కొనుగోలు చేసి మాకు కష్టాలు రాకుండా చూడాలే.

## భక్తులతో కిటకిటలాడిన ఇంద్రకీలాద్రి



**అమరావతి:** భవానీ దీక్షల విరమణ చివరి రోజు కావడంతో విజయవాడలోని ఇంద్రకీలాద్రి భక్తులతో కిటకిటలాడింది. బుధవారం తెల్లవారుజాము నుంచే భవానీ భక్తులు కృష్ణానది ఒడ్డున స్నానం ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అన్ని క్యూలైన్‌లల్లో ఆలయ అధికారులు భక్తులకు ఉచిత దర్శనం కల్పించారు. క్యూలో నిలుచున్న భక్తులకు 2 నుంచి 3 గంటల సమయం పడుతుందని ఆలయ అధికారులు వివరించారు. అమ్మవారి దర్శనం అనంతరం భవానీ ఘాట్, పున్నమి ఘాట్, సీతమ్మవారి పాదాల సమీపంలో ఏర్పాటుచేసిన తాత్కాలిక కేశఖండన శాల వద్ద దీక్షాదారులు తలనీలాలు సమర్పించుకున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా నుంచి భవానీలు ఇంద్రకీలాద్రికి తరలివచ్చారు. భవానీ దీక్షాదారులు వయసుతో తారతమ్యం లేకుండా ఏడు కిలోమీటర్లు గిరి ప్రదక్షిణ చేశారు. భవానీలతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు. ఆలయ ఈవో రామారావుతో పాటు విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, సంబంధిత శాఖల అధికారులు సెంట్రల్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి భక్తుల రద్దీ, దర్శనాలు, ఇతర సౌకర్యాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఈనెల 21న ప్రారంభమైన దీక్షల విరమణ బుధవారంనాటితో ముగుస్తుంది.

## ఏపీలో కూడా టికెట్లను పెంపుదల చేయొద్దు

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ



**అమరావతి:** తెలంగాణ తరహాలో ఏపీలో కూడా టికెట్ల ధరల పెంపునకు, బెనిఫిట్ షోలకు అనుమతులు ఇవ్వద్దని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ కోరారు. పెద్ద హీరోల సినిమాలకు టికెట్ల ధరలను ఇబ్బడి ముబ్బడిగా పెంచడం పరిపాటిగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది ప్రేక్షకుల జేబులు కొల్లగొట్టడమేనని అభిప్రాయపడ్డారు. అందుకే టికెట్ ధరలను పెంచడం, బెనిఫిట్ షోలకు అనుమతించే విధానాలను సీపీఐ తీవ్రంగా ఖండిస్తు న్నామని తెలిపారు. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడికి కె.రామకృష్ణ ఓ లేఖ రాశారు. పెద్ద హీరోల సినిమాలకు టికెట్ల ధరలను ఇబ్బడిము బ్బడిగా పెంచుతూ, ప్రత్యేక ప్రదర్శనలకు అనుమతినిస్తూ జీవోలు జారీ చేడయం పరిపాటిగా మారిందని సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. ఇది ప్రేక్షకుల జేబులను కొల్లగొట్టడమే అని అభిప్రాయ పడ్డారు. పెద్ద హీరోల సినిమాలను కొన్ని నిర్మాణ సంస్థలు పోటీపడి వందల కోట్ల రూపాయల భారీ బడ్జెట్లతో, ఏళ్ల తరబడి చిత్రీకరిస్తున్నాయని అన్నారు. కనీస సామాజిక స్పృహలేని ఆయా సినిమాల కలెక్షన్ల కోసం టికెట్ ధరలను పెంచాల్సిందిగా, ప్రత్యేక ప్రదర్శనలకు అనుమతినివ్వాల్సిందిగా నిర్మాణ సంస్థలు ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్నాయని పేర్కొన్నారు. సినిమా రంగానికి తలొగ్గి ఏపీ, తెలంగాణ ప్రభు త్వాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా టికెట్ల ధరలను విపరీతంగా పెంచు కునేందుకు, బెనిఫిట్ షోలు వేసేందుకు అనుమ తించాయని చెప్పారు. ఈ విధానాలను సీపీఐ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ చనిపోవడంపై రామకృష్ణ విచారం వ్యక్తం చేశారు. రేవతి కుమారుడు శ్రీతేజ ఆపస్మారక స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడని అన్నారు. ఈ దుర్ఘటన తర్వాత ఇకపై తెలంగాణలో సినిమా టికెట్ల ధరలను పెంచబోమని, ప్రత్యేక ప్రదర్శనలకు అనుమతి ఇవ్వబోమని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారని తెలిపారు. తెలంగాణ తరహాలో ఏపీలో కూడా సినిమా టికెట్ల ధరలు పెంచబోమని, ప్రత్యేక ప్రదర్శనలకు అనుమతి ఇవ్వబోమనే ప్రకటన చేయాలని కోరారు.

### హాట్ కేకుల్లా శ్రీవారి

## ఉత్తరద్వార దర్శనం టిక్కెట్లు

### వెంటనే కొనుగోలు చేసిన భక్తులు

**తిరుమల:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీవారి దర్శనం కోసం భక్తులు పెద్ద ఎత్తున తిరుమలకు తరలివస్తు ఉంటారు. శ్రీవారి ఆలయంలో ఏడాదికి పది రోజులపాటు మాత్రమే భక్తులను అనుమతించే వైకుంఠ ద్వార దర్శనం కోసం ప్రతి హిందూ భక్తుడు పరితపిస్తూ ఉంటారు. దీనితో వైకుంఠ ద్వార దర్శనానికి డిమాండ్ ఎప్పటికప్పుడు పెరిగిపోతూ వస్తూ ఉంది. ఈ ఏడాది కూడా టికెట్లు కలిగిన భక్తులను మాత్రమే వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతించాలని నిర్ణయించింది టీటీడీ. గత ఏడాది తరహాలోనే వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి టికెట్లను ముందస్తుగానే కేటాయించేలా ఏర్పాటు చేస్తుంది టీటీడీ.. ఆన్‌లైన్ సంబంధించిన టికెట్లను 23 ,24వ తేదీలలో విడుదల చేయగా ఆఫ్‌లైన్‌కు సంబంధించిన టికెట్లను జనవరి ఎనిమిదో తేదీ రాత్రి నుంచి విడుదల చేసేలా ఏర్పాట్లు చేస్తుంది టీటీడీ. 23వ తేదీ ఉదయం 11 గంటలకు శ్రీవాణి దర్శన టికెట్లను రోజుకు 18 వందల చొప్పున 10 రోజులకు సంబంధించి 18 వేల టికెట్లను విడుదల చేయగా.. పదివేల 500 విలువచేసే శ్రీవాణి టికెట్లను భక్తులు గంటన్నర సమయంలోనే కొనుగోలు చేసేశారు. ఇక, 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శనానికి సంబంధించి పది రోజులకు సంబంధించి 1,40,000 టికెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేయగా కేవలం 18 నిమిషాల వ్యవధిలోనే భక్తులు వాటిని కొనుగోలు చేసేశారు. లక్షా 40 వేల టికెట్ల కోసం టీటీడీ వెబ్ సైట్ కి 14 లక్షల హిట్లు వచ్చాయంటేనే అర్థం చేసుకోవచ్చు.. స్వామివారి దర్శన టికెట్లకు ఉన్న డిమాండ్. కోటా ముగిసిన భక్తులు టిక్కెట్లు కోసం ప్రయత్నిస్తూనే వున్నారు. ఇక, సర్వదర్శనం భక్తులకు సంబంధించి ప్రతినిత్యం 40,000 చొప్పున 10 రోజులకు సంబంధించి నాలుగు లక్షల టికెట్లను ఆఫ్ లైన్ విధానంలో జారీ చేసేలా టీటీడీ ఏర్పాటు చేస్తుంది. 8వ తేదీ రాత్రి ముందుగా వైకుంఠ ఏకాదశి, ద్వాదశి, ఆ తర్వాత రోజులకు సంబంధించిన టికెట్లను 1,20,000 టికెట్లను తిరుపతిలో విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తుంది టీటీడీ.. తిరుపతిలోని ఎనిమిది ప్రాంతాలతో పాటు తిరుమలలో ఒక ప్రాంతం కలిపి మొత్తంగా 91 కౌంటర్ల ద్వారా ఈ టికెట్లను భక్తులకు జారీ చేసేలా టీటీడీ ముందస్తుగా ఏర్పాటు చేస్తుంది. అటు తర్వాత మిగిలిన ఏడు రోజులకు సంబంధించి ఏ రోజు ఆరోజు కోటాను ముందస్తుగా విడుదల చేయనున్నారు. దీంతో వైకుంఠ ద్వార దర్శన టికెట్ల కోసం పెద్ద సంఖ్యలో భక్తులు ముందస్తుగానే తిరుపతికి చేరుకునే అవకాశం ఉంది.

### పార్శిల్‌లో డెడ్‌బాడీ కేసును

# ఛేదించిన పోలీసులు

### అమాయకుడిని హత్య చేసిన నిందితుడు - అన్ని కోణాల్లో కేసు పరిశీలిస్తున్న పోలీసులు



**పశ్చిమగోదావరి:** ఏపీలో డెబ్‌బాడీ పార్శిల్ కేసు అనేక మలుపులు తిరుగుతూ తీవ్ర ఉత్కంఠను రేపుతోంది. మొదట్లో సాగి తులిసి అనే మహిళ ఇంటికి డెడ్‌బాడీ పార్శిల్ రావడం తీవ్ర కలకలం రేపగా.. అసలు ఈ డెడ్ బాడీ ఎవరిది?.. ఎవరు హత్య చేశారు? అనేదానిపై పోలీసులు లోతైన విచారణ జరిపారు. చివరకు డెడ్ బాడీ ఎవరిదో గుర్తించారు. అలాగే నిందితుడిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే డెడ్ బాడీ గురించి పోలీసులు చేపట్టిన విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పనికోసం వచ్చిన వాడిని హతమార్చడాన్ని ఎవరూ జీర్ణించుకోలేని పరిస్థితి. ఇటీవల పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం యండగండిలో సాగి తలసి అనే మహిళ ఇంటికి పార్శిల్ వచ్చింది. దాన్ని తెరిచి చూడా అందులో ఉన్నదాన్ని చూసి సదరు మహిళ షాక్‌కు గురైంది. పార్శిల్‌గా డెడ్‌బాడీ రావడంతో మహిళ పోలీసులకు సమాచారం అందించింది. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు డెడ్‌బాడీని స్వాధీనం చేసుకున్నారు. అలాగే మృతదేహాన్ని గుర్తించడంలోనూ పోలీసులు పురోగతి సాధించారు. పార్శిల్‌గా వచ్చిన డెడ్‌బాడీ కాళ్ల గ్రామానికి చెందిన పర్లయ్యదిగా గుర్తించారు. అలాగే పర్లయ్యను హత్య చేసింది తులసి సోదరి భర్త శ్రీధర్ వర్మగా నిర్ధారించారు. ఈ క్రమంలో శ్రీధర వర్మ కోసం తీవ్రంగా గాలించిన పోలీసులు చివరకు అతడిని పట్టుకుని రహస్యంగా విచారణ చేపట్టారు. అయితే నిందుతుడు శ్రీధర్ వర్మ గురించి విస్తుపోయే నిజాలు బయటకు వచ్చాయి. శ్రీధర్ వర్మకు మూడు పేర్లు, ముగ్గురు భార్యలు ఉన్నట్లు తెలిసింది. శ్రీధర్ వర్మ రెండో భార్య అక్క సాగి తులసితో ఆస్థి వ్యవహారానికి సంబంధించి గొడవు నడుస్తున్నాయని.. ఈ క్రమంలో ఆమెను బెదరించడానికి పక్కా స్కెచ్‌తో పర్లయ్యను హత్య చేసి పార్శిల్‌గా పంపించినట్లు బయటపడింది. అయితే హత్య విషయంలోనూ నిందుతుడు ముందగానే పెద్ద ప్లాన్ వేసుకున్నాడు. ఇందులో భాగంగా రెండు శవపేటికలను తయారు చేయించాడు. అలాగే రోజు వారీ కూలీలైన పర్లయ్య, రాజులను పని ఇప్పిస్తానంటూ తీసుకెళ్లాడు. ముందుగా అనుకున్న ప్రకారం వారిలో ఒకరిని చంపి పార్శిల్ చేయాలని భావించాడు. అయితే రాజుకు కుటుంబసభ్యులు ఉన్నందును అతడిని చంపితే గొడవలు అవుతాయని భావించిన శ్రీధర్ వర్మ.. పర్లయ్యను చంపాలని నిర్ణయించుకున్నాడు. పర్లయ్యకు కుటుంబసభ్యుల ఉన్నా వారు పట్టించుకోరని భావించిన శ్రీధర్.. అనుకున్న ప్రకారం పర్లయ్యను హతమార్చాడు. ఇదంతా మూడో భార్య ఇంట్లోనే జరిగినట్లు తెలుస్తోంది. మూడో భార్య ఇంట్లో పర్లయ్యను హత్య చేసి ఆపై తాను ముందు సిద్ధం చేసిపెట్టుకున్న శవపేటికలో మృతదేహాన్ని ఉంచాడు. స్వయంగా శ్రీధర్ వర్మనే కారులో పార్శిల్‌ను తీసుకెళ్లి తులసి ఇంట్లో పెట్టి.. ఓపెన్ చేసి పరారైనట్లు స్థానికులు చెబుతున్న మాట. అయితే ఈ మొత్తం వ్యహారంలో శ్రీధర్ వర్మ మూడో భార్య ప్రమేయం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు పర్లయ్య మృతిపై కాళ్ల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివాదరహితుడిగా ఉన్న పర్లయ్యను ఇంత దారుణంగా హత్య చేయడంతో వారు తట్టుకోలేకపోతున్నారు. అమాయకుడిని అన్యాయంగా చంపేశారని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. అలాగే మూడో భార్య ఇంట్లో మరో శవపేటికను కూడా పోలీసులు గుర్తించారు. అసలు ఇంకో శవపేటికను శ్రీధర్ వర్మ ఎందుకు తీసుకువచ్చాడనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. అలాగే నిందితుడి ఇంట్లో పోలీసులు సెర్చ్ చేయగా చేతబడి చేసే సామాగ్రి కూడా లభించడంతో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు శ్రీధర్ వర్మ వృత్తి ఏంటి అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ముఖ్యంగా తులసిని ఆస్తి కోసమే బెదిరించడానికి ఎలాంటి సంబంధం లేని పర్లయ్యను ఎందుకు హత్య చేశాడు అనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. అలాగే ఒకరిని హత్య చేయాలని భావించిన శ్రీధర్ వర్మ.. రెండు శవ పేటికలను ఎందుకు తయారు చేయించాడు? శ్రీధర్ వర్మ టార్గెట్ మరొకరు ఉన్నారా? కేవలం తులసిని బెదిరించడానికే ఇంత స్కెచ్ వేశాడా? లేక మరే ఇతర కారణాలు ఉన్నాయా అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు పోలీసుల విచారణకు శ్రీధర్ వర్మ సహకరించడం లేదని.. పోలీసులు వేస్తున్న ప్రశ్నలకు శ్రీధర్ వర్మ సరైన సమాధానాలు చెప్పడం లేదని తెలుస్తోంది. మొత్తానికి డెడ్ బాడీ పార్శిల్ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు.. ఇందులో ఎవరెవరు ఉన్నారనే దానిపై పోలీసుల విచారణ కొనసాగుతోంది.

# అవినీతి రిపోర్టు విమర్శ కాదు

- ఏ శాఖలో ఏ స్థాయిలో ఉందని చూపడం
- ప్రభుత్వ పనుల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి
- అధికారులకు రోస్టింగ్ ప్రకారం పోస్టింగ్ ఇవ్వాలి
- ప్రతి ఫైలు ప్రభుత్వ వెబ్‌సైటులో పెట్టండి
- యూత్ ఫర్ యాంటీ కరప్షన్ రిపోర్ట్ విడుదల చేసిన మాజీ సిబిఐ జేడీ లక్ష్మినారాయణ




**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** అవినీతి నిర్మూలన కోసం యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ వినూత్న కార్యక్రమాలు చేస్తోంది. అందులో భాగంగా ప్రపంచ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ అధికారుల అవినీతి, నాయకుల పనితీరుపై సర్వే నిర్వహించింది. ఈ సర్వే నివేదికను యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ప్రధాన సలహాదారులు మాజీ సిబిఐ జేడీ లక్ష్మినారాయణ, సంస్థ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి విడుదల చేశారు. మాజీ సిబిఐ జేడీ లక్ష్మినారాయణ మాట్లాడుతూ అవినీతి అనేది ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న సమస్య. అందుకని ట్రాన్సపరేషన్ ఇంటర్నేషనల్ అనే సంస్థ ప్రతి సంవత్సరం ప్రపంచంలో ఉన్న దేశాలకు ఒక ర్యాంకు ఇస్తోంది దానిని సిపిఐ అంటారు. ప్రజల దృష్టిలో మా దేశంలో అవినీతి ఎంత ఉంది అనే దానిపై ర్యాంకింగ్ ఇస్తారు. ఈ ర్యాంకింగ్‌లో నార్వే, స్వీడన్, స్విట్జర్లాండ్ ఈ దేశాలు టాప్‌లో ఉంటాయి. అంటే ఆ దేశాలలో అవినీతి లేదు. ప్రపంచ వ్యాప్తంగా మిగతా దేశాల్లో అవినీతి ఏలా తగ్గించాలి అనే దానిపై పరిశోధిస్తున్నారు. అవినీతి వలన ప్రభుత్వంలో ఉన్న అధికారులు సరిగ్గా పనిచేయరు. ప్రతి దానికి ఏదో ఒకటి ఆశిస్తారు. ఆ తర్వాత నాణ్యత కూడా లోపిస్తుంది. రోడ్లు వేస్తారు కాని అవి ఆరునెలల్లోనే పోతాయి దానికి ప్రధాన కారణం అవినీతి. కాబట్టి అవినీతి అనేది ప్రతి ప్రాంతంలో ఉంది. ప్రతి ప్రభుత్వ శాఖలో ఉంది. అవినీతి ఏ స్థాయిలో ఉందనే దానిపై యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ మన తెలంగాణ రాష్ట్రంలో వారు వారి వాలంటీర్ల ద్వారా సర్వే చేసి అవినీతి ఏలా ఉందనే దానిపై మళ్లీ ప్రభుత్వానికే రిపోర్ట్ అందజేస్తారు. ప్రభుత్వాలు దీనిపై చర్యలు తీసుకొని అవినీతి తగ్గించాలి. తెలంగాణలో ఈ సారి చేసిన సర్వేలో 14345మందిని సర్వే చేశారు. అన్ని వర్గాల వారిని, గ్రామ, పట్టణ, జిల్లా, నగరాల వారీగా అడిగారు. చాలా మంది బ్రోకర్ ద్వారా ఇస్తున్నారని చెప్పారు. మేము ఈ సర్వే ద్వారా ప్రభుత్వాన్ని ఎత్తి చూపడం లేదు. రిపోర్టు ఇలా ఉందని చెపుతున్నాం. ప్రభుత్వం కూడా ఈ రిపోర్టు చూసి అవినీతి నిర్మూలనకు ఏం చేయాలి అనేది ఆలోచించాలి. ప్రజలకు, అధికారులకు మధ్యలో ఉన్న కాంట్రాక్టును తగ్గించాలి. ఉదాహరణకు ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంటును చూస్తే దానిని ఫేస్‌లెస్ అంటారు. ఇంతకు ముందు ఆఫీసుకు వెళ్లాల్సి వచ్చేది. కాని ఇప్పుడు అంతా ఆన్‌లైన్‌లో జరిగింది. మేము ఈ రిపోర్టు ద్వారా ప్రభుత్వానికి చెప్పేది ఏంటంటే టెక్నాలజీ తీసుకురండి. అవినీతి నిర్మూలనకు యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ప్రభుత్వానికి సూచనలు చేస్తోంది. ప్రతి ఆఫీసులో ఉద్యోగి వెనకాల నేను లంచం తీసుకోను అని స్టిక్కర్ అంటించండి. ప్రభుత్వ కార్యాలయాలలో బ్రోకర్లు అనేది ఉండకూడదు. ప్రతి ఫైలు పారదర్శకంగా జరగాలి. ప్రభుత్వం ఫైల్స్ ఎందుకు దాచుకోవాలి. ప్రతి ఫైలు వెబ్‌సైట్‌లో పెట్టండి. అధికారులు ఏం చేస్తున్నారో ప్రజలు చూస్తారు. ట్రాన్స్‌పరెన్సీ కోసం ప్రభుత్వం ఈ విధంగా చర్యలు తీసుకోవాలి. ఎక్కడ కూడా క్యాష్ పేమెంట్ ఉండకుండా, డిజిటల్ పేమెంట్ పెట్టాలి. రిజిస్ట్రేషన్ ఆఫీసులో ప్రతి ఫైలు కూడా ఆన్‌లైన్‌లో పెట్టండి. అక్కడ ఏం జరుగుతుందో ప్రజలు చూస్తారు. థర్ పార్టీ కూడా ప్రభుత్వ కార్యాలయాల్లో ఇన్‌వాల్వ్ చేయండి. అవినీతి వల్ల బ్లాక్‌మనీ జనరేట్ అవుతోంది. దీని వల్ల ఎన్నికల్లో డబ్బు ప్రవహిస్తోంది. ఒక్కొక్క వ్యక్తి పదుల సంఖ్యలో కోట్లాది రూపాయలు పెట్టాలి. కేంద్ర ప్రభుత్వం వారి ఎన్నికల ఖర్చు 6800 కోట్లు అని చెప్పింది, కాని వారి ఇన్‌డైరెక్ట్‌గా పెట్టింది 1.25000 వేల కోట్లు రూపాయలు. ఇదంతా బ్లాక్ మనీ. దీనికి ప్రధాన కారణం అవినీతి. ప్రభుత్వం అవినీతి నిర్మూలనకు ప్రజల నుంచి కూడా సలహాలు తీసుకొవాలి. ఇండిపెండెంట్ బాడీని ఏర్పాటు చేయాలి. రోడ్లు, ప్రాజెక్టులు నిర్మించేటప్పుడు దాని మానిటరింగ్ ప్రజలకు వదిలేయాలి. అనేక సంధర్భాల్లో మనం అవినీతిని తగ్గించే అవకాశం ఉంది. కాని దానికి కావాల్సింది చిత్తశుద్ధి. మాకు సంబంధించిన అధికారులకు పోస్టింగ్‌లు ఇవ్వడం అనేది ప్రభుత్వాలు మానుకోవాలి. ఎవరూ బాగా పనిచేస్తే వారికి రోస్టర్ పద్దతి ప్రకారం పోస్టింగ్ ఇవ్వాలి. ఈ రిపోర్ట్ ప్రభుత్వానికి విమర్శ కాదు. ఎందుకంటే అవినీతి ఉందనేది ప్రతి ఒక్కరికి తెలుసు, అది ఏ స్థాయిలో ఉందని అది అంచనా వేసి ప్రతి సంవత్సరం ఇవ్వడం జరుగుతోంది. ప్రభుత్వం దీనిని పాజిటివ్‌గా తీసుకొని ఇందులో ఏ విధమైన దిద్దుబాటు చెయ్యాలో ఆలోచన చేయాలి. ఈ రిపోర్ట్ ఆవిష్కరణలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ బృందం కొన్నె దేవేందర్, కొమటి రమేష్‌బాబు, ప్రదీప్ రెడ్డి, గీతానంద్, బత్తిని రాజేశ్, కొక్కుల ప్రశాంత్, నాగేంద్ర, నరేష్ పాల్గొన్నారు.

### శాఖల వారీగా

| | |
|---|---|
| 1.రెవెన్యూ 76.7 | 10.ఆసుపత్రులు 37.7 |
| 2.విద్యుత్తు 59.7 | 11.ఇరిగేషన్ 34.9 |
| 3.రిజిస్ట్రేషన్ 55.4 | 12.బ్యాంక్స్ 33.3 |
| 4.పోలీసు 52.3 | 13.ఎడ్యుకేషన్ 31.7 |
| 5.మున్సిపల్ 49.4 | 14.ఫైర్ 31.2 |
| 6.ఎక్సైజ్ 47.8 | 15.సోషల్ వెల్ఫేర్ 30.7 |
| 7.ట్రెజరీ 46.4 | 16.పొల్యూషన్ 29.9 |
| 8.రవాణా 42.1 | 17.ఎస్జిఓ 29.3 |
| 9.పంచాయతీలు 39.2 | 18.అటవీ శాఖ 28.2 |

## టీటీడీకి రిలయన్స్ ఇండస్ట్రీస్ సీఈవో భారీ విరాళం

**తిరుమల :** తిరుమల వేంకటేశ్వరస్వామికి ఓ భక్తుడు భారీ విరాళం అందజేశారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ సీఈవో పి.ఎం.ఎస్.ప్రసాద్ బుధవారం టీటీడీ ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు కోటి పదకొండు లక్షల పదకొండు వేల నూట పదకొండు రూపాయలను విరాళంగా అందించారు. ఈ మేరకు విరాళం డీడీని శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేశారు. ఇటీవల తిరుపతికి చెందిన వ్యాపారి ఒకరు స్వామివారికి కోటి రూపాయలను అందజేసిన విషయం తెలిసిందే. జనవరి 7న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జనవరి 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. సాధారణంగా సంవత్సరంలో నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు మంగళవారం ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించడం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

### భరతజాతి గర్వించదగ్గ నేత

## అటల్ బిహారీ వాజ్‌పేయి

### వాజ్‌పేయికి నివాళి అర్పించిన ఏపీ సీఎం



**అమరావతి :** భరత జాతి గర్వించదగిన నేత భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి సందర్భంగా ఆయనకు సీఎం చంద్రబాబు ఘననివాళులు అర్పించారు. ఢిల్లీలోని 'సదైవ్ అటల్' స్మారక చిహ్నం వద్ద మాజీ ప్రధానికి ఘటన నివాళులు అర్పించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ కర్, ప్రధాని మోదీ, స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి, బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, పలువురు కేంద్ర మంత్రులు సైతం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో అటల్ బిహారీ వాజ్ పేయిని ప్రశంసిస్తూ ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఆయనతో కలిసి పనిచేసిన సందర్భాలను గుర్తు చేసుకున్నారు. దేశానికి వాజ్ పేయి చేసిన సేవలు స్మరించుకున్నారు. గతంలో ఆయనతో దిగిన ఫొటోను షేర్ చేశారు. "భారతజాతి గర్వించదగిన నేత, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి సందర్భంగా ఘననివాళులు అర్పిస్తున్నా. దేశగతిని మార్చిన వాజ్ పేయి దూరదృష్టి కారణంగానే నేడు ప్రపంచ దేశాలతో భారత్ పోటీ పడుతోంది. అన్ని రంగాల్లో వృద్ధి సాధిస్తూ సగర్వంగా తలెత్తుకు నిలబడుతోంది. 'నేషన్ ఫస్ట్' అని ఎప్పుడూ భావించే ఆయనతో కలిసి పనిచేసిన అనుభూతి నాకు చిరకాలం గుర్తుండిపోతుంది. దేశం గురించి ఆయన ఆలోచించే తీరు విలక్షణమైనది. దానికి ఆధునికత, సాంకేతికత జోడించాలని సూచించినప్పుడు, సంస్కరణల గురించి ప్రతిపాదనలు చేసినప్పుడు ఆయన స్పందించిన తీరు నేను ఎన్నటికీ మరచిపోలేను. రాజనీతిజ్ఞులు, ప్రాత:స్మరణీయులు భారతదేశ ముద్దుబిడ్డ అటల్ జీకి ఘన నివాళి అర్పిస్తున్నా" అంటూ ట్వీట్ చేశారు.

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

**తిరుమల:** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 14 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 16 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 67,209 మంది దర్శించుకోగా 22,708 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 4.23 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

## ప్రజలకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ క్రిస్మస్ శుభాకాంక్షలు



**అమరావతి :** ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. భారత్‌లోనూ ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. తెల్లవారుజామునే పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు చర్చిలకు పెద్దఎత్తున వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. చిన్న, పెద్దా తేడా లేకుండా క్రిస్టియన్లు అందరూ చర్చిలకు చేరుకున్నారు. దీంతో ప్రత్యేక పార్థనలు చేస్తున్న పాస్టర్లు ఏసుక్రీస్తు బోధనలు, గొప్పతనాన్ని భక్తులకు వివరిస్తున్నారు. అయితే తెలుగు రాష్ట్రాలవ్యాప్తంగా ఉన్న క్రిస్టియన్ సోదరులకు పలువురు ప్రముఖులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ మంత్రి లోకేశ్, బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి సహా కూటమి నేతలు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ సైతం చెప్పారు. తెలుగు ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. సర్వ మానవాళికి శాంతి సందేశం ఇచ్చిన యుగకర్త ఏసుక్రీస్తు జన్మదినం ప్రపంచానికి పండగ దినమని సీఎం చంద్రబాబు అన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ప్రేమ మార్గంలో ఎవ్వరి మనస్సునైనా జయించవచ్చని తన జీవితం ద్వారా జీసస్ నిరూపించారని సీఎం కొనియాడారు. క్రీస్తు మార్గంలో నడుస్తూ సాటి మనిషికి మేలు చేయడమే అందరి ముందున్న కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రేమ, కరుణ, సహనం, దయ, త్యాగ గుణాలను అలవాటు చేసుకుని జీవితాన్ని శాంతిమయం చేసుకుందామని సీఎం పిలుపునిచ్చారు. సర్వ మానవాళికి మేలు కలగాలని ప్రభువును ప్రార్థిద్దామంటూ ఏపీ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

**డిప్యూటీ సీఎం శుభాకాంక్షలు...** క్రిస్మస్ పండుగ నేపథ్యంలో ఏసుక్రీస్తు మార్గాన్ని అనుసరించే క్రైస్తవులందరికీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, సద్భావన, శాంతి అనేవి క్రీస్తు మానవాళికి అందించిన సుగుణాలని గుర్తుచేశారు. ఈ క్రిస్మస్ మానవాళి జీవితాల్లో ప్రేమ, శాంతి నింపాలని ఆయన ఆకాంక్షించారు.

## రానున్న 24 గంటల్లో భారీ వర్షాలు



**అమరావతి:** పశ్చిమ మధ్య - నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం.. రానున్న 24 గంటల్లో ఇది క్రమంగా బలహీన పడుతోందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ ప్రభావం కారణంగా రాగల 24 గంటల్లో ఉత్తర కోస్తాలోని పలు చోట్లు వర్షాలు పడే అవకాశముం దని తెలిపింది. అలాగే దక్షిణ కోస్తాలో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. రాగల 24 గంటల్లో ఒకటి రెండు చోట్లు భారీ వర్షాలుకురిస్తాయని తెలిపింది. ఈ సమయంలో సముద్రం తీరం వెంబడి గాలుల తీవ్రత అధికంగా ఉంటుందని సూచించింది. చేపల వేటకు సముద్రంలోకి వెళ్ల వద్దని మత్స్యకారులను ఈ సందర్భంగా వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఇక విశాఖపట్నం, కాకినాడ , నిజాంపట్నం, మచిలీపట్నం పోర్టుల్లో మూడో నెంబరు ప్రమాద హెచ్చరిక కొనసాగుతుందని స్పష్టం చేసింది. మరోవైపు అల్ప పీడనం కారణంగా.. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికే వర్షం కురుస్తోంది. అలాగే ఆకాశం మేఘావృతమైంది. ఇక సరిగ్గా వరి పంట కోతకు వచ్చే సమయంలో ఇలా అల్పపీడం ఏర్పడడం పట్ల రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పంట సరిగ్గా చేతికి వచ్చే సమయంలో ఇలా ముసురు కమ్ముకొని తమను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకోవైపు రాష్ట్రంలోని వివిధ జిల్లాలోని రైతులు.. భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలు చేపట్టారు. అందులోభాగంగా వరి పంటను కోసి.. చేలలో కుప్పలుగా వేశారు. ఇంకోవైపు భారీ వర్షాలు నేపథ్యంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ సైతం అప్రమత్తమైంది. ఆ క్రమంలో జిల్లాల ఉన్నతాధికారులను అప్రమత్తం చేసింది. ఎక్కడ ఎటువంటి అంవాఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా విద్యుత్, నీటి పారుదల శాఖల అధికారులను అలర్ట్‌గా ఉండాలని సూచించింది.

# మణుగూరులో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

**• పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, డిసెంబర్ 25( నినాదం న్యూస్) :** క్రిస్టమస్ వేడుకలను పురస్కరించుకొని మణుగూరులో అన్ని దేవాలయాల్లో వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకొని అన్ని దేవాలయాలను రంగురంగుల ద్వీపాలతో అలంకరించారు. ఉదయం నుంచి యేసుక్రీస్తు భక్తులు వృద్ధులు మహిళలు యువకులు పెద్ద ఎత్తులో దేవాలయాలకు తరలివచ్చారు. దేవాలయాల్లో క్రిస్టమస్ వేడుకలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అన్ని దేవాలయాలలో పాస్టర్స్ క్రిస్టమస్ గేయాలను ఆలపిస్తూ క్రీస్తు యేసును స్మరించారు. బాల యేసు జన్మ వృత్తాంతంపై బొమ్మలతో తయారుచేసిన ఉయ్యాల్లో వేసి క్రీస్తును ఆరాధించారు. సర్వ మానవాళికి ఏసుప్రభు ఇచ్చిన సువార్తను పాస్టర్లు దేవాలయాల్లో ప్రసంగించారు. ప్రేమ దయ అనురాగం ఆప్యాయత కలిగి ఉండటమే క్రీస్తు మార్గం అని వారు బోధించారు. క్రీస్తు అంటే రక్షించేవాడని క్రైస్తవులు అంటే క్రీస్తును పోలిన వారే క్రైస్తవులని సంఘ పెద్దలు భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సిఎస్ఐ చర్చిలో పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యేసు క్రీస్తు బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని ఆయన ఉద్భవించారు. క్రీస్తు మార్గము దయ ప్రేమ అనురాగం లాంటివి ప్రతి ఒక్కరూ అనుసరించాలని అప్పుడే సమాజం క్రీస్తు మార్గంలో నడుస్తుందని ఆయన పేర్కొన్నారు. పవిత్ర బైబిల్ గ్రంథంలో రచించిన విధంగా తన్ను తాను తగ్గించుకుని ముందుకు నడిచిన వాడే ధన్యుడని, బాధలు కష్టాలు భరించినవారే చివరకు ధన్యులుగా మిగిలిపోతారని





ఆయన పేర్కొన్నారు. క్రీస్తు బోధనల ప్రకారం మనిషిలో గర్వం హింసా మార్గం నరహత్య దొంగిలించడం అబద్ధపు సాక్ష్యం ఇవ్వడం క్రీస్తు యేసు మార్గానికి వ్యతిరేకమని ఆయన పేర్కొన్నారు. నేటి సమాజంలో మంచిని స్వీకరించి చెడును విసర్జించి పేదల అభివృద్ధికి నిరుపేదలకు సహాయం అందించడం ప్రతి మానవుడు ఆచరించాలని క్రీస్తు బోధనలను బట్టి స్పష్టంగా అర్థమవుతుందని ఆయన అన్నారు. క్రిస్టమస్ పండుగ యావత్తు ప్రపంచం జరుపుకునే గొప్ప పర్వదినం అని క్రీస్తు బోధించిన బోధనలను పొందుపరిచిన బైబిల్ గ్రంధాన్ని ప్రతి ఒక్కరూ పవిత్ర గ్రంథం గా భావించాలని ఆయన పిలుపునిచ్చారు. ఏసుక్రీస్తు మరణించి ఆయన ప్రతి రక్తపు బొట్టు యావత్ ప్రపంచంలో ప్రతి పాపిని పరిశుద్ధ అర్చగలిగిందని ఆయన అన్నారు. యావత్ ప్రపంచంలో దేవతలంతా మనిషి రూపంలో సంచరించిన వారేనని, మరణించి తిరిగి లేచిన మహోన్నతుడు యేసు క్రీస్తు అని ఆయన స్పష్టం చేశారు. పాపుల కొరకు తను మరణించి అందర్నీ పవిత్రులుగా మార్చిన మహోన్నత వ్యక్తి ఏసుక్రీస్తు అని అభివర్ణించాడు. ఏసుక్రీస్తు జన్మించి దైవ కుమారుడిగా భూమి మీద 33 సంవత్సరాలు ఆయన సంచరించి అనేక లక్షల మందికి బోధనలను చేసిన మహోన్నత వ్యక్తి ఏసుక్రీస్తు అని అన్నారు. ఆయన బోధనలో మంచి మానవత్వం సమానత్వం అంటరానితనం దయ ప్రేమ లాంటి గుణాలు కలిగి ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ చర్చి సేవకులు విశ్వాసులు పాల్గొన్నారు.

## ప్రపంచ శాంతిదూత జీసస్

**• క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**



**ఖమ్మం, డిసెంబర్25( నినాదం న్యూస్):** మానవాళికి జీసస్ ఇచ్చిన సందేశాలు, బోధనలు ప్రస్తుత మానవ జీవనానికి ఎంతో అవసరమని, డిసిసి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. క్రిస్టమస్ సందర్భంగా పలు చర్చిలలో జరిగిన ప్రార్థన కార్యక్రమాల్లో పాల్గొని మల్లి బాబు యాదవ్ కేక్ కట్ చేసి మత విశ్వాసకులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలో సత్యం శాంతి అహింస విధానాలతో ప్రపంచం శాంతివంతంగా ఉంటుందని, పరమత సహనం పాటించాలని, క్రీస్తు చేసిన బోధనలు ప్రపంచశాంతికి ఆదర్శ మార్గమని, మల్లి బాబు యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, పాస్టర్లు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, గుండ్ల ఏసోబు, సామేలు మంజుల ప్రీతి, గుండ్ల చిరంజీవి, సునీల్, ఆదూరి శ్రీను మోదుగు ఆనందరావు, గుండ్ల వెంకటరత్నం, మోదుగు సుధాకర్, ఆ దూరి రాంబాయి, దయామణి, మరియు మత విశ్వాసకులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న నగర కాంగ్రెస్ అధ్యక్షుడు జావిద్



**ఖమ్మం, డిసెంబర్25(నినాదం న్యూస్):** ఖమ్మం నగరంలో ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావిద్ పాల్గొన్నారు. బుధవారం ఖమ్మం నగరంలోని ఆయా డివిజన్లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతాలు కు అతీతంగా అందరూ కలిసికట్టుగా క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలపటం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం నగరంలోని 12 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గోరంట్ల రమేష్ బాబు సరిత నివాసానికి వెళ్లి,వారికి క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపి తేనేటి విందులో పాల్గొన్నారు. జావిద్ వెంట జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సౌజన్య,వెంకట్ రెడ్డి, ఫరీద్ ఖాద్రి,పాల్గొనగా, కట్టే కోల నాగార్జున,ఉపేందర్,,రాంబాబు, అమీర్, సాయికుమార్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## మాల మాదిగల నడుమ చిచ్చు

**• స్వార్థం కోసం వాడుకుంటున్న దళిత వ్యతిరేక శక్తులు**

**• గొడవలు రగిలించి రెండు కులాలను దూరం చేసే కుటిల యత్నం**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్ 25( నినాదం న్యూస్):** చర్ల కేంద్రంగా మాల మాదిగల నడుమ చిచ్చు రగిల్చడానికి కొన్ని దళిత వ్యతిరేక దుష్టశక్తులు ప్రయత్నాలు ముమ్మరం చేశాయనే చర్చ జోరుగా వినిపిస్తోంది. ఎస్సిల ఏబీసీడీ గ్రూపుల వర్గీకరణ వివాదం ఈనాటిది కాదు. దశాబ్దాల కాలంగా మాల, మాదిగ కులాల నడుమ ఈ అంశంపై విభేదాలు ఉన్నాయి. అయినప్పటికీ ఏజెన్సీలో సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్న ఈ రెండు కులాల వారు ఒక్క వర్గీకరణ అంశం మినహా మిగిలిన అనేక విషయాల్లో అన్నదమ్ముల్లా కలిసి పనిచేయడానికి, పోరాటాలు చేయడానికి సమైక్య దళితభావంతో ముందుకు వస్తున్నారు. దళిత ఆధిపత్యాన్ని చర్లలో కొన్ని దుష్ట శక్తులు జీర్ణించుకోలేక పోతున్నాయి. వర్గీకరణ అంశాన్ని పావుగా వాడుకొని మాల, మాదిగల నడుమ విభేదాలు రగిలించి రెండు కులాల వారిని తమ సంకలో పెట్టుకొని ఆధిపత్యం, అధికారం చెలాయించడానికి పెత్తందారీ వర్గం కుయుక్తులు పన్నుతున్నారు. దుష్టశక్తుల కపట ప్రేమ గురించి తెలియని కొందరు అమాయక మాల, మాదిగలు వారి అడుగులకు మడుగులొత్తుతూ వారిని భుజాన మోస్తున్నారు. అయినప్పటికీ చైతన్యవంతులైన దళిత నేతలు దుష్టశక్తుల నిజ స్వరూపాన్ని బహిర్గతం చేసి, వారి కుట్ర కుతంత్రాలను అడుగడుగునా ఎండగడుతున్నారు. డబ్బు, అహంకారంతో అందరిని అణిచి వేయాలనే దుష్టుల వైఖరికి చెక్ పెట్టి వారికి ఎదురొడ్డి పోరాడుతున్నారు. ఇది గమనించిన దళిత వ్యతిరేక శక్తులు మాల, మాదిగలు ఐక్యంగా ఉంటే ఇకపై చర్లలో తమ భూస్వామ్య పోకడలు, పెత్తందారీతనం, నియంతృత్వ విధానం సాగదని, తమ పబ్బం గడవదని, తమకి ఆధిపత్యం, నాయకత్వం దక్కవనే భావనతో తమ మాట వినే కొందరిని గుప్పిట పెట్టుకొని మాల మాదిగలను విడదీసే కుట్రలు మొదలుపెట్టారు. దుష్టశక్తులను ఎదిరించే మాల నాయకులను టార్గెట్ చేసి ఎలాగైనా సమాజంలో వారిని పలుచన చేయాలనే దుర్బుద్ధితో అమాయక మాల, మాదిగలను రెచ్చగొట్టి ప్రశ్నించేతత్వం కలిగిన మాల నాయకులపై గొడవలకి పురిగొల్పుతున్నారు. చర్లలో దళితులను విచ్ఛిన్నం చేసే స్వార్థపర దుష్టశక్తులపై పోరాటతత్వం కలిగిన మాల నాయకత్వం దృష్టిపెట్టింది. అవగాహన లోపంతో దుష్టశక్తులను అంటకాగే దళితుల్లో చైతన్యం రగిలించడమే గాకుండా దుష్టశక్తుల దుష్టత్వం సమాజానికి ఎంత నష్టం చేస్తున్నదో బహిర్గతం చేసే పనిలో నిమగ్నమైంది. ఇది గమనించిన ఆ శక్తులు కొందరు దళితులను రెచ్చగొట్టి దళిత నాయకులపై తప్పుడు ప్రచారం చేయిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు. దళితులు కీలుబొమ్మలుగా దుష్టశక్తులకు ఉపయోగ పడినంతకాలం ఇలాంటివి సహజమనే భావన సర్వత్రా వ్యక్తం అవుతోంది.

## క్రిస్మస్ సందర్భంగా వలస కూలీలకు వస్త్రాలు పంపిణీ



**ఖమ్మం, డిసెంబర్25 (నినాదం న్యూస్):** ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలం మంచుకొండ క్రీస్తు కృప ప్రార్థన మందిరము ఆధ్వర్యంలో కోటపాడు గ్రామంలో క్రీస్తు కృప ప్రార్థన మందిర వ్యవస్థాపకులు ఖమ్మం జిల్లా మహాసేన పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు మంద సంజీవరావు చేతుల మీదుగా మహారాష్ట్ర నుంచి వచ్చిన వలస కూలీలకు క్రీస్తు పుట్టిన జన్మదిన సందర్భంగా నిరుపేదలైన వారిని గుర్తించి వృద్ధులకు, యవనస్తులకు , యవనస్తురాలకు వస్త్రాలు సుమారు 100 మందికి పంపిణీ చేయడం జరిగినది . ఈ సందర్భంగా క్రీస్తు కృప ప్రార్థన మందిరం వ్యవస్థాపకరాలు నిరీక్షణ అమ్మ మాట్లాడుతూ నశించిపోయే ఆత్మలను వెతికి రక్షించుట కొరకు మనిషి కుమారుడు ఈ లోకానికి వచ్చి మనందరి నిమిత్తము ప్రాణం పెట్టి తిరిగి లేసి మరలా వస్తానని చెప్పిన యేసయ్యను ఆయన జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బాతులు సుధాకర్ , మాజీ సర్పంచి చల్ల పుల్లయ్య , బలంతు లాలయ , రామారావు , అన్న పోగు నరేష్ , మంద అరవింద్ , రేబుక , కరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఆర్ వెజిటేబుల్ మార్కెట్లో క్రిస్మస్ సంబరాలు



**ఖమ్మం, డిసెంబర్25(నినాదం న్యూస్):** మాజీ కార్పొరేటర్ తోట రామారావు ఆధ్వర్యంలో టీఆర్ఆర్ వెజిటేబుల్ మార్కెట్లో మేరీ- క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వ మానవాళికి ప్రేమ, కరుణ పంచిన క్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీ మణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి ఆత్మీయ ఆలింగనం చేసుకోని మతాలు వేరు అయిన మనమంతా ఒకటే ప్రపంచమంతా శాంతి ప్రేమతో కలిసి ఉండాలని ఆ యెహోవా దీవెనలు మనకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ అంగరంగ వైభవంగా జరిపిన క్రిస్మస్ సంబరాలు ఈ కార్యక్రమంలో తోట రమేష్, టీఆర్ఆర్ వెజిటేబుల్ మార్కెట్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అంబికా దర్బార్ బత్తి అధినేత



**ఖమ్మం, డిసెంబర్25( నినాదం న్యూస్):** ఖమ్మం పర్యటనలో భాగంగా బుధవారం ఖమ్మం పట్టణంలోని దేవాలయాలను మరియు విహే , గురుదక్షిణ క్యాంపస్ ను ఆర్యవైశ్య ప్రముఖులు , అంబికా దర్బార్ బత్తి అధినేత , ప్రముఖ సినీ నిర్మాత , మాజీ ఎమ్మెల్యే , బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు శ్రీ అంబికా కృష్ణ తో బిజెపి రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవ రావు కలిసి సందర్శించారు . ఉదయం శ్రీ కన్యకా పరమేశ్వరి మాత ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది . అనంతరం చైర్మన్ మేళ్లచెర్ల వెంకటేశ్వరరావు మరియు కమిటీ సభ్యులు , ఆర్యవైశ్య సోదర సోదరీమణులు వారిని శాలువాతో సత్కరించడం జరిగింది . ఉదయం 11:30 కు శ్రీ శాస్త్రా దేవాలయాన్ని సందర్శించి అయ్యప్ప స్వామివారినీ దర్శించుకోవడం జరిగింది . ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ చిర్లవ్చర్ల రాధ మరియు కమిటీ సభ్యులు అందరూ స్వాగతం పలికి శాలువాతో సన్మానించి , అయ్యప్ప స్వామి మెమొంటో వారికి అందించి ఘనంగా సత్కరించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కన్యకా పరమేశ్వరి మాత మరియు అయ్యప్ప స్వామి అనుగ్రహం సకల జనుల పై ఉండాలని అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో భోగభాగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు . ఈ కార్యక్రమంలో రాయపూడి వెంకట్ , దేవత అనిల్ , బిజ్జాల ఈశ్వరరావు , చెరుకూరి శ్రీనివాస్ , రమేష్ , సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు . మధ్యాహ్నం 01:00 గంటలకు విహే , గురుదక్షిణ క్యాంపస్ లో ఉచితంగా టైలరింగ్ మరియు డ్రైవింగ్ శిక్షణ శిబిరాలను సందర్శించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషికి హార్ట్ ఏ విధంగా అయితే ఉంటుందో అదే విధంగా ఆర్ట్ కూడా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విహే సెక్రెటరీ చంద్రశేఖర్ , బిజెపి నాయకులు చారుగుండ్ల నరసింహమూర్తి , నకిరేకంటి వీరభద్రం , వీరవెల్లి రాజేష్ , దార్ల శంకర్ గౌడ్ , టీచర్ల క్రాంతి , ఉపేంద్రమ్మ , శిక్షార్దులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్సీఎం చర్చిలో క్రిస్మస్ వేడుకలు





**ఆళ్లపల్లి, డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** మండల వ్యాప్తంగా ఆర్సిఎం, సిఎస్ఐ, కృపామందిరం, హెబ్రోను, పలు పెంతుకోస్తు చర్చిలలో బుధవారం క్రిస్మస్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని, ఆళ్లపల్లి విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కూరపాటి యాకోబు, సిఎస్ఐ పాస్టర్ రెవరెండ్ గుజ్జర్లపుడి ఏసుపాదం దేవమని, ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ పరమ అశోక్, డేవిడ్, ఇమ్మానియేల్, జాషువాలు తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా మంగళవారం అర్ధరాత్రి నుండి బుధవారం క్రిస్మస్ వేడుకలను వైభవోపేతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం జరిగిందన్నారు. మండలంలోని అనంతోగు, పాతూరు, మర్కోడు, జిన్నెలగూడెం, పెద్దూరు, పెద్దవెంకటాపురం, తునికిబండల, రామంజిగూడెం, సందిబంధం, చీమలగుంపు, గుండాల మండలంలోని పలు పెంతుకోస్తు చర్చిల్లోని క్రైస్తవులకు బోధనలను, ఏసుక్రీస్తు జయంతిని భక్తులకు ఉపన్యాసం బోధించారు. క్రిస్మస్ వేడుకలకు ఇనుముల ఇందు, కండె మహేష్ కేకులను కట్ చేసి భక్తులకు పంపిణీ చేశారు. అనంతరం ఫాదర్ యాకోబు యేసుపాదంలు మాట్లాడుతూ..నేడు దావీదు పట్టణముందు లోకరక్షకుడు జన్మించిన రోజున క్రీస్తు జన్మదిన మహోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించుకుంటారని తెలిపారు. యేసుప్రభువు పశువుల పాకలో జన్మించి, సర్వ మానవాళి రక్షణ కోసం దివిని వీడి భువికి వచ్చిన రోజున క్రిస్మస్ పండుగ జరుపుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ సిస్టర్స్ మేరీ శాంతాల్, దామరిస్, మహిత, జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, సెక్రెటరీ కన్నయ్య, సంఘ నాయకులు సుధాకర్, చిరంజీవి, స్వామిదాస్, బాబు, ప్రసాద్, ముకుందరావు, దాసు, సునీత, మమత, సుజాత, విజ్జమ్మ, చిట్టెమ్మ, మణెమ్మ, కౌసల్య, బాయమ్మ, ప్రమీల, ద్వారక, సులోచన, లలిత, రుక్మిణి, జయమ్మ, రాజీ, మంగా, పాస్టర్స్ అశోక్, ఆంధ్రయ్య, ఇమ్మానుయేల్, పరమ ప్రభాకర్, డేవిడ్, జాషువా, కృపావతి, ఆకుల, ప్రభుదాసు, రామ్మూర్తి, బాల్రాజ్, దానియేలు, కొర్నేలు, జానుబాబు, యోసేపు, శ్రీనివాసరావు, జాన్ విక్టర్, సుధాకర్, యాకోబు, కుర్నేలు, కండె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే



**వైరా, డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలో 07 వ వార్డ్ బ్రాహ్మణపల్లిలో ఆర్.సి.ఎం చర్చ్ నందు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలో చేసిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.ప్రపంచ దేశాలు జరుపుకున్న ఏసు క్రీస్తు పుట్టిన రోజు పండుగ సందర్భంగా సోదరి, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ప్రపంచ మానవాళి కోసం సిలువ వేయబడిన ఏసుక్రీస్తు ప్రపంచ శాంతి కోసం సీలవు మోసిన ఏసుక్రీస్తు పుట్టినరోజు సందర్భంగా ఆయన ఆరాధించడం ఆయన మార్గాల నడవడం ఎంత అవసరమని అన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.ఈ రోజు వైరా బ్రాహ్మణపల్లి 07 వ వార్డ్ నందు నేను ప్రతి సంవత్సరం క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు పాల్పంచుకోవడం చాలా ఆనందంగా ఉందని ప్రభు ఏసుక్రీస్తు మార్గంలో అందరూ నడవాలని ఆయన ఈ ప్రపంచానికి శాంతిని చేకూర్చడానికి సిలువ వేయబడ్డారని ఈ సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కట్ల రంగారావు, పణితి శ్రీను, బోళ్ళ గంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, దర్నా రాజశేఖర్, పణితి వెంకటేశ్వర్లు, ధార వెంకన్న, హల్లు జయరాజు, అల్లు భూషణం, పణితి పెద్ద లక్ష్మయ్య, కాశీమల్ల జ్యోతి బాస్, తేజవత్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాజ్పేయి జయంతి వేడుకలు

**• పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్లో మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా బిజెపి నేత గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్యఅతిథిగా హాజరై వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ అటల్ జి గొప్పతనాన్ని చాటి చెప్పారు. అటల్ బిహారీ వాజ్పాయ్లో అణువణువు దేశభక్తి, తనువంతా పేద ప్రజానురక్తి, మంచితనమే తన శక్తి, జఠిల సమస్యను సైతం ఓర్పుగా పరిష్కరించే దురంధరుడు అని కొనియాడారు. అందరూ అభిమానించే నిత్య చైతన్య తేజో భాస్కరుడు అటల్ బిహారీ వాజ్పేయి అని అతని గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు రేవతి సింగ్, డివిజన్ నాయకులు జగదీష్ గుప్తా, గోవర్ధన్, విశ్వకర్మ అధ్యక్షులు జోగారావు, శ్రావణ్, అవును స్వామి, రాంబాబు, శారద, భవాని తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ, ఆనందం, కరుణతో కూడిన పండుగే క్రిస్మస్

**• ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 129 - సూరారం డివిజన్ స్కందానగర్ లోని "మరనాత బైబిల్ మిషన్ దేవాలయం" నందు రెవ.తిమోతి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ పండుగ వేడుకలకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మేడ్చల్ జిల్లా డి ఎఫ్ సి ఎస్ చైర్మన్ మన్నే రాజు తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండుగ శు భాకాంక్షలు తెలిపారు.



# ప్రపంచ శాంతికై ఏసుప్రభు బోధనలు

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట, డిసెంబర్ 25(నినాదం)** : ప్రపంచంలో అత్యధిక మంది ప్రజలు అన్ని దేశాలలో జరుపుకునే పండుగ క్రిస్మస్ పర్వదినం అని శాసనసభ్యులు గౌరవ శ్రీ దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈరోజు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చెన్నారావుపేట తిమ్మారాయనపాడు గ్రామంలో పునీత్ రామప్ప బోధన పీఠం దేవాలయం చర్చ్ లో క్రిస్మస్ వేడుకలలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని మాట్లాడారు.క్రిస్టియన్ మైనారిటీలకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని,



నర్సంపేట నియోజకవర్గం తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై ఏసుప్రభు ఆశీస్సులు ఉండాలని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆ ప్రభువును కోరుకుంటున్నాను అన్నారు. ప్రపంచ శాంతికై ఏసుప్రభు బోధనలు చేశారని ప్రజలు శాంతియుత మార్గంలో పయనించాలని అన్నారు. అనంతరం నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యార్థి సంఘం నాయకులు ఉత్తమ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు మాజీ మాజీ ప్రజాప్రతినిధులు చైర్మన్లు విద్యార్థి సంఘం నాయకులు మహిళా నాయకులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**చింతపల్లి, డిసెంబర్ 25 (నినాదం న్యూస్) :** మండలంలోని వివిధ గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరులు ఆనందోత్సవాలతో బుధవారం ఘనంగా జరుపుకున్నారు.
మండలంలోని కురుమేడు, హరిజనాపురం, నసర్లపల్లి, తీదేడు, వి టి నగర్, గ్రామాల్లోని క్రైస్తవ సోదరులు నూతన వస్త్రాలు ధరించి ఆయా గ్రామాల్లో ఉన్న చర్చిలలో భక్తిశ్రద్ధలతో యేసుక్రీస్తు ప్రభువు నామము జపిస్తూ, భక్తి గేయాలు పాడుతూ, ఆనందోత్సవాలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండల కేంద్రంలోని బెతెల్ చర్చిలో పాస్టర్లు పీటర్, సునీల్ ల ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పురుషోత్తం, మధు, సుధాకర్, సురేష్ ,వెంకటయ్య ,నీలమ్మ, సునీత, సుచరిత ,అనిత, రజిత, తదితరులు పాల్గొన్నారు.

## గ్రేట్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్25 (నినాదం న్యూస్) :** సూర్యాపేట పట్టణంలోని గ్రేస్ చర్చిలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సూర్యాపేట శాసనసభ్యుడు మాజీ మంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేకులు కట్ చేసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి కరుణ క్షమాగుణం నేర్పే క్రీస్తు బోధనలు మానవాళికి అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సామెల్ కిరణ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, నాయకులు గోపగాని వెంకటనారాయణ గౌడ్, జీడి బిక్షం, గండూరి కృపాకర్, ఉప్పల ఆనంద్, అశోక్, గునగంటి కృష్ణ, శివ ,రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడలో ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు

- నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు రామడుగు మహేందర్



**డోర్నకల్ /మరిపెడ డిసెంబర్ 25(నినాదం న్యూస్) :** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో క్రిస్మస్ పండుగను చర్చిలలో క్రైస్తవులు ఎంతో ఘనంగా జరుపుకున్నారు. క్రైస్తవులు ఎంతో ఆసక్తిగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని డోర్నకల్ నియోజకవర్గ పాస్టర్ల అధ్యక్షులు రామడుగు మహేందర్ అన్నారు. ప్రేమ, క్షమాగుణం, కరుణ,యేసు బోధనలతో క్రైస్తవులు పండుగ జరుపుకోవడం జరుగుతుందని, క్రైస్తవ మతాన్ని అనుసరించే వారందరికీ అత్యంత ప్రాముఖ్యం కలిగిన పండుగ క్రిస్మస్ అని అందరినీ కలిపి బంధాలను బలోపేతం చేస్తుందని,ఏసుక్రీస్తులో ఉన్న ప్రేమ,సంతోషానికి కృతజ్ఞత తెలిపే అవకాశాన్ని ఇస్తుందన్నారు. కుల మతాలకతీతంగా ఏసుక్రీస్తు ప్రేమను అందరికీ అందించడం జరుగుతుందని,ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి యేసు యొక్క మహిమ అందరికీ అందే విధంగా ప్రార్థనలు నిర్వహించమన్నారు.చిన్నారులు,మహిళలు ఏసుక్రీస్తు పాటలతో డాన్స్ చేస్తూ ప్రత్యేక అలంకరణంగా నిలిచారన్నారు...ఆనందోత్సవా వాతావరణంలో పండుగను నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు.క్రిస్మస్ పండుగలో పాల్గొన్న క్రిస్టియన్ లందరికీ భోజనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రతి సంవత్సరం క్రిస్మస్ పండుగను ఎంతో ప్రత్యేకంగా జరుపుకుంటున్నమన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు ఉప్పల వెంకటేశ్వర్లు,సత్యనారాయణ,శ్రీను,లింగ్యా నాయక్,వెంకట్ రెడ్డి,ఆనంద్ సతీష్,చిన్నారులు,క్రిస్టియన్లు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

### క్రీస్తు చూపిన శాంతి మార్గం మానవాళికి
## స్ఫూర్తిదాయకం : డీఎస్పీ రవికుమార్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 25(నినాదం న్యూస్) :** క్రీస్తు చూపిన శాంతి మార్గం సర్వ మానవాళికి స్ఫూర్తి దాయకమని సూర్యాపేట డిఎస్పి రవికుమార్ అన్నారు. బుధవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సూర్యాపేట మండలం కాసింపేట బెతస్థ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పెద్ద పండుగ క్రిస్మస్ అని తెలిపారు. క్రీస్తు చూపిన మార్గంలో పయనిస్తూ ప్రతి ఒక్కరూ ప్రేమ జాలి దయా గుణాలు కలిగి ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం బేతేస్త మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ తో కలిసి వితంతువులకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెప్సీబా, అనంతుల నాగరాజు, తప్పెట్ల తిరుపతి, నాగరాజు, బాబు, వెంకన్న, కిరణ్, రామకృష్ణ, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు బోధనలు ఆదర్శనీయం : మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్25 (నినాదం న్యూస్) :** ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి ఆదర్శనియమని మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. బుధవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని సిలోయం చర్చిలో కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... క్రీస్తు చూపిన శాంతి మార్గం సర్వ మానవాళికి స్ఫూర్తి దాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పుర చైర్మన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ నాయకులు వై. వెంకటేశ్వర్లు, నిమ్మల శ్రీనివాస్ గౌడ్ ,గోపగాని వెంకటనారాయణ గౌడ్, నంద్యాల దయాకర్ రెడ్డి ఉప్పల ఆనంద్ ,మారి పెద్ది శ్రీనివాస్ గౌడ్ ,ఇతరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌కు చేరిన గోరక్షక్ మహా పాదయాత్ర



**చౌటుప్పల్ డిసెంబర్ 25( నినాదం న్యూస్) :** కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు గోవుతో పాదయాత్ర నిర్వహిస్తున్న యాత్రికుడు గురుస్వామి బాలకృష్ణ బుధవారం చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం మీదుగా వెళుతుండగా నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుర్ర శివకుమార్ గౌడ్ ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంతరించిపోతున్న గోమాతలను మాతలను రక్షించడానికి ఈ పాదయాత్ర చేయడం జరుగుతుంది అని అన్నారు.. ప్రతి ఒక్కరూ గౌమాత రక్షణను చేయడానికి వాటిని రక్షించాల్సిన ఆవశ్యకతను గోమాత వల్ల మనకు కలిగే లాభాలు వివరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో కైతపురం గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దం చింటూ, దర్శన్, తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

### ఘనంగా వాజ్‌పేయ్
## జయంతి వేడుకలు



**మంగపేట, డిసెంబర్25 (నినాదం న్యూస్) :** భారత మాజీ ప్రధాని, భారతరత్న, స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పాయి జయంతి వేడుకలను బుధవారం మంగపేట మండల కేంద్రంలోని బీజేపీ ఆఫీసులో మండల బీజేపీ మండల కార్యదర్శులు నిడదవోలు శ్రీనివాస్, బోల్లి కొండ సాంబయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల సీనియర్ నాయకులు రామిడి సురేష్ పటేల్ మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన వాజ్‌పేయి ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయుడని కొనియాడారు. వాజపేయి గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, అన్నపూర్ణ పథకం ద్వారా పేదలకు ఆహార ధాన్యాలను అందించడంతో పాటు అనేక కార్యక్రమాలను పేదల కోసం చేశారన్నారు. దేశాభివృద్ధి కోసం ఎంతో పాటుపడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. అనంతరం కస్తూర్బా వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల సీనియర్ నాయకులు రామిడి సురేష్ పటేల్, బీజేపీ మండల కార్యదర్శులు నిడదవోలు శ్రీనివాస్, బోల్లి కొండ సాంబయ్య, మాజీ ఎంపీటీసీ ఎర్రావుల నర్సక్క, నాయకులు గూడా యాదగిరి, బూత్ అధ్యక్షులు, మేనుగు తిరుపతి, గోవిందు, రాంబాబు, కర్రి శ్రీనివాస్, జాడి సమ్మక్క, శ్యామ్ , గాజర్ల సంతోష్, ఇస్లావత్ శివ తదితరులు పాల్గొన్నారు.

## ములుగులో మనుస్మృతి దహనం



**ములుగు ప్రతినిధి,(నినాదం):** ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మనుస్మృతి దహనం చేశారు. ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను అమలు చేయడంలో భాగంగా 1927 డిసెంబర్ 25న భారతదేశంలో అమలు చేయబడుతున్న మనువాదాన్ని దహనం చేస్తున్నట్లు బారత రాజ్యాంగ పరిరక్షణ సమితి కన్వీనర్ జన్ను రవి మాదిగ తెలిపారు. మనుస్మృతి భారతదేశ అభివృద్ధికి నిరోధకంగా మారిందని తద్వారా దేశంలోని మహిళలు అణగారిన కులాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆయన వాపోయారు. మహిళలు విద్య నేర్చుకోవద్దని సతీసహగమనం ద్వారా భర్త మరణిస్తే భార్యను దహనం చేయాలని వితంతు వివాహాలు చేసుకోవద్దని, అణగారిన నిమ్నవర్గాలు బ్రాహ్మణులకు సేవలు చేయాలని చదువుకోవద్దని అంటరానితనం పాటించాలని ఇంకా ఎన్నో అభివృద్ధికి నోచుకోని విషయాలు మనువాదంలో ఉన్న క్రమంలోనే ఆనాడు అంబేద్కర్ మనుస్మృతిని తగలబెట్టడం జరిగిందన్నారు. భారతదేశం అభివృద్ధి చెందాలంటే మనువాదంలో ఉన్న ఆచరణలను తగలబెట్టాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి నాయకులు ఓరుగంటి అనిల్ మాదిగ, మాదారపు రాజు, అలవాల రాజకుమార్, రత్నం ప్రవీణ్, కలవల రవీందర్, పెండల రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న కండక్టర్ నాగమణి



**చింతపల్లి, డిసెంబర్ 25 ( నినాదం న్యూస్) :** దేవరకొండ డిపో పరిధిలో ఒక కండక్టర్ తన నిజాయితీని చాటుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. దేవరకొండ ఆర్టీసీ కండక్టర్ నాగమణి, డ్రైవర్ జగదీష్ లు బస్సులో దొరికిన 30 వేల రూపయల విలువ గల మొబైల్ ను డిపోలో అందజేసి తమ నిజాయితీని చాటుకున్నారు. నల్గొండ- దేవరకొండ రూట్లో నడుస్తున్న బస్సులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైజాగ్ జిల్లా బంగారుపాలెం గ్రామానికి చెందిన కారే బంగారి అనే ప్యాసింజర్ మొబైల్ పోగొట్టుకున్నారు. అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు పూర్తి స్థాయి విచారణ జరిపి బాధితురాలికి మొబైల్ అందజేశారు. సిబ్బందిని ఆయన అభినందించారు.

# అక్రమ వ్యాపారాలపై ప్రత్యేక నిఘా

- చట్టాన్ని అతిక్రమించిన వారిని ఎవరిని ఉపేక్షించేది లేదు..
- గతంలో కన్నా శిక్షలు కఠినంగా ఉంటాయి.
- ఇందిరమ్మ లబ్ధిదారులకు ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుంది..
- ఎమ్మార్వో సైదులు, ఎస్సై సతీష్ గౌడ్



**డోర్నకల్ /మరిపెడ డిసెంబర్ 25(నినాదం న్యూస్) :** మరిపెడ మండలం కేంద్రంలో అక్రమ వ్యాపారాలపై పోలీసు యంత్రాంగం ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్సై సతీష్ గౌడ్ అన్నారు.ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ గంజాయి,బెల్లం,రేషన్ బియ్యం,ఇసుక అక్రమ రవాణాను ఎవరు చేసినా ఉపేక్షించేది లేదన్నారు. గతంలో కన్నా శిక్షలు కఠినంగా ఉంటాయన్నారు..తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో డబ్బు సంపాదించాలనే దురాశతో అక్రమ వ్యాపారాలు చేసి అనవసరంగా జైలు పాలు కావద్దన్నారు.అనంతరం ఎమ్మార్వో సైదులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టింది కావున ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని త్వరలో గ్రామ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి లబ్ధిదారుల లిస్టును తీసుకోవడం జరుగుతుందని వారికి ఇళ్ల నిర్మాణం దశలవారీగా ఇసుకను అందజేయడం జరుగుతుందని తెలిపారు.సంబంధిత అధికారులను కలిసి పర్మిషన్ తీసుకోవాలన్నారు. ఇసుకను అక్రమ రవాణా చేస్తే పోలీస్ శాఖను అనుసంధానం చేసుకొని రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సీరియస్ యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. నెంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లను గుర్తించడం జరుగుతుందని,మైనర్లు డ్రైవర్లుగా ఉంటే సంబంధిత వాహన యజమాని పై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఆకేరు,పాలేరు వాగులో అక్రమ ఇసుక రవాణా జరగకుండా గుంతలను తవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నరసింహులపేట మండల ఎమ్మార్వో నాగరాజు పాల్గొన్నారు.

# అంబిటస్ ది స్కూల్లో ఘనంగా కార్నివాల్ సెలబ్రేషన్స్

- అంబిటస్ విద్యాసంస్థల చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి





**చౌటుప్పల్ డిసెంబర్ 25(నినాదం న్యూస్) :** మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డులోని అంబిటస్ ది స్కూల్లో 2024 డిసెంబర్ 24న కార్నివాల్ సెలబ్రేషన్స్ మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కార్నివాల్ ఈవెంట్ ల ద్వారా విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి ఈవెంట్ లు దోహదపడతా యని అన్నారు. ఈ ఈవెంట్ లో విద్యార్థులు ఫుడ్, హ్యాండ్ క్రాఫ్ట్, విజ్ఞాన శాస్త్రాలను ప్రదర్శించే అకాడమిక్ స్టాల్స్ ని ఏర్పాటుచేసి వాటి గురించి చక్కగా వివరించారనీ అన్నారు. ఇవి విద్యార్థుల కు ఎంతో ఉపయోగకరంగా సృజనాత్మకతతో నిండా యి అన్నారు. పిల్లల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గేమ్ జోన్‌లో చిన్నారులు ఆటలాడుతూ సందడి చేశారని తెలిపారు. డాన్స్ ఫ్లోర్, క్యాంపైర్ వంటివి కార్నివాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మ్యాజికల్ డాన్స్ ఫ్లోర్ లో బ్రేక్ డ్యాన్స్‌లో పాల్గొని విద్యార్థులు ఆనందంగా గడిపారని అన్నారు. ఈ గ్రాండ్ కార్ని వాల్ కేవలం పండుగ వేడుక కంటే ఎక్కువగా కమ్యూనిటీ బాండింగ్, ఓవరాల్ డెవలప్మెంట్ విషయంలో విద్యార్థులకు అధికంగా ఉపయోగపడిందని అన్నారు. ఈ వేడుకలో పాల్గొన్న విద్యార్థులను, ఈవెంట్ విజయవంతానికి కృషి చేసిన స్కూల్ సిబ్బందిని చైర్మన్ జైపాల్ రెడ్డి అభినందించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ... అంబిటస్ స్కూల్ ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే విద్యార్థులకు విద్యతో పాటు స్పోర్ట్స్, కార్నివాల్ లాంటి ఈవెంట్ నిర్వహించడం ఆనం దంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మైనార్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

- టీఎస్ మిస్స జిల్లా అధ్యక్షులు లాల్ మహమ్మద్



**ములుగు ప్రతినిధి, (నినాదం):** మైనార్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టీఎస్ మిస్స జిల్లా అధ్యక్షులు లాల్ మహ్మద్ అన్నారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని టీఎస్ మిస్స కార్యాలయంలో తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా టీఎస్ మిస్స రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సర్వర్ అహ్మద్ ఆధ్వర్యంలో జరుగగా 9 మండలాలకు చెందిన ముస్లిం మైనార్టీ ఉద్యోగ ,ఉపాధ్యాయులు వివిధ శాఖలలో పనిచేస్తున్న మైనారిటీలు హాజరై సమస్యలు వివరించి ,భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చించారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక 35 మందితో ఏర్పాటు చేయడం జరిగింది. నూతనంగా సయ్యద్ ఖాలీద్ హుస్సేన్ గౌరవ అధ్యక్షులుగా, సయ్యద్ ష ఫైసల్ హుస్సేన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, ఎండి రఫీక్ అడ్వైజర్ గా, ఎండి లాల్ మహమ్మద్ జిల్లా అధ్యక్షులుగా, ఎండి మక్బూల్ పాషా జనరల్ సెక్రెటరీగా, సయ్యద్ అసద్ మొయినుద్దీన్ అడిషనల్ జనరల్ సెక్రెటరీగా, ఎండి తాజుద్దీన్ ట్రెజరర్‌గా, ఎండి నయీముద్దీన్ అసోసియేట్ ప్రెసిడెంట్ గా, ఎండి నదీమ్ ఖాన్ వైస్ ప్రెసిడెంట్ గా, సయ్యద్ హర్షద్ వైస్ ప్రెసిడెంట్ గా, ఎండి యూసుఫ్ పాషా ఆర్గనైజింగ్ సెక్రెటరీగా, ఆసరా సుల్తానా వైస్ ప్రెసిడెంట్ గా, జీనత్ సుల్తానా సెక్రెటరీగా, ఎండి అబ్దుల్ రహీం ఆర్గనైజేషన్ సెక్రెటరీగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో తొమ్మిది మండలాల చెందిన ముస్లిం మైనార్టీ ఉద్యోగ, ఉపాధ్యాయులు వివిధ శాఖలలో పనిచేస్తున్న అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు
- ఏసుక్రీస్తు బోధనలు, ఆరాధనలతో మార్మోగిన చర్చిలు
- హితబోధ చేసిన చర్చిల పాస్టర్లు

**మంగపేట, డిసెంబర్ 25 ( నినాదం న్యూస్) :** క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు బుధవారం మంగపేట మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని బుధవారం మండలంలోని చర్చిలు భక్తులతో కోలాహలంగా మారాయి. క్రైస్తవ మతస్థులు నూతన వస్త్రాలు ధరించి చర్చిలకు వెళ్లి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా మండలంలోని రాజుపేటలో నజరేతు ప్రార్థన మందిరంలో పాస్టర్ ఉప్పలపాటి తిమోతి చౌదరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్ ఉప్పలపాటి తిమోతి చౌదరి సంఘ సభ్యులకు క్రీస్తు సందేశాన్ని వినిపించారు. ఆయా చర్చిలలో సంఘ కాపరులు ( పాస్టర్లు ) కేక్‌లను కట్‌చేసి సంఘ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు జన్మదిన వేడుకల సందర్భంగా పాస్టర్‌లు, క్రైస్తవ మతపెద్దలు క్రీస్తు సందేశాన్ని భక్తులకు అందజేశారు. ఏసు ప్రభువును కొలుస్తూ భక్తులు ఆలాపించిన దైవభక్తి గీతాలు, కీర్తనలు అలరించాయి. ఈ సందర్భంగా పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు.





# మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

● ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్

**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** రాబోయే కొద్ది కాలంలోనే భారత్ ప్రపంచంలో మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించబోతున్నదన్నారు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికిలోని కృషి విజ్ఞాన కేంద్రానికి బుధవారం నాడు హెలికాప్టర్లో చేరుకున్నరు. మొదట కృషి విజ్ఞాన కేంద్రంలో మొక్క నాటిన ఉప రాష్ట్రపతి, అక్కడే ఏర్పాటు చేసిన సేంద్రియ ఎరువులకు సంబంధించిన స్టాల్స్ పరిశీలించారు.. అనంతరం కేవికే లోని వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. ప్రకృతి సేంద్రీయ వ్యవసాయ సాగు పై దాదాపు 800 మంది రైతులతో ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉపరాష్ట్రపతి సేంద్రియ వ్యవసాయ సాగు పద్ధతులపై పలువురు రైతులతో ముచ్చటించారు. మెదక్ జిల్లాలో 655 మంది రైతు కుటుంబాలు సేంద్రియ సేద్యం చేపట్టి దేశంలోనే చరిత్ర సృష్టించారు. వీళ్లంతా మూడు రోజుల పాటు డిల్లీలో నాకు అతిథులుగా రావాలి. ఈ ఊరు చిన్నది కాదు, నాకు మార్గ దర్శకం. జిల్లాలో సేంద్రియ వ్యవసాయం చేసిన రైతులు, గ్రామపంచాయతీ సభ్యులు నా ప్రత్యేక అతిథులు.. వారికి డిల్లీ లో ఆతిథ్యం ఇస్తున్నాను. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వికాసానికి లాల్ బహదూర్ శాస్త్రి, జై జావా న్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదంతో వాజ్ పాయ్, జై జావాన్, జై కిసాన్, జై విజ్ఞాన్, జై అను సందాన్ నినాదంతో ప్రధాని మోడీ కృషి చేస్తున్నారు. 2001 లో అప్పటి ప్రధాని వాజ్ పాయ్ నేతృత్వంలో కిసాన్ దివస్ ను ప్రకటించారు. త్వరలో రజతోత్సవం జరుపుకోబోతున్నది. దేశంలోని 730 పై చిలుకు కృషి విజ్ఞాన కేంద్రాలు, 150 పై చిలుకు ఐకార్ సంస్థలు ఈ వేడుకల్లో






భాగస్వాములు కావాలి. భారత ఆర్థిక వ్యవస్థలో రైతుల భాగస్వామ్యం ఉంటేనే దేశం పురోభివృద్ధి చెందుతుంది. దేశంలోని ఇంధన, సహజ వనరులను అవసరం మేరకే వినియోగించుకోవాలి. గ్రామీణ వ్యవస్థలో తమ గ్రామాల్లో పండించిన పండ్లు, కూరగాయలను ఒక యూనిట్ గా ఏర్పాటు చేసుకుని అక్కడే వినియోగించుకోవాలి. ఆ ప్రాంతంలోనే విక్రయిస్తే ఆ గ్రామ వ్యవస్థ ఆర్థికంగా బాగుపడుతుంది. దేశంలో అనేకమంది వ్యవసాయ శాస్త్రవేత్తలు ఉన్నా అనుకున్న విధంగా సాగులో మార్పులు రావడం లేదు.దేశంలో దాదాపు 10 కోట్ల మంది రైతులు ఉన్నారు.. ప్రభుత్వం కల్పించే సంక్షేమ ఫలాలు రైతులకు సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యతను మరవద్దు.ప్రభుత్వ విద్యుత్ సబ్సిడిలపై ఆధారపడకుండా సోలార్ ఎనర్జీపై రైతులకు అవగాహన కల్పించాలి. భారత దేశ రైతులు సాగులో ప్రపంచంలోనే శ్రేష్టమైన రైతులుగా ఎదిగేందుకు కెవికే, ఐకార్ లు కృషి చేయాలి. గాంధీజీ స్వదేశీ నినాద స్పూర్తితో ప్రధాని మోడీ ఫోకల్ ఫర్ లోకల్ పిలుపునిచ్చారు. 1989లో విదేశీ మరక ద్రవ్య నిలవల్తో పోలుచుకుంటే ఇప్పుడు 700 రేట్లు పెరిగింది. రైతులతో చర్చించి, వారి సమస్యలకు పరిష్కారం చూపాలి. ప్రతి భారతీయుడు జాతీయ వాదంపై విశ్వాసం ఉంచాలి.

**గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కామెంట్స్..**

ఆర్గానిక్ సాగు చేస్తున్న 800 మంది రైతులు ఈ సమ్మేళనం లో పాల్గొనడం ఆనందంగా ఉంది.

రైతులు మళ్ళీ ఆర్గానిక్ సాగు దిశగా అడుగులు వేస్తున్నారు. రసాయనిక సాగును క్రమక్రమంగా తగ్గిస్తున్నారు. ఏకలవ్య కేవికె సంస్థ ఆర్గానిక్ సాగు దిశలో రైతులకు మేలైన సహకారం అందిస్తున్నదడం పట్ల అభినందించారు. రాబోయే రోజుల్లో మరింతగా ఆర్గానిక్ సాగు విస్తృతికి కృషి అవసరం. ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఆయన సతీమణి డాక్టర్ సుదేశి దన్ కర్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ, మెదక్ ఎంపీ రఘునందన్ రావు. కె.వికె అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కూడలిలో మనుస్మృతి దహనం



**కొడంగల్, డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో కొడంగల్ పట్టణం లోని అంబేద్కర్ కూడలిలో మనుస్మృతి దహనం చేశారు.ఈసందర్భంగా కెవిన్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రన్న, అంబేద్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేష్ బాబు మాట్లాడుతూ,మనువాదంతోనే కులాల పేరిట, మతాల పేరిట మనుషులను విడదీసి స్వేచ్ఛ సమానత్వానం, అభివృద్ధి కి దూరం చేశారని అన్నారు.డా"బిఆర్ అంబేద్కర్ పుణ్యఫలమా అన్నట్లు భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాతనే అన్ని వర్గాల వారికి సమానత్వం, స్వేచ్ఛ అందుతున్నాయనీ,అన్నారు. పీడిత వర్గాలను కులాల పేరిట అణగదొక్కిన మనువాదానికి వ్యతిరేకంగా నేడు మనుస్మృతి దహనం చేసినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో డివిఎంసి మెంబర్ దస్తప్ప,డిబిఎస్ యు నాయకులు లింగం సాయిలు, అంజయ్య, బలరాం, మహేష్, పకిరప్ప, శ్రీనివాస్, సాయిలు, విజయ్, నర్సప్ప,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి



**అల్వాల్, డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** బీజేపీ అల్వాల్ డివిజన్ అధ్యక్షుడు కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో భారత రత్న సమానత్వం మరియు ప్రజల హక్కులను పరిరక్షించే పాలన నిజమైన అని 6 సం సుపరిపాలన భారత దేశంలో ప్రజలకు అందించిన భారత రాజకీయంలో భీష్మ పితామహుడిగా పేరుగాంచిన మాజీ ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారి వాజపేయి గారి 100 వ జయంతి సందర్భంగా అల్వాల్ డివిజన్ ఈ సేవ కేంద్రం వద్ద శ్రీ ఆటల్ బిహారీ వాజపేయిజయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నిమ్మ క్రిష్ణ రెడ్డి, జిల్లా నాయకులు బాబి అధికారి, డివిజన్ నాయకులు తూప్రాన్ లక్ష్మణ్, కే రవి,అనిల్. రామ్ సింగ్,నాగి,నాగరాజు, చరణ్,చంద్ర కాంత్, మేజర్,ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## రొయ్యల కృష్ణమూర్తి కుటుంబానికి పరామర్శ



**అల్వాల్, డిసెంబర్ 25(నినాదం న్యూస్):** సి.పి.ఐ.జిల్లాకార్యవర్గ సభ్యులుకామ్రేడ్ రొయ్యల కృష్ణ మూర్తి ఇంటికి వెళ్లి భార్య గిరిజను కుటుంబ సభ్యులను బుధవారం, సి.పి.ఐ.జాతీయసమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి పర్మర్శించి ధైర్యాన్ని తెలిపారు. ,ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజల సమస్యలే తమ సమస్యలుగా ప్రజల శ్రేయస్సు తమ శ్రేయస్సుగా ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పోరాటాలు చేసి ఎంతోమంది పేదవాళ్లకు గూడు కల్పించి, ప్రజల కోసమే పుట్టి ప్రజల కోసమే తన జీవితాన్ని అంకితం చేసిన విప్లవ వీరుడు కృష్ణమూర్తి అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి డి జి సాయిల్ గౌడ్, సహాయ కార్యదర్శి సిహెచ్ దామోదర్ రెడ్డి ,జిల్లా కార్యవర్గ సభ్యులు టి శంకర్, మల్కాజ్గిరి మండల కార్యదర్శి టి యాదయ్య గౌడ్, సహాయ కార్యదర్శి కాసర్ల నాగరాజు, నాయకులు ఆర్ వెంకటేష్ గౌడ్, ఎస్ కే అజీజ్ ,బీసీ కులాల ఐక్యవేదిక నాయకులు బత్తిని నరసింహ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ ప్రధాని జయంతి



**మహేశ్వరం, డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిన భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు స్వాతంత్ర సమరయోధులు భరతమాత ముద్దుబిడ్డ భారతరత్న భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి దినోత్సవాన్ని కడ్తాల్ మండలం పార్టీ శాఖ ఆధ్వర్యంలో మహనీయుడుకి ఫ్లెక్సీ కి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాత్లావత్ మాన్య నాయక్, రాష్ట్ర నాయకులు భగీరథ రెడ్యా నాయక్, శంకర్ నాయక్, సీనియర్ నాయకులు, రవీందర్ రెడ్డి, రాములు, వెంకటయ్య, అంజయ్య, మండల నాయకులు మాలే శ్రీశైలం గౌడ్, దునాదుల మహేష్ కుమార్, వెంకటేష్ రాందాస్ నాయక్, కళ్యాణ్ అభిమానులు పెద్దలు కార్యకర్తలు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి శాంతిని నింపిన లోక రక్షకుడు

● క్రీస్తు బోధించిన మార్గంలో నడిచి సమాజ ఉన్నతికి పాటుపడాలి

● పాస్టర్(ఎవాంజీలిస్ట్) బి. అంజయ్య



**చేవెళ్ల, డిసెంబర్ 25(నినాదం న్యూస్):** ప్రపంచాన్ని శాంతి మార్గంలో నడిపించిన లోక రక్షకుడు యేసు క్రీస్తు అని పాస్టర్(ఎవాంజీలిస్ట్) బి. అంజయ్య సందేశం ఇచ్చారు. యేసు క్రీస్తు జన్మదినం సందర్భంగా చేవెళ్ల మండల పరిధిలోని దామరగిద్ద గ్రామంలో నూతన అపోస్తులిక సంఘం పాస్టర్ బి. అంజయ్య ఆధ్వర్యంలో క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అపోస్తులిక సంఘం పాస్టర్(ఎవాంజీలిస్టు) బి. అంజయ్య భక్తులను ఉద్దేశించి సందేశమిస్తూ ....సర్వమానవాళి ఏసు చూపిన శాంతి మార్గంలో నడవాలన్నారు. క్రీస్తు జీవితం మానవాళికి ఇచ్చిన మహోన్నత సందేశమని ఇచ్చారు.సేవా గుణం ప్రతి ఒక్కరూ కలిగి ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రపంచానికి శాంతిని, ప్రేమను అందించిన దేవుడు ఏసుక్రీస్తు అని కొనియాడారు. క్రిస్మస్ పండుగ ప్రతీ ఒక్కరిలో సోదర భావాన్ని పెంపొందింపజేయాలని అన్నారు. క్రీస్తు బోధించిన మార్గంలో నడిచి సమాజ ఉన్నతికి పాటుపడాలన్నారు. త్యాగం, మానవత్వం కలబోతే యేసుక్రీస్తు అని, ఏసు ఆశీస్సులతో అంతా సుఖశాంతులతో ఉండాలన్నారు. అంతకు ముందు క్రైస్తవ భక్తులు క్రీస్తును స్తుతిస్తూ గీతాలు ఆలపించారు. కేక్ కట్‌చేసి ఒకరినొకరు శు భాకాంక్షలు తెలిపారు. పశువుల పాకలో బాల ఏసు జన్మించిన వృత్తాన్ని చిన్నారులు నాటకం రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రీస్టులు సిమోన్, నర్సింలు, డెకన్స్ సామెల్, పవన్ ,క్రైస్తవ సోదర,సోదరిమనులున్నారు.

## సమాజ అభివృద్ధి విద్యతోనే సాధ్యం

● భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్

**మహేశ్వరం, డిసెంబర్ 25( నినాదం న్యూస్):** యువత బంగారం భవిష్యత్తు విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమని భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీకాంత్ కన్వెన్షన్ హాల్ లో సభవట్ చిట్టి చందు కుమారుడు బబ్లు ఉన్నత విద్య కోసం ఇతర దేశాలకు ఉత్తీర్ణులైనందు కు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సభవట్ రాందాస్ నాయక్ బబ్లు నాయకు పులిమాలలు వేసి పూలు మాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. 2024 లో విజయవంతంగా పూర్తి చేసుకున్న బబ్లు విద్యార్థికి ప్రత్యేక అభినందించారు. అనంతరం ఈ సందర్భంగా భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ.. నవ సమాజం దేశ పురోగతి ఉజ్వల భవిష్యత్తు, అభివృద్ధి చెందాలంటే విద్యతోనే సాధ్యమని అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. నేటి సమాజం అభివృద్ధిలో విద్యార్థినుల పాత్ర ప్రత్యేకమని గర్వకారణం, నేటి సమాజంలో ప్రతిభ నైపుణ్యం ఆత్మస్థైర్యాన్ని పెంపుదించుకోవాలన్నారు.



ఆత్మవిశ్వాసం కలిగి చరిత్ర సంస్కృతి సాంప్రదాయాలను అనుసరించడం ద్వారా మరింత అభివృద్ధి సాధించ గలుగుతుందన్నారు. విద్యార్థుల వినూత్నంగా ఉండాలని విభజన నిజ జీవిత పరిస్థితులను నిర్వహించడానికి స్మార్ట్ పరిష్కారాలను రూపొందించాలని, సృజనాత్మకగా చర్యలను అనుసరించాలని సూచించారు. అభినందించే దేశ నిర్మాణ ప్రక్రియను సహకరించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తులసి రామ్, శ్రీను, విజయ్, రవి, వినోద్,తాత శ్రీను, సి ఆర్ పి ఎఫ్ శంకర్ నాయక్, స్నేహితులు బంధువులు కుటుంబ సభ్యులు పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వాజ్‌పేయి జీవితం భావితరాలకు స్ఫూర్తి దాయకం

● వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు

● శత జయంతి సందర్భంగా రాష్ట్ర కార్యాలయంలో రక్తదానం చేసిన చేవెళ్ల బిజెపి నాయకులు

**చేవెళ్ల, డిసెంబర్ 25(నినాదం న్యూస్):** చేవెళ్ల మండల కేంద్రంలో భారత రత్న దేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ... భారతదేశానికి శాంతి మంత్రం జపించడమే కాదు యుద్ధ తంత్రం తెలుసాని నిరూపించిన నాయకుడు వాజ్పేయి అని అన్నారు. దేశం కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివి గుర్తు చేశారు. అనంతరం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరానికి చేవెళ్ల బిజెపి నాయకులు పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువకులను రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి



బీజేవైఎం అధ్యక్షులు మహేందర్ అభినందించారు. వాజ్పేయి సేవలు గొప్పవని దేశాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎంతో దోదపడ్డాయి అన్నారు. తన చివరి శ్వాస వరకు దేశ ఆకాంక్షను కోరుకున్న దేశభక్తుడు మన దేశంలో పుట్టడం అదృష్టం అని వారు తెలిపారు. నిబద్ధత కలిగిన నేతగా ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అనంత్ రెడ్డి, బిజెపి యువ నాయకుడు మల్గారి వైభవ్ రెడ్డి, ఆదేట్ల శ్రీనివాస్, శర్వలింగం, ప్రవీణ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అభిలాష్, శ్రీనివాస్, త్రినేత్ర, భార్గవ్, జయసింహ, దామోదర్, శ్రీతమ్,వెంకటేష్, పిసరీ శ్రీకాంత్ రెడ్డి, చేగురి ప్రవీణ్ రెడ్డి, పగ వెంకటేష్, చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి





**మహేశ్వరం, డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** మేడ్చల్ జిల్లా హకీంపేట్ లోని రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్లో జరిగినటువంటి 50వ రాష్ట్రస్థాయి జూనియర్ మహిళల కబడ్డీ పోటీల్లో రంగారెడ్డి జిల్లా జట్టు ఫైనల్ లో నల్గొండ జిల్లా జట్టుపై ఆరు పాయింట్ల తేడాతో విజయం సాధించింది రంగారెడ్డి జిల్లా జట్టు 58 సాధించగా నల్గొండ జిల్లా జట్టు 52 పాయింట్లు సాధించింది, బహుమతి ప్రధానోత్సవంలో రంగా రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారు, తెలంగాణ కబడ్డీ సంఘము పెద్దలు జగదీశ్వర్ యాదవ్ ఎన్ ఎల్ సి ఎఫ్ డైరెక్టర్ డి రాజ్యలక్ష్మి గారు,తెలంగాణ కబడ్డీ సంఘము అధ్యక్షులు కాసాని వీరేష్ గారు, ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి గారు,రంగా రెడ్డి జిల్లా కబడ్డీ సంఘము చైర్మన్ మద్ది కరుణాకర్ రెడ్డి గారు, అధ్యక్షులు రవి కుమార్ గారు,కార్యదర్శి సుధాకర్ రెడ్డి , చంద్రమోహన్ గారు మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గోపాల్ ముదిరాజ్ ఎమ్మా భాష చైతన్య రెడ్డి మొదలగువారు పాల్గొనడం జరిగింది.

## క్రిస్మస్ వేడుకల్లో సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం, డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** మహేశ్వరం మండలం లిల్లీ పూర్ గ్రామంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కాల్వకోల్,దుబ్బచెర్ల మాజీ సర్పంచులు గాదె థామస్ రెడ్డి ,ఎర్వ సిల్వా రెడ్డి, ఎర్వ విజయ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ అధ్యక్షులు రాజు నాయక్, మాజీ మంత్రి వర్యులు మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబిత ఇంద్రారెడ్డి వారితో పాటు మహేశ్వరం మండల మాజీ సర్పంచులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు



## పోలీసు స్టేషన్‌కి హాజరైన పట్నంనరేందర్ రెడ్డి

● ఘనంగా స్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు



**కొడంగల్, డిసెంబర్ 25(నినాదం న్యూస్):** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డి బుధవారం బొంరాస్ పేట్ మండల పోలీసు స్టేషన్ లో హాజరయ్యారు. లగచర్ల ఘటనలో ఎ1 నిందితుడుగా అరెస్టయ్యి జైలు జీవితం గడిపిన నరేందర్ రెడ్డి జైలు నుంచి విడుదల అనంతరం కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు బుధవారం ఆయన మొదటి సారి బొంరాస్ పేట్ పోలీసు స్టేషన్లో హాజరయ్యారు. ఈసందర్భంగా బిఆర్ శ్రేణులు అధిక సంఖ్యలో బీజాపూర్-హైదరాబాద్ 163 జాతీయ రహదారిపై ఉన్న మెట్లకుంట చెక్ పోస్ట్ దగ్గరకు భారీగా చేరుకున్నారు.,నరేందర్ రెడ్డి రాగానే శాలువాలు, పూలదండ లతో ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారుతులు పట్టి వీరతిలకం దిద్దారు. మెట్లకుంట చెక్ పోస్ట్ నుంచి బొంరాస్ పేట్ వరకు బిఆర్ ఎస్ శ్రేణులు నరేందర్ రెడ్డి వెంట ర్యాలీ గా వెళ్లారు. పోలీసు స్టేషన్ సమీపంలోకి రాగానే పోలీసులు బిఆర్ ఎస్ శ్రేణులను అడ్డుకుని, కేవలం నరేందర్ రెడ్డి వాహనాన్ని మాత్రమే పోలీసు స్టేషన్ కు వెళ్ళనిచ్చారు. పోలీసు స్టేషన్ లో హాజరైన అనంతరం నరేందర్ రెడ్డి తిరిగి హైదరాబాద్ వెళ్ళిపోయారు.

## పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు



**అల్వాల్, డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** మహానగర పాలక సంస్థ లోపంతో వీధి దీపాలు నిర్వహణ విఫలమవుతుంది. అటు అధికారులు ఇటు కాంట్రాక్ట్ సిబ్బంది పట్టించుకోకపోవడంతో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతూ దర్శనమిస్తున్నాయి. జిహెచ్ఎంసి అల్వాల్ డివిజన్ భారతి నగర్ శ్రీరామ్ నగర్ తదితర ప్రాంతాలలో గత రెండు నెలలగా రాత్రింబవళ్లు వీధి దీపాలు వెలుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. వీధి దీపాలు నిర్వహణ పట్ల సంబంధిత అధికారులు పట్టించుకోకుండా కనీసం అటువైపు కూడా చూడడం లేదని కాలనీ వాసుల ఆరోపిస్తున్నారు. పగలు పలకరింత.. రాత్రి వెక్కిరింత అన్న చెందాంగా విద్యుత్ దీపాల నిర్వహణ తయారైంది. కాలనీవాసులు ఫిర్యాదు చేసినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకపక్క అప్రకటిత విద్యుత్ కోత ఒకపక్క పట్టపగలే వీదిదీపాలు వెలుగుతూ కరెంటు వృధా అవుతున్నా అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అధికారులు రోజుల తరబడి అనేక ప్రాంతాల విద్యుత్ దీపాలు వెలుగుతున్నా పట్టించుకోకుండా దీపాల నిర్వహణ గాలికి వదిలేసారనడానికి ఇదే నిదర్శనం. జిహెచ్ఎంసీ పైస్థాయి అధికారులు సంబంధిత ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి వీధి దీపాల నిర్వహణ సక్రమ మార్గంలో చేపట్టి అందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా బాకారం చంద్రశేఖర్



**కొడంగల్, డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** కొడంగల్ తాలుకా మున్నూరుకాపు సంఘం నూతన కమిటీ ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా తాలుకా అధ్యక్షుడుగా బాకారం చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శిగా బాకారం మల్లయ్య, కోషాధికారిగా కానుకుర్తి నర్సిరెడ్డి, ఉపాధ్యక్షులుగా కానుకుర్తి రమేష్, అరిగే ఓంప్రకాశ్, గంగపోళ్ళ శ్రీనివాస్ రెడ్డి, ఈజీపురం వెంకటయ్య, కార్యదర్శులు గా కన్నం శ్రీనివాస్ రెడ్డి, తూము వెంకటయ్య, బొంకూరు కృష్ణ, గందే వీరేశం, మీడియా ఇన్చార్జీలుగా అరిగే అనంత ప్రసాద్, బొంకూరు నరేష్, మాసుల శశివర్ధన్, ప్రచార కార్యదర్శులు గా మున్నూరు బిచ్చప్ప, సిరుసని శ్యాంసుందర్, సలహాదారులుగా బొంకూరు శంకరప్ప, లతోపాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు గా ఎన్నికైన బాకారం చంద్రశేఖర్ మాట్లాడుతూ, మున్నూరుకాపు ల సంఘాన్ని బలోపేతం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు.

# వైభవంగా క్రిస్మస్ వేడుకలు

- యేసు క్రీస్తు బోధనలు ప్రపంచానికే ఆదర్శం
- నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు
- ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్న వొడితల ప్రణవ్



**జమ్మికుంట, డిసెంబర్25 (నినాదం న్యూస్) :** చెడుపై మంచికి విజయంగా,దుర్మార్గం నుంచి సన్మార్గం వైపు,మానవత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన యేసు క్రీస్తు బోధనలు ప్రపంచానికి ఆదర్శమని హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.క్రిస్మస్ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్ మండలాల్లోని చర్చిల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధించిన బోధనలు ఇప్పటికి ప్రపంచం ఆచరిస్తుందని తద్వారా ప్రపంచానికి శాంతిని,కరుణ,ప్రేమను పరిచయం చేసి సన్మార్గం వైపు దారి చూపారాని అన్నారు.ఏసుక్రీస్తు ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు,కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు సమన్యాయం పాటిస్తున్నామని తెలిపారు. అనంతరం ప్రణవ్ బాబును చర్చిలలో శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి రమేష్ కొల్లూరి కిరణ్ దేశిని కోటి యేముల పుష్పలత సొల్లు బాబు పలువురు పాస్టర్లు క్రిస్టియన్ సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా కాంగ్రెస్ నేత కుమారుడి జన్మదిన వేడుకలు

- చిన్నారిని ఆశీర్వదించిన వొడితల ప్రణవ్, నాగుర్ల వెంకన్న



**జమ్మికుంట, డిసెంబర్ 25 (నినాదం న్యూస్) :** ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆరే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఇంగిలే రామారావు కుమారుడి మొదటి జన్మదిన వేడుకలు మండలంలోని శ్రీరాముల పల్లి గ్రామంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్, ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, రైతు విమోచన కమిటీ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకన్న హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం చిన్నారి చేత వారు కేక్ కట్ చేయించి తినిపించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి రమేష్ దేశిని కోటి శ్రీపతి నరేష్ గౌడ్ ఎర్రం సతీష్ రెడ్డి అన్నం ప్రవీణ్ గడ్డం దీక్షిత్ పర్లపల్లి నాగరాజు పాతకాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ సందర్భంగా పేదలకు బట్టల పంపిణీ



**జమ్మికుంట, డిసెంబర్ 25 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డ్ లో గల మారుతి నగర్ లో క్రిస్మస్ పండగ సందర్భంగా జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ 8వ వార్డు కౌన్సిలర్ పొనగంటి శ్రీలత ఆధ్వర్యంలో సుమారు 400 మంది పేద ప్రజలకు బట్టలు పంపిణీ చేశారు. రామచందర్ పాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ కౌన్సిలర్ పొనగంటి శ్రీలత పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారుని కోనేటిలో అయ్యప్ప స్వామికి చక్రస్నానం చేయించి నవవిధ అభిషేకములతో అభిషేకాలు చేసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భిక్ష ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సిరిమల్ల జయేందర్ గురుస్వామి, వీర్రాజు, రాజేంద్రప్రసాద్, ప్రతాప్ రెడ్డి, మనోహర్, అశోక్, సదాశివ చారి, శ్రీధర్, శ్రీను తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వాజ్‌పేయ్ జయంతి సందర్భంగా స్వచ్ఛభారత్



**జమ్మికుంట, డిసెంబర్ 25 (నినాదం న్యూస్) :** భారతీయ జనతా పార్టీ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారి వాజ్ పాయ్ జయంతి సందర్భంగా కోరపల్లి హైస్కూల్లో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు , బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారి వాజ్ పాయ్ దేశంలోనే పాలక పక్షాన్ని మెడలు వంచుతూ, వారి ప్రభుత్వంలోనే విదేశాంగ మంత్రిగా పనిచేసిన వ్యక్తి మన దేశాన్ని అభివృద్ధి పదములో నడిపించిన వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరు ఈశ్వర్, కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు గిరవేన ఐలయ్య యాదవ్, కనవేన సమ్మయ్య, గుడ్ల రాజ్ కుమార్, దొంగల రవి, ఉమ్మిదేని శ్రీనివాస్, నలగాషా ఐలయ్య, పుల్లూరి రాకేష్, సుంకిశాల శ్రీధర్ రావు, పింగిలి రోహిత్ రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంఘీభావం తెలిపిన
## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ప్రసన్న హరికృష్ణ



**కరీంనగర్, డిసెంబర్ 25(నినాదం న్యూస్) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలో స్థానిక కలెక్టరేట్ ఎదుట గత 16 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెను సందర్శించి సంఘీభావం తెలిపిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ప్రసన్న హరికృష్ణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 19600 మంది సమగ్ర శిక్ష ఉద్యోగులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని మీరంతా ఐక్యంగా ఉండి డిమాండ్లను సాధించేవరకు ఉద్యమించాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు, లెక్చరర్ ల లాగే మీరు ఉన్నత విద్య అర్హతలతో సమగ్ర శిక్ష ఉద్యోగులుగా జాబ్ లో చేరారు... కాబట్టి ఉపాధ్యాయ సంఘాలు మీకు మద్దతు తెలుపుతున్నాయి ఎందుకంటే వారికి మీరు కాంపిటీషన్ కాదు.. మీ డిమాండ్లు మీకున్నాయి.. అని, జాబ్ క్యాలెండర్ లో కూడా మీ ప్రస్తావన లేదు కాబట్టి నిరుద్యోగులకు మీరు వ్యతిరేకం కాదని... మీ సమస్యల రిప్రజెంటేషన్ లెటర్స్ కార్ లో పెట్టుకొని ఎప్పుడు సిద్ధంగా ఉన్నాను అని మీ కమిట్మెంట్ లో తప్పులు లేకుండా చూసుకుంటేనే మీరు ఎప్పుడూ చైతన్యవంతంగా ఉంటారని. ఐక్యంగా హక్కుల సాధనే లక్ష్యంగా మీరు ముందుకు వెళ్లాలని అదే బలమని మీరు రాష్ట్రవ్యాప్తంగా గత 16 రోజులుగా సమ్మె చేస్తున్నారు ఒకవేళ ప్రభుత్వం మిమ్మల్ని చర్చలకు పిలిపిస్తే అక్కడ మీ సమస్యలను ప్రభుత్వం ముందు ఉంచేందుకు ఎక్కువ సమయం ఉండకపోవచ్చు ప్రభుత్వం ముందు స్పష్టంగా సమస్యలను తెలిపేందుకు మీ సంఘ నాయకులు సిద్ధంగా ఉండాలి లేకపోతే చర్చలు ఫెయిల్ అయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో అదిలాబాద్ సమగ్ర శిక్ష బాధ్యులు, ఉద్యోగులు ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని ఆటల్ జీ సేవలు చిరస్మరణీయం

- విలువలతో కూడిన రాజకీయాలకు అటలీ జీ ఆదర్శం
- బీజేపీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి



**జమ్మికుంట, డిసెంబర్ 25 (నినాదం న్యూస్) :** అటల్ బీహార్ వాజ్ పాయ్ సేవలు చిరస్మరణీయమని ఇల్లందకుంట మండల బిజెపి అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. అటల్ బీహార్ వాజ్పేయి 100వ జయంతి పురస్కరించుకొని బుధవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గరుడ చౌరస్తాలో అటల్ బిహారీ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జాతీయ మొట్టమొదటి అధ్యక్షుడిగా వాజ్ పాయ్ ఎన్నుకోబడి బిజెపి పార్టీని దేశ నలుమూలల విస్తరించడానికి అహర్నిశలు కృషి చేశాడని తిరుపతిరెడ్డి కొనియాడారు.ఉన్నత విలువలు వున్న రాజకీయ నాయకుడు ఆటల్ జీ అని, ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సమయంలో అతనికి ఉత్తమ పార్లమెంట్ అవార్డు రావడం అతని విలువలతో కూడిన రాజకీయాలకు నిదర్శనం అని కితాబిచ్చాడు. అటల్ బీహార్ వాజ్ పాయ్ ప్రధానిగా ఉన్న సమయంలో భారతదేశ అనుబాంబును తయారు చేసి ప్రపంచ దేశాలకు భారత దేశం యొక్క సత్తా ఏంటో చూపించిందన్నారు. వారు ప్రధానిగా ఉన్న సమయంలో దేశం లోని అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశాడని గుర్తు చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రధానమంత్రి సడక్ యోజన ద్వారా పెద్ద ఎత్తున రోడ్లను వేసారని అన్నారు. బిజెపి కార్యకర్తలు నరేంద్ర మోడీ ఆశలకు అనువంగ పనిచేయాలని తిరుపతి రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ కంకణాల సురేందర్ రెడ్డి తడిగొప్పుల రమేష్ జంగం సమ్మయ్య సుధాకర్ రెడ్డి ఉప్పు దుర్గయ్య కనుమల రాయమలు మురారి శంకర్ జోడు సంపత్ కొక్కుల దేవేందర్ ఉప్పుల శ్రీనివాసరెడ్డి న్యాల లింగయ్య,గురుకుంట్లా సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

## శరణు ఘోషతో మారుమోగిన జమ్మికుంట

- ఘనంగా అయ్యప్ప ఆరట్టు ఉత్సవం
- ఆకట్టుకున్న కేరళ నృత్యం.. వాయిద్యం





**జమ్మికుంట, డిసెంబర్ 25 (నినాదం న్యూస్) :** స్వామియే శరణం... శరణం అయ్యప్ప అంటూ వందలాదిమంది అయ్యప్ప స్వామి మాలధారుల నామస్మరణతో జమ్మికుంట పట్టణం మారుమోగిపోయింది. బుధవారం జమ్మికుంట అయ్యప్ప స్వామి దేవాలయం నుండి స్వామివారిని పట్టు వస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి రథంపై అధిరోహించి ఆరట్టు ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కేరళ నుండి ప్రత్యేకంగా వచ్చిన వాయిద్య కారులతోపాటు సాంస్కృతిక నృత్యాలు చేస్తూ మహిళల కోలాటం నృత్యాల మధ్య పట్టణ పురవీధుల గుండా ఊరేగింపును కనుల పండుగ నిర్వహించారు. కేరళ నృత్యకారులు, వాయిద్య కారులు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. అనంతరం వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలోని కోనేటిలో అయ్యప్ప స్వామికి చక్రస్నానం చేయించి నవవిధ అభిషేకములతో అభిషేకాలు చేసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భిక్ష ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సిరిమల్ల జయేందర్ గురుస్వామి, వీర్రాజు, రాజేంద్రప్రసాద్, ప్రతాప్ రెడ్డి, మనోహర్, అశోక్, సదాశివ చారి, శ్రీధర్, శ్రీను తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కల్వారి టెంపుల్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**జమ్మికుంట, డిసెంబర్ 25 (నినాదం న్యూస్) :** హుజూరాబాద్ మండలములోని రంగాపూర్ గల కల్వారి టెంపుల్ లో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సారి కూడ ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. చర్చ్ ఫాధర్ రేవ్. డా. పిఆర్ నెల్సన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు క్రీస్తు పుట్టిన రోజు గనుక అధిక సంఖ్యలో క్రైస్తవులు నూతన వస్త్రాలతో ఎంతో సంతోషంగా హాజరయ్యారు. చర్చ్ ని క్రిస్మస్ ట్రీలతో, స్టార్స్ లైట్లతో ఎంతో అందంగా అలంకరించారు. ఈ వేడుకలకు సమాజ సేవకులు, కవి, రచయిత నాగుల సత్యం గౌడ్ యం ఆర్ పి ఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రాంచందరం మరియు పంచాయతీ సెక్రటరీ బండ ప్రసాద్ మరియు సత్యనారాయణ స్వీట్ హౌస్ యజమాని ప్రతాప నాగరాజు – శాలిని దంపతులు హాజరయ్యారు. మతాలకతీతంగా సత్యంగౌడ్ క్రీస్తు బోధనలు ప్రపంచ మాన వాలికి గొప్ప ఆధ్యాత్మిక ప్రవచనాలని , ప్రేమ, శాంతిని బోధించిన క్రీస్తు మనకు ఆదర్శం కావలని, అందరు సత్ప్రవర్తనతో మేదిలి దేశ శాంతి కోసం పాటు పడాలని తెలియజేసారు. బండ ప్రసాద్ నిరుపేదలకు 10 మందికి చీరలు పంపిణీ చేశారు. ప్రతాప నాగరాజు సంఘ సభ్యులందరికీ స్వీట్స్ అందించారు. చర్చ్ ఫాదర్ నెల్సన్ – సుదిన దంపతులతో పాటు హాజరైన అతిదులందరు కలిసి ప్రత్యేకంగా తయారు చేయించిన భారీ కేక్ ను కట్ చేసి కేక్స్ తో పాటు స్వీట్స్ అందరికీ పంచి పెట్టారు. ఫాదర్ సందేశం క్రైస్తవులను కంటతడి పెట్టించింది. పిల్లల నాట్యాలు యూత్ స్కిట్స్ తో అందరు సంతోషంగా గడిపారు. క్రైస్తవులతో పాటు కుల మతాలకు అతీతంగా రంగాపూర్, రాంపూర్, రాజపల్లి, హుజూరాబాద్ గ్రామాల నుండి చాలా మంది క్రైస్తవులు హాజరయ్యారు. ఈ వేడుకలకు విల్సన్, బొడ్డు సుమన్, హర్ష , కిరన్ తేజ్, బండ చొక్కయ, రమేష్ అనిల్ ,అశోక్ , ఆశీర్వాదం, ధావీదు, పౌలు, విష్ణు, తదితరులు హాజరైనారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సుడా చైర్మన్



**కరీంనగర్, డిసెంబర్ 25(నినాదం న్యూస్) :** కరీంనగర్ పట్టణలోని సిఎస్ఐ వెస్లీ కేథడ్రల్ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గారు అనంతరం చిన్నారులతో మరియు పాస్ట్రేట్ కమిటీ మెంబెర్స్ తో కలిసి కేక్ కట్ చేసారు.క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. సిఎస్ఐ చర్చి పాస్ట్రేట్ చైర్మన్ రెవ.ఆర్ పాల్ కొమ్మాలు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సెక్రటరీ దేవదాస్,కోశాధికారి నెల్సన్,కమిటీ సభ్యులు కాల్వ వినయ్ కుమార్,రేఖా ఫ్రాన్సిస్,సాగర్,ప్రదీప్ కుమార్, బొబ్బిలి విక్టర్,కొరివి అరుణ్ కుమార్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న అడ్లూరి




**వెల్గటూర్, డిసెంబర్25 (నినాదం న్యూస్) :** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండల క్రైస్తవ సోదర సోదరీ మణులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. మొక్కట్రావ్ పేట గ్రామంలోని సియోన్ గాస్పల్ మిని ట్రీస్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కేక్ కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. ఏసు ప్రభువు కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలంటూ కోరుకున్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటి పత్రి శైలెందర్ రెడ్డి,నాయకులు గోళ్ళ తిరుపతి,మెరుగు మురళీ,తిరుపతి, పుదరి రమేష్,మెరుగు నరేష్,బందేల ఉదయ్,లక్ష్మణ్,గుమ్ముల వెంకటేష్, శ్రీనివాస్, సంతోష్,రవి,జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అజాతశత్రువు అటల్ బిహారీ వాజ్‌పేయ్

- పి.సుగుణాకర్ రావు, బీజేపీ సీనియర్ నాయకులు



**కరీంనగర్, డిసెంబర్ 25(నినాదం న్యూస్) :** కరీంనగర్ లోని టవర్ సర్కిల్ వద్ద బిజెపి సీనియర్ నాయకులు జే.డి భగవాన్ గారి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, బిజెపి అగ్రనాయకులు, అజాతశత్రువు, భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకులు పి. సుగుణాకర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా పి సుగుణాకర్ రావు మాట్లాడుతూ, అటల్ బిహారి వాజ్పేయి గొప్ప రాజనీతిజ్ఞుడు, అజాతశత్రువు, అందరి ఆదర అభిమానాలు చూరగొన్న మహనీయుడనీ కొనియాడారు. రాజకీయాలలో ఎలా వ్యవహరించాలి, ప్రజా ప్రతినిధిగా ఎలా మాట్లాడాలి, ప్రతిపక్ష నాయకునిగా ఎలా ఉండాలి, ప్రధానమంత్రిగా ఎలా పరిపాలన కొనసాగించాలని అటల్ బిహారి వాజ్పేయి గారిని చూసి మనం నేర్చుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. వ్యక్తి కంటే పార్టీ గొప్పది, పార్టీ కంటే దేశం గొప్పది, దేశంలో ప్రజాస్వామిక విలువలను, రాజకీయాలలో నైతిక విలువలను స్థాపించడమే కాకుండా, సామాన్య ప్రజానీకానికి కూడా సామాజిక, ఆర్థిక లాభాలు జరగాలి వారు కూడా అభివృద్ధి చెందాలని, గాంధేయ దృక్పథంతో, గాంధేయ సోషలిజాన్ని ప్రతిపాదించిన మహనీయుడు అటల్ బిహారి వాజ్పేయి అని అన్నారు. ఈ సందర్భంగా అలాంటి మహనీయుని జన్మదినం జరుపుకోవాలని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఒక్క సీటు తక్కువ పడ్డ ఎలాంటి ఎంపీలను కొనుగోలు చేయకుండా తన ప్రధానమంత్రి పదవిని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు అని అన్నారు. రాజకీయాలు అంటే ఒకరినొకరు దూషించుకోవడం, ఉన్నాయి లేనట్టుగా లేనియి ఉన్నట్టుగా కల్లబొల్లి కబుర్లు చెప్పుకోవడం ప్రస్తుత రాజకీయాలలో చూస్తున్నామని కానీ అటల్ బిహారీ వాజ్పేయి దేశ హితం కొరకు పాటుపడిన వ్యక్తి అని అన్నారు. ప్రధానమంత్రి శ్రీ పీవీ నరసింహారావు సమయంలో పాకిస్తాన్ సమస్య విషయంలో దూతగా వెళ్లి ఆ సమస్యను పరిష్కరించిన వ్యక్తి అటల్ బిహారి వాజ్పేయి గారని అన్నారు. ఆరోజు ఆయన ప్రతిపక్ష నాయకునిగా ఉంటూ దేశం ముఖ్యం, పార్టీ ముఖ్యం కాదని, అధికార పక్షమైన ప్రతిపక్షమైన అందరం కలిసికట్టుగా దేశ సమస్యలను ఎదుర్కోవాలని, పొరుగు దేశాలతో ఉన్న సమస్యలను అందరూ కలిసికట్టుగా పరిష్కరించుకోవాలని చెప్పిన వారి జీవితం మనకు ఆదర్శనీయం, ఆదరణీయమని, అలాంటి నాయకున్ని ప్రస్తుతం ఉన్న రాజకీయ నాయకులు అనుసరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తాళ్లపల్లి హరికుమార్ గౌడ్, గంప జగన్, మిరియాల్కర్ ఆనంద్, బేతి మహేందర్ రెడ్డి, తాడూరి బ్రహ్మం, నగునూరి లక్ష్మణ్, గుడిపాటి జితేందర్ రెడ్డి, కూరగాయల తిరుపతి, కామారపు నరహరి, పబ్బ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## లారీ యజమానుల ఆగడాలను ఆపాలి

- పట్టణ వ్యాన్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి మల్లయ్య



**కరీంనగర్, డిసెంబర్ 25(నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లా వ్యాన్ ఒనర్ అసోసియేషన్ అధ్యక్షులు బండి మల్లయ్య యాదవ్ అధ్వరంలో బుధవారం రోజున ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో బండి మల్లయ్య మాట్లాడుతూ,కరీంనగర్ పట్టన లారీ యజమానులు ఫర్టిలైనర్స్ డీలర్లు వ్యాన్ ఓనర్స్ ను డ్రైవర్స్ ను ఇబ్బందిపేడుతున్నారని,గత కొని సంవ్సరలనుండి నలుభై వ్యానులు ద్వార కిరాయలు కోడుతూ,జీవనోపాది కోనాసగితున్నాము, ఇప్పుడు కరీంనగర్ పట్టన లారీ యాజమనులు, లోడింగ్ ఇవ్వద్దని డీలర్లుకు చేప్పుతు మ వ్యాన్ వారిని బేదిరిస్తే ఇబ్బందులకు గురిచేస్తున్నారు. లారీల్లో అదిక లోడ్ వేస్తు మా వ్యాన్లకు కిరాయిలు రాకుండా చేస్తున్నారు. మా వ్యాన్ ఓనర్స్ పొట్ట కొడుతున్నారని,ఏక్కడకు వేళ్లే మా వ్యాన్లకు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తు బెదిరిస్తున్నారు సూమరుగా మావద్ద ప్రతి నేల 50000/- రూ దోసుకోంటున్నారు ఇట్టి విషయని ప్రభుత్వ అధికారులతో పాటు కేంద్ర హొంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్,రావాణా శాఖ మంత్రి పోన్నం ప్రబకర్,కరీంనగర్ ఎంఎల్ఏ గంగుల కమలకర్ దృష్టికి తీసుకు వేల్లుతామని తేలియజేశారు.ఇకనైనా ప్రభుత్వం మా వ్యాన్ ఓనర్స్ ఆదుకోవాలని కోరారు.ఈ విలేకరుల సమావేశం లో ప్రధాన కార్యదర్శి సిద్ది సంపత్,తాండ్ర శివ, బోనాల మల్లేశం, నేరెళ్ల కిషన్, ఉప్పర శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**వెల్గటూర్, డిసెంబర్25 (నినాదం న్యూస్) :** ఉమ్మడి వెల్గటూర్ మండలంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.కొత్తపేట గ్రామంలోని జియోన్ గ్యాస్పల్ చర్చ్ లో జే ఎం ఆర్ ట్రస్ట్ తరుపున జిరెడ్డి మహేందర్ రెడ్డి క్రిస్మస్ వేడుకలలో పాల్గొని,శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం క్రైస్తవ సోదరులకు విందు ఏర్పాటు చేసి, సి ఎస్ ఐ చర్చికి 50 కుర్చీలు నిర్వాహకులకు అందజేశారు.ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.

# మూత్రపిండాలు సురక్షితంగా ఉంచే పండ్లు ఇవే!

మూత్రపిండాలు మన శరీరంలో కీలకమైన అవయవాలు. అవి రక్తాన్ని శుద్ధి చేయడం, వ్యర్థాలను బయటికి పంపడం, నీటి మరియు లవణాల సంతులనం కాపాడడం వంటి ముఖ్యమైన పనులు చేస్తాయి. అయితే, తగిన ఆహారపు అలవాట్లు పాటించడం ద్వారా మూత్రపిండాల ఆరోగ్యం మెరుగుపరుచుకోవచ్చు. ముఖ్యంగా కొన్ని పండ్లు మూత్రపిండాలకు మేలు చేస్తాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇవి పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు, మరియు నీటిశాతం ఎక్కువగా కలిగి ఉండి, మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి.



1. ఆపిల్స్ : ఆపిల్స్ లో పెక్టిన్ అనే ఘనమైన ఫైబర్ ఉంటుంది. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, మరియు రక్తంలో షుగర్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. మూత్రపిండాల పనితీరు మెరుగవడంలో ఆపిల్స్ కీలక పాత్ర పోషిస్తాయి.

2. బ్లూబెర్రీలు : బ్లూబెర్రీలు యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ %జ%, మరియు ఫ్లేవనాయిడ్లలో సమృద్ధిగా ఉంటాయి. ఇవి మూత్రపిండాల కణజాలాన్ని దెబ్బతినకుండా కాపాడుతాయి. మూత్రపిండాలపై ఒత్తిడిని తగ్గించడంలో బ్లూబెర్రీలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి.

3. క్రాన్బెర్రీలు: క్రాన్బెర్రీలను ప్రధానంగా మూత్రపిండాల ఇన్ఫెక్షన్లకు నివారణగా ఉపయోగిస్తారు. ఇవి శరీరంలోని బ్యాక్టీరియా వృద్ధిని తగ్గించి, మూత్ర నాళాలలో పుట్టే ఇన్ఫెక్షన్లను తగ్గిస్తాయి.

4. దానిమ్మ: దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మూత్రపిండాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. దానిమ్మ రసం మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా నివారిస్తుంది.

3. సిట్రస్ పండ్లు (నారింజ, నిమ్మ, ద్రాక్ష): సిట్రస్ పండ్లలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇది మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా నిరోధిస్తుంది మరియు రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

5. పుచ్చకాయ: పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువ. ఇది మూత్రపిండాలను శుభ్రపరచడానికి మరియు డీహైడ్రేషన్‌ను నివారించడానికి సహాయపడుతుంది.

కానీ పొటాషియం అధికంగా ఉండే ఆహారాలను (అరటిపండ్లు, బంగాళాదుంపలు, టమోటాలు) మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు తక్కువగా తీసుకోవాలి. తగినంత నీరు త్రాగాలి. ఇది మూత్రపిండాలను శుభ్రంగా ఉంచడానికి సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఈ పండ్లతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం కూడా మూత్రపిండాల ఆరోగ్యానికి చాలా ముఖ్యం. మీకు మూత్రపిండాల సమస్యలు ఉంటే, వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# చికెన్.. మటన్ కలిపి తింటే.!

చికెన్, మటన్ ఒకే భోజనంలో కలిపి తినడం అనేది సాధారణంగా జరుగుతుంటుంది. ఆరోగ్యం పరంగా ఎలాంటి సమస్య ఉండదు. ఈ రెండూ మంచి ప్రోటీన్ కలిగివుంటాయి. వీటిని కలిపి తినడం వల్ల మీ రోజువారి ప్రోటీన్ అవసరాలు తీరతాయి. అయితే కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. ఎందుకంటే ఎంత తిన్నా జీర్ణం చేసుకునే శక్తి కొందరికి ఉంటే, మరికొందరు జీర్ణం చేసుకోలేరు.



. బరువు పెరిగే అవకాశం ఉంది కొంతమందికి, ముఖ్యంగా జీర్ణవ్యవస్థ సున్నితంగా ఉన్నవారికి, భారీ మొత్తంలో ప్రోటీన్ ఒకేసారి తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. చికెన్ లేదా మటన్‌లోని కొవ్వు పదార్థాల మొత్తం మీరు ఎలా వండుకుంటున్నారనే దానిపై ఆధారపడి ఉంటుంది. ఎక్కువ కొవ్వు ఉన్న ఆహారాలను తీసుకోవడం బరువు పెరగడానికి అవకాశం ఉంది. కొంతమందికి చికెన్ లేదా మటన్ అంటే అలర్జీ ఉండవచ్చు. మీరు ఏదైనా నిర్దిష్ట ఆహార నియమాన్ని పాటిస్తున్నట్లయితే చికెన్, మటన్‌లను కలిపి తినడం సాధ్యం కాదు. సాధారణంగా చికెన్, మటన్‌లను కలిపి తినడం ఆరోగ్యకరమైన ఆహారం. అయితే మీరు ఎంత తీసుకుంటున్నారు, ఎలా వండుకుంటున్నారు అనేది కూడా చాలా ముఖ్యం. దీన్నిబట్టి, మీ వ్యక్తిగత ఆరోగ్యాన్ని బట్టి వీటిని తీసుకోవాలి.

తక్కువ పరిమాణంలో తీసుకోవాలి సాధారణంగా ఎవరూ చికెన్, మటన్ కలిపి తినరు. జీర్ణ సమస్యలు వస్తాయి. ఒకవేళ కలిపి తినాలనుకుంటే తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. రెండింటిన రుచిని కలిపేలా మసాలాలు ఉపయోగించాలి. జీర్ణక్రియకు సహాయపడే ఆహారాలనే తీసుకోవాలి. ఎటువంటి అనారోగ్య సమస్యలు లేనప్పటికీ జీర్ణ సమస్యలు ఉన్నవారు తినకుండా ఉంటే మంచిది. ఒకే భోజనంలో వివిధ రకాల ఆహారాలను తినడం వల్ల ఆహారంలో పోషకాల సమతుల్యత ఉండే అవకాశం ఉంటుంది. అయితే, చికెన్, మటన్ రెండింటినీ కలిపి తినడం వల్ల ఇతర ముఖ్యమైన పోషకాలు తక్కువగా అందే అవకాశం ఉంది. రెండు రకాల మాంసాలను కలిపి తినడం వల్ల కొందరికి సమస్యలు తలెత్తితే మరికొందరికి సమస్యలు ఉండవు.



# చలికాలంలో విటమిన్-డీ లోపం..

## ఈ ఆహారాలతో మాయం!

జీవితంలో డబ్బు ఎంత ప్రధానమో అంతకంటే ఆరోగ్యం ప్రధానం. ఆరోగ్యం లేకుండా డబ్బు ఉన్నా ఎలాంటి ప్రయోజనం ఉండదు. పరుగుల ప్రపంచంలో మారుతున్న జీవన శైలి కారణంగా ఏ ఇంట్లో చూసినా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారే ఎక్కువగా ఉంటున్నారు. మనిషి ముఖ్యంగా ఆరోగ్యంగా ఉండాలంటే శరీరానికి విటమిన్ డి చాలా అవసరం.




చలికాలంలో విటమిన్ డీ సమస్య చలికాలం వచ్చేసింది. శీతాకాలంలో విటమిన్ డి లోపంతో చాలామంది ఇబ్బంది పడుతున్నారు. సూర్య రశ్మి తగినంతగా అందక పోవటం వలన చాలా మంది విటమిన్ డీ సమస్య .. విటమిన్ డి మన శరీరం పనితీరుకు ఎంతో కీలకంగా పనిచేస్తుంది. మనల్ని ఆరోగ్యంగా ఉంచడంతోపాటు ఇన్ఫెక్షన్ల బారి నుంచి మనల్ని కాపాడుతుంది. విటమిన్ డీ మన ఆరోగ్యాన్ని, చర్మ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. విటమిన్ డి శరీర వ్యవస్థల పైన శక్తివంతమైన ప్రభావాలను చూపిస్తుంది.. ఇక శీతాకాలంలో విటమిన్ లోపాన్ని నిర్వహిం చడం ఒక సవాలనే చెప్పాలి. విటమిన్ డి మన ఎముకలను బలోపేతం చేయడానికి ఎంతో అవసరం. ఎముకల ఆరోగ్యం కోసం అవసరమైన క్యాల్షియం, ఫాస్ఫరస్ ను శరీరం గ్రహించడంలో విటమిన్ డి సహాయపడుతుంది.

విటమిన్ డీ లోపంతో ఈ సమస్యలు విటమిన్ డి లేకపోతే ఎముకలు పెళుసుగానూ, బలహీనంగాను మారుతాయి. అంతేకాదు విటమిన్ డి ఆహారం నుండి కాల్షియం యొక్క సరైన శోషణను ప్రోత్సహిస్తుంది. విటమిన్ డి రక్తంలో కాల్షియం స్థాయిలను నియంత్రించడానికి పనిచేస్తుంది. మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. గట్ హెల్త్ కు సహకరిస్తుంది. విటమిన్ డీ లోపం ఉంటే ఈ ఇబ్బందులు కూడా ఇక శీతాకాలంలో విటమిన్ డి లోపంతో ఇబ్బంది పడేవారు కండరాల బలహీనతను, నొప్పులను ఎదుర్కొంటారు. విటమిన్ డీ లోపం ఉంటే మానసిక స్థితిలో మార్పులు సంభవిస్తాయి. అంతేకాదు విటమిన్ డీ లోపం ఉన్నవారు తరచూ నిరాశకు గురవుతారు. కొంతమంది ఆర్థరైటిస్ సమస్యలతో ఇబ్బంది పడతారు.

### శీతాకాలంలో విటమిన్ డీని పొందాలంటే ...

ముఖ్యంగా శీతాకాలంలో విటమిన్ డి పొందాలంటే విటమిన్ డి పుష్కలంగా ఉండే ఆహారాలను తీసుకోవాలి సాల్మన్ చేపలు, పుట్టగొడుగులు, కోడిగుడ్లు, తృణధాన్యాలు, కాడ్ లివర్ ఆయిల్ తదితర ఆహారాలలో విటమిన్ డి ఎక్కువగా ఉంటుంది. వీటిని ఎక్కువగా తీసుకోవాలి. అలాగే సాధ్యమైనంత సూర్య రశ్మిని శరీరం గ్రహించేలా ఎండలో ఉండే ప్రయత్నం చెయ్యాలి.



# ఖాళీ కడుపుతో కరివేపాకు నీరు తాగితే?

కరివేపాకులో విటమిన్ సి, విటమిన్ ఎ, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు శరీరానికి అవసరమైన రోగనిరోధక శక్తిని పెంచుతాయి, ఎముకలను బలపరుస్తాయి , రక్తాన్ని శుద్ధి చేస్తాయి . కరివేపాకు నీరు అనేది ఆరోగ్యకరమైన అనేక గుణాలను కలిగి ఉంటుంది. ప్రతి రోజూ ఖాళీ కడుపుతో దీన్ని తాగడం ద్వారా శరీరానికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. శరీరంలో వివిధ రకాల సమస్యలను తొలగించి, ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడు తుంది.

1. జీర్ణవ్యవస్థకు మేలు: కరివేపాకు నీరు జీర్ణ సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. ఇది గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించి, పోష్టికాంశాలను శరీరానికి సులభంగా అందనివ్వడంలో సహాయపడుతుంది. కరివేపాకులో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను శుభ్రపరచడంలో సహాయపడుతుంది.
2. లివర్ డిటాక్సిఫికేషన్: కరివేపాకులో ఉండే న్యూట్రి యంట్లు లివర్‌ను డిటాక్స్ చేయడంలో సహాయపడతా యి.ఇది లివర్‌ను శక్తివం తంగా ఉంచుతుంది. వృథా పదార్థాలను శరీరం నుండి బయటకు పంపిస్తుంది.
3. బరువు తగ్గడానికి: ఖాళీ కడుపుతో కరివేపాకు నీరు త్రాగడం ద్వారా శరీరంలో మెటబాలిజం పెరుగుతుంది. ఇది కొవ్వు పెరుగుదలను నియంత్రిస్తుంది మరియు శరీరంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తుంది.
4. రక్తం శుభ్రపరచడం: కరివేపాకు నీరు రక్తాన్ని శుభ్రపరచడంలో సహాయపడుతుంది. ఇది శరీరంలో విషతుల్య పదార్థాలను తొలగించి చర్మానికి మెరుగైన ఆరోగ్యాన్ని అందిస్తుంది.
5. షుగర్ నియంత్రణ: డయాబెటిక్ వ్యక్తుల కోసం ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కరివేపాకులో ఉండే సహజ మూలికా గుణాలు రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడంలో ఉపయోగపడతాయి.
6. జుట్టు ఆరోగ్యం: కరివేపాకులో ఉండే ప్రోటీన్లు మరియు విటమిన్లు జుట్టు వృద్ధికి సహాయపడతాయి. కరివేపాకు నీరు త్రాగడం ద్వారా జుట్టు నల్లగా, ఆరోగ్యంగా మారుతుంది.



నినాదం మార్కెట్

# రూ.26,999కే ఐఫోన్ 15..

## ఫ్లిప్‌కార్ట్ బంపర్ ఆఫర్..!

ఐఫోన్ ఈ పేరు గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. గ్లోబల్ టెక్ దిగ్గజం ఆపిల్ సంస్థకు చెందిన ఐఫోన్లను కొనుగోలు చేయాలని ప్రతి ఒక్కరూ కలలు కంటుంటారు. అయితే, ఆ కలలు అందరికీ నెరవేరవు. అందుకు కారణం సాధారణ ఫోన్లతో పోలిస్తే ఐఫోన్ ధరలు చాలా ఎక్కువగా ఉండడమే. దీంతో కొందరు బెస్ట్ డిస్కౌంట్స్ కోసం ఎదురుచూసి వాటిని సొంతం చేసుకుంటుంటారు. అలాంటి వారికి ఓ గుడ్ న్యూస్. గతేడాది మార్కెట్‌లోకి వచ్చిన ఐఫోన్ 15 (128%+దీ%)పై ప్రముఖ ఈ కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ ఊహించని డీల్‌ను ప్రకటించింది. రూ.69,990 విలువైన ఈ ఫోన్‌ను రూ.27వేలకే అందిస్తోంది.

సాధారణంగా iPhone 15 128+B ధర రూ.69,990. ఈ ప్రీమియం డివైజ్ ఇప్పుడు పలు డిస్కౌంట్లు, ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లను కలుపుకుని కేవలం రూ. 26,999కే ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులో ఉంది. ఎక్స్ఛేంజ్‌లో గరిష్ఠంగా రూ.31,500 వరకు ఆదా చేసుకునే అవకాశాన్ని ఫ్లిప్‌కార్ట్ కల్పించింది. అందుకోసం మనం ఐఫోన్ 14ను ఎక్స్ఛేంజ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా చేస్తే ఈ స్మార్ట్‌ఫోన్‌ను రూ. 26,999కే మీ సొంతం చేసుకోవచ్చు. ఎక్స్ఛేంజ్ ఆఫర్ మినహాయింపుతో అయితే గరిష్ఠంగా 16 శాతం తగ్గింపుతో రూ.58,499కు ఫోన్ లభిస్తోంది.



అంతేకాదండోయ్.. దీనిపై ఫ్లిప్‌కార్ట్ 'మినిట్స్' డెలివరీ సేవను కూడా అందిస్తోంది. ఎంపిక చేసిన ప్రదేశాల్లో కేవలం 14 నిమిషాల్లోనే ఈ ఫోన్‌ను డెలివరీ చేయనున్నట్లు వెల్లడించింది. అయితే ఇందుకోసం అదనపు ఛార్జీలు వర్తిస్తాయి. ఈ ఆఫర్ డిసెంబర్ 20 నుంచి 25 వరకు మాత్రమే అందుబాటులో ఉంది. నేటితో ఈ ఆఫర్ ముగియనుంది.

ఐఫోన్ 15 గతేడాది (2023) సెప్టెంబర్‌లో విడుదలైన విషయం తెలిసిందే. బ్లాక్, బ్లూ, గ్రీన్, పింక్, ఎల్లో రంగుల్లో లభిస్తుంది ఫోన్. ఐఓఎస్ 17 వర్షన్‌పై పని చేస్తున్న ఐ-ఫోన్ 15 ఫోన్.. ఆపిల్ ఏ16 బయోనిక్ చిప్ కలిగి ఉంటుంది. 6.1 అంగుళాల సూపర్ రెటీనా ఎక్స్‌డీఆర్ ఓలెడ్ స్క్రీన్, డైనమిక్ ఐలాండ్ వంటి ఫీచర్లు ఉంటాయి.

# ఇంట్రాడే లాభాలు ఆవిరి

**ముంబై:** ప్రామాణిక ఈక్విటీ సూచీలు మంగళవారం ట్రేడింగ్‌లో తీవ్ర ఊగిసలాటలకు లోనయ్యాయి. ఇంట్రాడే లాభాలను చేజార్చుకున్న సూచీలు చివరికి స్వల్ప నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 67.30 పాయింట్లు కోల్పోయి 78,472.87 వద్ద ముగిసింది. నిఫ్టీ 25.80 పాయింట్లు తగ్గి 23,727.65 వద్దకు జారుకుంది. విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ కొనసాగిన నేపథ్యంలో మదుపరులు మెటల్, విద్యుత్ రంగ షేర్లలో లాభాల స్వీకరణకు పాల్పడట ఇందుకు కారణమైంది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో సగం నష్టపోయాయి. రూపాయి మరింత పతనం: భారత కరెన్సీ సరికొత్త కనిష్ఠానికి పతనమైంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 4 పైసలు క్షీణించి రూ.85.15 వద్ద ముగిసింది. ట్రంప్ సుంకాల వడ్డన భయాల నేపథ్యంలో దిగుమతిదారుల నుంచి డాలర్‌కు గిరాకీ పెరగడంతో పాటు దేశీయ ఈక్విటీ మార్కెట్లో నష్టాలు ఇందుకు కారణమయ్యాయి.




# నేటి బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే..

ఈ ఏడాది నవంబర్ నెలలో తులం రూ.84 వేలుగా ఆల్ టైమ్ రికార్డ్ నెలకొల్పిన పసిడి ధరలు కొన్ని రోజులుగా తగ్గుతూ వస్తున్నాయి. 25 డిసెంబర్ 2024న 22 క్యారెట్ల పసిడి ధర రూ.70,890 కాగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 77,340 గా ఉంది. అయితే ధరలు తగ్గేందుకు అనేక కారణాలు కనిపిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్ ధర పుంజుకుంది. ప్రస్తుతం డాలర్ రూ.85 వద్ద ట్రేడ్ అవుతోంది. దీంతో అమెరికా జారీ చేసే ట్రెజరీ బాండ్ల వ్యాల్యూ పెరిగింది. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లు బాండ్ మార్కెట్ వైపు మొగ్గుచూపడంతో బంగారం ధరలు క్రమంగా తగ్గుతున్నాయి.

మరోవైపు అమెరికా నూతన అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో అంతర్జాతీయంగా గోల్డ్ మార్కెట్ పడిపోతూ వస్తోంది. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత రక్షణాత్మకమైన నూతన ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ఇది కూడా బంగారం ధరలు పడిపోయేందుకు తోడైంది.

**దేశవ్యాప్తంగా బంగారం, వెండి ధరలు ఇవే..**

హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో నేడు 22 క్యారెట్ల తులం బంగారం ధర గ్రాముకు రూ.10 తగ్గి రూ.70,890 ఉండగా, 24 క్యారెట్ల ధర గ్రాముకు రూ.10 తగ్గి రూ. 77,340 గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 71,040 ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.77,490 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ.70,890 ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.77,340 గా ఉంది. కోల్‌కతాలో 10 గ్రాముల పసిడి ధర రూ. 70,890 ఉండగా, 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ.77,340 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.70,890 ఉండగా, 24 క్యారెట్ల తులం పసిడి ధర రూ. 77,340 గా ఉంది.కాగా, దేశవ్యాప్తంగా వెండి ధరలు సైతం కొన్ని రోజులుగా తగ్గుతూ వస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో నిన్నటి ధరతో పోలిస్తే కిలోకు రూ.100 తగ్గి రూ.98,800 వద్ద వెండి ట్రేడ్ అవుతోంది. ఢిల్లీలో కిలో వెండి రూ.98,800 ఉండగా, చెన్నైలో రూ.98,800, కోల్‌కతాలో రూ.91,300 గా ఉంది. అలాగే ఆర్థిక రాజధాని ముంబైలో రూ.91,300 వద్ద కొనసాగుతోంది.



# పెరుగుతున్న డిజిటల్ చెల్లింపుల ట్రెండ్..

## 33శాతం పెరిగిన యూపీఐ క్యూఆర్ లావాదేవీలు..!




ఈ ఏడాది సెమీ అర్బన్‌తో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని రిటైల్ షాపుల్లో యూపీఐ క్యూఆర్ లావాదేవీలు 33శాతం పెరిగాయి. దేశంలో డిజిటల్ చెల్లింపుల ట్రెండ్ పెరుగుతుందనడానికి ఇదే నిదర్శనమని పేనియర్‌బై విడుదల చేసిన నివేదిక చెబుతున్నది. వ్యాపార రుణాలు, వ్యక్తిగత బంగారం రుణాలు, ఈ ప్రాంతాల్లో సులభ నిబంధనలపై రివాల్వింగ్ ఇచ్చిన రుణాలతో సహా రుణ ఉత్పత్తుల్లో 297శాతం పెరుగుదల నమోదైంది. గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఆర్థిక, డిజిటల్ సేవలు అందిస్తున్న 10లక్షల కంటే ఎక్కువ చిన్న రిటైలర్ల నుంచి సేకరించిన వాస్తవ లావాదేవీల డేటా ఆధారంగా నివేదికను రూపొందించింది.నివేదిక ప్రకారం.. బీమా పాలసీ కొనుగోలు, ప్రీమియం సేకరణ కోసం యూపీఐ క్యూర్ లావాదేవీల సంఖ్య ఈ ఏడాది జనవరి నుంచి నవంబర్ వరకు 127 శాతం పెరిగింది. అలాగే, కొత్తగా 96శాతం వినియోగదారులు పెరిగారు. పేనియర్ బై ఎండీ-సీఈవో ఆనంద్ కుమార్ బజాజ్ మాట్లాడుతూ బీమా, ఈ కామర్స్, రుణాలు తదితర సేవలు అందించేందుకు అవసరమైన సాధనాలను అందించడం ద్వారా స్థానిక రిటైలర్లకు సాధికారత కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మైక్రో ఏటీఎంలు, ఆధార్ ఆధారిత చెల్లింపుల వ్యవస్థ (%ూజుూ%) నుంచి నగదు ఉపసంహరణలు ఈ ఏడాది తగ్గుముఖం పట్టాయి. అలాగే, పీఎం కిసాన్ వంటి పథకాల కింద నగదుల బదిలీ సమయంలో ఏఈపీఎస్ ద్వారా నగదు ఉపసంహరణలు 35-45శాతం పెరిగాయి. జమ్మూ కాశ్మీర్‌లో నగదు విత్‌డ్రాలు 74 శాతం పెరిగాయి.

# నిజమైన జాతీయవాది అటల్ బిహారీ వాజ్‌పేయ్

- సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 25(నినాదం న్యూస్) :** భారతరత్న అటల్ బిహారీ వాజ్పాయ్ నిజమైన జాతీయవాది అని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. ఆదివారం కాగజ్ నగర్ పట్టణంలోని శ్రీ లక్ష్మీ నర్సింగ్ హోంలో భారతరత్న అటల్ బిహారీ వాజపేయి శత జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లార్పించారు. ఈ సందర్భంగా సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ అటల్ బిహారీ





వాజపేయి నిజమైన జాతీయవాది అని, భారత మాత సేవకై తన జీవితాన్ని అర్పించారని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ వారి ఆలోచనలకు, ఆకాంక్షలకు వారసులుగా మనం పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. అనంతరం పెట్రోల్ పంపు నుండి ఎల్లగౌడ్ తోట సామాజిక ఆసుపత్రి వరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు సిందం శ్రీనివాస్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కో ఆర్డినేటర్ గోలెం వెంకటేష్, ఆర్మీ శివ, జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు వలుపదాసు శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# వాజ్‌పేయ్ భావితరాలకు స్ఫూర్తి



**ధర్మారం డిసెంబర్ 25 (నినాదం న్యూస్) :** దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా సుపరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొనిస్థానిక నంది మేడారం గురుకుల బాయ్స్ కళాశాలలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచ పోటీలు ఉపన్యాస పోటీలను నిర్వహించడం జరిగింది గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్ రావు మరియు యువతరం యూత్ అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ అటల్ బిహారి వాజపేయి బహుముఖ ప్రజ్ఞాశాలి దేశం క్లిష్ట పరిస్థితిలో ఉన్నప్పుడు మార్గ నిర్దేశం చేసిన నాయకుడు దేశం కోసం సర్వత్ర త్యాగం చేసిన అతని జీవితం విద్యార్థులకు మార్గదర్శనీయం అని తెలిపారు .ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ వ్యవస్థాపకులు రేషవేణి మహేష్ మరియు ఉపాధ్యక్షులు రిషి రాకేష్ ఇర్ఫాన్ మహేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద యువతి పెళ్ళికి పెద్దన్నలా రాజు నాయక్

- ఆడపిల్ల పెళ్ళికి రూ.10,000/- రూపాయలు ఆర్థిక సహాయం
- గ్రామంలో జరిగే ఆడపిల్ల పెళ్లిళ్లకు అండగా నిలుస్తున్న మాజీ సర్పంచ్ రాజు నాయక్



**గోదావరిఖని, డిసెంబర్ 25 (నినాదం న్యూస్) :** పాలకుర్తి మండలం భామ్లా నాయక్ తండాలో ఇస్లావత్ నిలమ్మ రాజు నాయక్ కుమార్తె రాజేశ్వరి (మౌనిక) వైఫ్ ఆఫ్ దేవకుమార్ పెండ్లికి హాజరైనమాజీ సర్పంచ్ లక్ష్మి రాజు నాయక్ దంపతులు. తదనానంతరం నూతన వధూవరులను ఆశీర్వదించి తమ వంతు సహాయంగా 10,000/- రూపాయలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుటుంబ పెద్దలు నీలమ్మ రాజు, సామ్యూల్,సర్పంచ్ సతీమణి తో పాటు సరిత, కళావతి, చిన్నమ్మ, తదితరులు పాల్గొనడం జరిగింది.

# రక్షణ తెచ్చిన లోక రక్షకుడు

- మానవాళి ముక్తి కొరకు మానవావతారీ అయిన దైవం
- ఖనిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**గోదావరిఖని డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** పట్టణంలోని పలు చర్చిలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి .బుధవారం స్థానిక బిడిఎస్ చర్చిలో జరిగిన వేడుకలలో పాస్టర్ డిలైట్ రెడ్డి కేక్ కట్ చేసి ప్రసంగించారు. యేసు పుట్టుక సర్వ మానవాళికి రక్షణ అందించిందన్నారు. పాప పంకిలమైన మానవజాతిని రక్షించడానికి ఏసుక్రీస్తు జన్మించాడని తెలిపారు. పాపాన్ని ,శాపాన్ని తద్వారా వచ్చిన మరణ భయాన్ని తొలగించేందుకు క్రీస్తు అందించిన సిలువ యాగం ద్వారా రక్షణ పొంది.. నిత్య జీవానికి వారసులై సదా కాలం క్రీస్తుతో నివసించే భాగ్యాన్ని క్రిస్మస్ మనకు అందించిందని కొనియాడారు. అనంతరం పేద క్రైస్తవ కుటుంబాలకు పిఎన్ఆర్ ట్రస్టు ద్వారా నిత్యావసరసరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల, సంఘ యువ విశ్వాసులు జీవన్ రెడ్డి, అభిజిత్ ,పాల్ దీపక్, గ్రీష్మ, సుమంత్ ,జాన్, హెప్సీబా తో పాటు ఐపీఎఫ్ మీడియా కోఆర్డినేటర్ విలాసాగరపు శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# వాజ్‌పేయ్ క్రియాశీలుడు

- సుపరిపాలన తోనే అభివృద్ధి బాటలో భారత్
- అణ్వస్త్ర ప్రయోగంతో అత్యంత ఎత్తుకు
- మాజీ ప్రధాని వాజ్ పేయి జయంతి వేడుకల్లో లావణ్య



**పెద్దపల్లి, డిసెంబర్25 (నినాదం) :** రాజకీయ భీష్మ పితామహుడు భారత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి పురస్కరించుకొని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ దుగ్యల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు సుపరిపాలన దినోత్సవం జిల్లా కోఆర్డినేటర్ సోమారపు లావణ్య మరియు కో కో ఆర్డినేటర్ కావటి రాజగోపాల్ ఆధ్వర్యంలో పెద్దపెల్లి జిల్లా కార్యాలయంలో అటల్ జి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జనసంఘ్ కాలంలో పనిచేసిన సీనియర్ నాయకులు కిషన్ జవహర్ జి,కవాటి బసంతన్న ,పెండ్యాల రమేష్ లను శాల్వలతో సన్మానించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు.అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ అవినీతి, అరాచకం, కుంభకోణాల్లో మునిగిపోయిన కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలనకు చరమగీతం పాడి కొత్త అధ్యాయాన్ని లిఖించిన వాజ్ పే యి రాజకీయాలకు దార్శనికుడని అన్నారు. దేశంకోసం చివరి శ్వాసవరకు పరితపించిన వాజ్ పే యి జీవితం భారతీయులందరికి ఆదర్శప్రాయమని ఆయన ఆశయాలను భావితరాలకు అందించేందుకు ప్రతీ కార్యకర్త పాటుపడాలని పిలుపునిచ్చారు. వాజ్ పేయి హయాములోనే రోడ్లు, టెలి కమ్యూనికేషన్, నెట్ వర్కింగ్, ఉద్యోగాల కల్పన, విదేశీ వ్యవహారాల విధానం, రైతులకు సంక్షేమ ఫలాలు, వందశాతం విద్యా, తదితర రంగాల్లో విప్లవాత్మకమైన సంస్కరణలు చేసిన ఘనత వాజ్ పేయికే దక్కుతుందనీ కొనియాడారు. రాజస్తానులోని ప్రోఖ్రాణులో అణ్వస్త్ర ప్రయోగం జరిపి శత్రు దేశాల వెన్నులో వణుకు పుట్టించిన ప్రధాని చరిత్ర సృష్టించారని కొనియాడారు. తన పదవికాలంలో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని సమర్థ ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలు చేసిన వాజిపాయికి భారతరత్న ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ వేడుకల్లో బిజెపి నాయకులు శిలారపు పర్వతాలు, కాసిపేట శివాజి, దాడి సంతోష్, తంగెడ రాజేశ్వరరావు, పెద్దపల్లి రవీందర్, పోల్సాని సంపత్ రావు, సోడా బాబు, ఒల్లె తిరుపతి, మేకల శ్రీనివాస్, ఉప్పు కిరణ్ కుమార్, ఎర్రోళ్ళ శ్రీకాంత్,అడ్వకేట్ శిరీష రాణి,గుడ్ల సతీష్, ముంజ రాజేంద్ర ప్రసాద్, వేల్పుల రమేష్, కందుల శ్రీనివాస్, రేండ్ల వేణు, పూదరి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# అణ్వస్త్రం ప్రయోగించి భారత్ సత్తా చాటిన ధీశాలి వాజ్‌పేయ్

- ఆయన ప్రేరణతోనే సాహసోపేతమైన నిర్ణయాలు
- ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయ్ జయంతి వేడుకలు



**పెద్దపల్లి, డిసెంబర్25 (నినాదం) :** 75యేళ్ళు ఏక ఛత్రాధిపత్యంగా దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించి తొలి కాంగ్రేసేతర ప్రభుత్వాన్ని నెలకొల్పి అయిదేళ్ళు ప్రధానమంత్రిగా కొనసాగిన వాజిపాయి భారత రాజకీయాలకు కొత్త దిశా నిర్దేశాన్ని చూపించిన దార్శనికుడని భారతీయ జనతా పార్టీ దళితమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం,బిజెవైఎం రాష్ట్ర నాయకులు బెజ్జంకి దిలీప్ అన్నారు. బుధవారం భారతరత్న,మాజీ ప్రధాని అటల్ బిహారి వాజిపాయ్ జయంతిని పురస్కరించుకొని స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణి చేసిన అనంతరం ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు.అనంతరం ఇరువురు మాట్లాడుతూ,అభివృద్ధికి దూరంగా ఉన్న దేశంలో అనేక విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి భారత అబివృద్ధి గాడిలోపడేలా చేసిన ఘనత వాజిపాయికే దక్కిందన్నారు. మరోవైపు ప్రోఖ్రాణులో అణుబాంబు ప్రయోగం జరిపి భారత రక్షణ శక్తిని ప్రపంచానికి చాటిన ధీశాలిగా అభివర్ణించారు.ఆయన ఇచ్చిన ప్రేరణతో ప్రస్తుతం అధికారంలో ఉన్న నరేంద్రమోదీ ప్రభుత్వం సైతం అగ్రగామి దేశాలతో పోటీపడి ముందుస్థానంలో నిలిచే స్థాయికి ఎదిగిందన్నారు.దీనిలో భాగంగానే భారత ప్రభ్వం సుపరిపాలన దినోత్సవంగా గుర్తించిందన్నారు. దేశంకోసం చివరి శ్వాసవరకు పరితపించిన వాజిపాయ్ జీవితం ఆదర్శప్రయమ్మన్న వారు వాజిపాయి ఆశయాలను భావితరాలకు అందించేందుకు ప్రతీ కార్యకర్త పాటుపడాలని సదానందం,దిలీప్ ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో నాయకులు శివంగారి సతీష్, శాతరాజు రమేష్, రాజం కొమురయ్య, రేవెల్లి సందీప్, మొలుగూరి రాజవీరు, మోర మనోహర్, ఎండి ఫహీం, పెండ్యాల కుమార్,శాతరాజు నరేష్, ప్రవీణ్, విజయ్,వడ్కాపురం ఆనంద్, బండ కరుణాకర్,వెంకటేష్, రామస్వామి,వెంకటేష్,అఖిల్,మధు, సత్యనారాయణ రెడ్డి,నిరంజన్,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితునికి 30 వేల ఆర్థిక సహాయం అందించిన వాకర్స్



**సుల్తానాబాద్, డిసెంబర్25 (నినాదం న్యూస్):** రోడ్డు ప్రమాదంలో గాయపడిన నిరుపేద కుటుంబానికి చెందిన కొయ్యడ భాను చికిత్స నిమిత్తం సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో 30 వేల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ స భ్యులకి అందజేశారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లా కరీంనగర్లో డిగ్రీ పరీక్షలు రాసేందుకు కొయ్యడ భా ను ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబా ద్ యశోద హాస్పిటల్ లో ప్రాణాలతో కొట్టు మిట్టా డుతున్నాడు. వైద్య ఖర్చుల కోసం దాదాపు రూ పాయలు 20 లక్షల వరకు అవుతుందని, ఆర్థిక ఇబ్బందులతో సతమవుతున్న విషయం తెలుసు కున్న సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ స భ్యులు వెంటనే స్పందించి అప్పటికప్పుడు రూ పాయలు 30, వేలు జమ చేసి వారి కుటుంబ స భ్యులకు అందజేశారు. వాలీబాల్ క్రీడా కారుడైన భాను, తన తండ్రి చిన్నతనం చనిపోయాడని అతని ఆర్థిక పరిస్థితి గమనించి దాతలు ముందు కు వచ్చే సాయం చేయాలని భాను త్వరగా కోలు కోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వా కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బైరగొని రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్ తో పాటు మాజీ సర్పంచ్ ఐల రమేష్, కందుకూరి ప్ర కాష్, చొప్పరి సుమన్, కొమురవెల్లి భాస్కర్, ని ట్టూరి శ్రీనివాస్, దూరం లింగమూర్తి, ఓల్లాల రాజు, కొమరవెల్లి శ్రీనివాస్, సిద్ధ తిరుపతి,దర్శనాల రా మచందర్, నాగమల్ల ప్రశాంత్,వేణ, కందునూరి కుమార్, కొలిపాక రవీందర్, యూసుఫ్, కొమర వె ల్లి ప్రభాకర్,ఇల్లందుల మల్లేశం, ఉల్లంగుల శ్రీనివా స్,రామకృష్ణ, శ్రీకాంత్, తోపాటు వాకర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో ప్రభుత్వ విప్



**ధర్మారం డిసెంబర్ 25 (నినాదం న్యూస్) :** క్రిస్మస్ సందర్భంగా మండలంలోని పలు చర్చిలలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొనీ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదీమణులకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ఈ సందర్భంగా ఇతరుల పట్ల ప్రేమ, సహనం, శాంతి, సేవాభావం వంటి గొప్ప గుణాలను ఆచరించాలని శాంతి దూత ఇచ్చిన సందేశం మనందరికీ ఆదర్శంగా నిలుస్తుందని ఆ ప్రభువు యొక్క కృప తెలంగాణ రాష్ట్ర ప్రజల మీద అదేవిధంగా ముఖ్యమంత్రి మీద ఉండే విధంగా ఈ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చే విధంగా ఆ దేవుని కృప నాపై ఉండాలని క్రైస్తవ సోదర సోదరీమణులు ప్రార్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,నాయకులు కొత్త నరసింహులు ఆకుల రాజేందర్, బద్దం లింగారెడ్డి మోదం పెల్లి లక్ష్మీరాజ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానం.. మహా పుణ్యకార్యం..!

- సదాశయ ఫౌండేషన్ లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ ఆధ్వర్యంలో నేత్రదాత ఓరుగంటి రాజమ్మ సంస్మరణ సభ
- కుటుంబ సభ్యులకు అభినందన పత్రం



**8ఇంక్లైన్ కాలనీ, డిసెంబర్ 25, నినాదం న్యూస్ :** నేత్రదానం మహా పుణ్యకార్యమని సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి సీహెచ్.లింగమూర్తి కమాన్పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి అన్నారు. కమాన్పూర్ మండల కేంద్రానికి చెందిన ఓరుగంటి రాజమ్మ (చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షులు జంగపల్లి సతీష్ గారి )అమ్మమ్మ ఇటీవల మృతి చెందగా, సదాశయ ఫౌండేషన్, లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ ఆధ్వర్యంలో ఆమె నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేసి మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాధించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఈరోజు వారి స్వగృహంలో సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్ర, అవయవ, శరీర దానంపై లింగమూర్తి అవగాహన కల్పించారు. నేత్రదాత కూతురు జంగంపల్లి లక్ష్మి మనుమడు సతీష్ లావణ్య రజిత బుచ్చిబాబు అనూష సతీష్ లను అభినందించి, అభినందన పత్రాన్ని అందజేశారు.లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్ సభ్యులు మచ్చగిరి రాము, చత్రపతి శివాజీ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు జంగపల్లి శ్రీనివాస్ మరియు గ్రామస్తులు కుల బంధువులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు . లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ కోశాధికారి డాక్టర్ విజయకుమార్ సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ గౌరవ సలహాదారు నూకా రమేష్ తదితరులు అభినందించారు.

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మనుస్మృతి గ్రంధాల దహనం





**మంథని టౌన్, డిసెంబర్25 (నినాదం న్యూస్) :** మంథని పట్టణం లోని ప్రధాన చౌరస్తాలో బుధవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మను స్మృతి దహన్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించి మనుస్మృతి గ్రంధాలనుదహనంచేశారు. ఈసందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ మనుషుల మధ్య ద్వేషాన్ని నింపిన మనుధర్మ శాస్త్రాన్ని1927 డిసెంబర్ 25వ తేదీన అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మనుధర్మ శాస్త్రాన్ని మహారాష్ట్రలోని మహద్ పట్టణంలో చౌదారి చెరువు మంచినీళ్ల పోరాటం ప్రారంభమై రాయగడ్ జిల్లాలో వేలాది మందితో కలిసి మనుధర్మ శాస్త్రాన్ని దహనం చేశారన్నారు. అదే సందర్భాన్నిపురస్కరించుకొని దేశవ్యాప్తంగా మనుధర్మ శాస్త్రానికి ప్రజలు నిప్పు పెడతారని చెప్పారు.. అసంబద్ధమైన అనాగరికమైన ఆలోచనల ద్వారా వేల సంవత్సరాలు గా మనుషుల మధ్య సామాజిక అంతరాలు సృష్టించిన ది మనుస్మృతే అని అన్నారు. భారతదేశంలో మెజార్టీ ప్రజలను సహజ సిద్ధమైన ప్రకృతి వనరులను దూరం చేయడానికి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ఈ దుర్మార్గమైన కర్మ సిద్ధాంతాన్ని నమ్మించడానికి మనదేశంలో బ్రాహ్మణీయ మనువాద శక్తులు అమలుచేస్తున్నాయన్నారు. దాని దుష్ఫలితాలు నేటికీ అనేక అసమానతలకు మూలాలుగా కొనసాగుతున్నాయన్నారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ వర్గాల్లో చీలికతీసుకువచ్చిమతవిద్వేషాలు రేపి మత పునాదుల మీద మళ్లీ రాజ్యం ఏలాలని చూస్తుందని అందులో భాగంగానే మొన్న జరిగిన పార్లమెంట్ సభలో అమిత్ షా అంబేద్కర్ గురించి అవహేళనగామాట్లాదం ఇందుకు నిదర్శనం అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తున్నారని అందులో భాగంగానే ఇటువంటి చర్యలకుబిజెపి ప్రభుత్వంపూనుకుందన్నారు.కులం, మతం కాదు పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డా కావాలని ఆ దిశగా ప్రభుత్వాలు పాలన వ్యవస్థ ఉండాలని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మంద రాజేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ ,బూడిద తిరుపతి, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గోర్రంకలసురేష్ ,ప్రజా సంఘాల నాయకులు మహేందర్, కడారి సతీష్, సామాజికవేత్త ఇరుగురాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాజ్‌పేయ్ జన్మదిన వేడుకలు



**చౌటుప్పల్, డిసెంబరు25 (నినాదం న్యూస్):** మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి శత జయంతి సందర్భంగా చౌటుప్పల పట్టణ కేంద్రంలో మున్సిపల్ , మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. వర్తమాన రాజకీయాలకు దిశా నిర్దేశం చేసినటువంటి మహానాయకుడు అని వాజ్‌పేయి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రమణగుని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేశా యాదవ్, ముత్యాల భూపాలరెడ్డి, ఉడుగు యాదయ్య గౌడ్, దాసోజు బిక్షమాచారి, ఉడుగు వెంకటేశం గౌడ్, ఆలె చిరంజీవి, కైరం కొండ అశోక్, కట్ట కృష్ణ, దిండు భాస్కర్, ఉష్కాగుల నాగరాజు, మిరియాల రవి, కడవేరు పాండు బడుగు కృష్ణ, బాతరాజు ప్రవీణ్, పొలముని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- వేడుకల్లో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్, డిసెంబర్ 25 (నినాదం న్యూస్) :** సుల్తానాబాద్ మండల కేంద్రంలో బుధవారం క్రిస్మ స్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పలు చర్చులల్లో నిర్వహించే ప్రత్యేక ప్రార్థనలల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజ య రమణారావు పాల్గొని క్రిస్మస్ శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం పలు చర్చుల ఫాదర్స్ ఎ మ్మెల్యే ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ,క్రిస్మస్ ఒక ప్రాంత పం డుగనే కాదు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుం టు న్న పండుగ క్రిస్మస్ పండుగ అలాగే నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని చెప్పిన యేసు క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి మార్గదర్శకం అన్నా రు. శాంతి సహనం కరుణ ప్రతి ఒక్కరూ కలిగి ఉం డాలని బోధించిన జీసస్ మాటలు సదా అను స రించాల్సిన మార్గం అన్నారు. కరుణామయుడు జీసస్ పుట్టినరోజున మీ జీవితంలో ఆనందాలు నిండాలని, శాంతి, సౌభాగ్యాలు కలగాలని కోరు కుంటున్నారు అలాగే ఏసుక్రీస్తు నేర్పిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం సర్వమత హితంగా పరిపాలన చేస్తుంది. అన్ని మతాల ప్రజల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం స్థిర సంకల్పంతో కట్టుబ డి పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు,కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కా ర్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 14 కిలోల గంజాయి స్వాధీనం





**చౌటుప్పల్, డిసెంబరు25 (నినాదం న్యూస్):** అక్రమంగా రవాణా చేస్తున్న 14 కిలోల గంజాయిని పట్టుకున్నట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు. మంగళవారం రాత్రి చౌటుప్పల్ ఆర్టీసీ బస్టాండ్‌లో అనుమానాస్పదంగా కన్పించిన ముగ్గురిని తనిఖీ చేయగా వారి బ్యాగ్‌లో 14 కిలోల గంజాయి కనిపించింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన చెల్లూరి నాగవెంకట కృష్ణవేణి అలియాస్ దేవి అలియాస్ శ్రీదేవి , అడ్డూరి ప్రసాద్ ,అనకాపల్లి జిల్లా కిమిడి ప్రశాంత్ లు అక్రమంగా రవాణా చేయడంతోపాటు దోచుకుంటున్నారు. మొత్తం 14 కిలోల ఎండు గంజాయిని ఒక్కొక్క పాకెట్‌లో 2 కిలోల చొప్పున ప్యాక్ చేసి ఎన్‌డిపిఎస్ కొనుగోలు చేశారు. విశాఖపట్నంలో కొనుగోలు చేసిన గంజాయిని హైదరాబాద్‌లో విక్రయించడానికి తీసుకెలుతుండగా వారిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 14 కేజీల గంజాయి, 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## క్రీస్తు బోధనలు
# ప్రపంచశాంతికి దిక్సూచి

- ప్రేమ శాంతికి నిర్వచనం యేసు క్రీస్తు
- ప్రపంచం శాంతిమయం కావాలి
- యేసు అనుగ్రహం అందరిపై ఉండాలి
- క్రిస్మస్ వేడుకల్లో మంత్రి శ్రీధర్ బాబు



**మంథని టౌన్ డిసెంబర్ 25 (నినాదం న్యూస్) :** ప్రేమ, సహనం శాంతికి నిర్వచనం యేసుక్రీస్తు ప్రభువు అని, ఆయన చూపించిన మార్గంలో అందరు నడుస్తూ ప్రపంచం శాంతిమయం కావాలని, క్రీస్తు బోధనలు ప్రపంచశాంతికి దిక్సూచి అని, యేసు అనుగ్రహం అందరిపై ఉండాలని తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. క్రైస్తవుల పర్వదినం క్రిస్టమస్ పండుగ సందర్భంగా బుధవారం మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీపాద కాలనీలో గల సీయోను చర్చిలో క్రిస్మస్ వేడుకలలో మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ఆయన క్రైస్తవ మత పెద్దలు, సంఘ పెద్దలతో కేక్ కట్ చేసి, క్రైస్తవసోదర, సోదరీమణులకు క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబును క్రైస్తవ పెద్దలు, సంఘ పెద్దలు ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. సీయోను చర్చిపునర్నిర్మాణం కోసం రూ. 35 లక్షలు మంజూరు చేయాలని సంఘ పెద్దలు కోరగా ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మానవవాళికి ప్రేమ, శాంతిమార్గం చూపిన మహనీయుడు యేసుక్రీస్తు అని ఆయన అన్నారు. అతడి అనుగ్రహం అందరిపైనా ఉండాలని తెలిపారు. జీసస్ బోధనలతో ప్రపంచ శాంతి మయం కావాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఏసుక్రీస్తు ప్రభువు సత్యాన్ని ఏనాడు విడనాడలేదని, తను నమ్మిన సిద్ధాంతం కోసం, తన భక్తుల కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప మహనీయుడని ఆయన కొనియాడారు. క్రీస్తు బోధనలు అందరూ అవగతం చేసుకొని, సన్మార్గంలో ముందుకెళ్లాలని ఆయన తెలిపారు. యేసు దైవత్వము సంబంధించిన విద్యను క్రిస్టోలోజి అని పిలుస్తారని, చరిత్రకారులు మానవ చరిత్రను యేసు క్రీస్తు జీవించిన కాలాన్ని కొలమానంగా తీసుకుంటారన్నారు. క్రీస్తు జన్మించక ముందు కాలాన్ని క్రీస్తు పూర్వం అని, క్రీస్తు జన్మించిన తర్వాత కాలనీ క్రీస్తుశకం అని పేర్కొంటారని ఆయన వివరించారు. క్రీస్తు ప్రభువు సూచించినటువంటి సన్మార్గంలో నడుస్తూ ప్రతి ఒక్కరి హృదయాల్లో ప్రేమ నిండాలని అయనా తెలిపారు. ప్రేమ, కరుణ, క్షమాగుణాలను ఏసు తన జీవిత సందేశంగా మానవాళికి అందించారాన్నారు. క్రీస్తు బోధించిన శాంతి, సహనం, ఔదార్యం సర్వదా ఆచరణీయం.

ప్రతి మనిషి పరోపకారగుణం అలవరుచు కోకపోతే జీవితానికి అర్థం ఉండదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, కాచే శశిభూషణ్, మంథని సత్యం, దైవజనుల శ్రీనివాస్, పాస్టర్లు వల్లూరి ప్రభాకర్, దూడ మహేష్ ,కలువల సామ్యూల్, సంఘ పెద్దలు అంకరి కుమార్, మంథని ప్రసాద్, అందె రమేష్, చింతకుంట్ల ప్రేమ్ కుమార్, దాసరి సదానందం, రామగిరి కుమార్, ఈర్ల సదానందం అంకరి ప్రకాష్ తో పాటు తదితరు పాల్గొన్నారు.

## సిద్దిపేట...సిరిసిల్లకు
# నీళ్లు తరలించుకుపోయిండ్లు

**ములుగు ప్రతినిధి,(నినాదం):** నీళ్లు నిధులు నియామకాల పేరుతో సాధిం చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పాలకుల గోదావరిజలాలను సిద్దిపేట సిరిసిల్లకు తరలించుకుపోయారని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణా భివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం ములుగు పంపు హౌస్ నుండి గోదావరి జలాలను జంగాలపల్లి బంజరు చెరువుకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం, పాలకుల నిర్లక్ష్యం మూలంగా ములుగు నియోజకవర్గానికి చుక్క నీరు ఇవ్వకుండా సిద్దిపేట సిరిసిల్లకు నీళ్లను తరలించుకుపోయారని అన్నారు. రాబోయే రోజుల్లో ములుగు పంపు హౌస్ నుండి కొత్త గూడ, గంగారాం మండలాలకు గోదావరి జలాలు అందించి రైతాంగాన్ని ఆదుకుంటామని, రెండు పంటలకు నీళ్లను అంది స్తామని అన్నారు. త్వరలోనే పంపు హౌస్ నుండి కాశిం దేవిపేట మీదిగా కేనాయిల్ ద్వారా లక్నవరంకు నీళ్లను పంపింగ్ చేసుకోవడం జరు గుతుందని, గోదావరి జలాల ద్వారా ములుగు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత తనదేనన్నారు. రైతును రాజుగా చూడటమే ప్రభుత్వ లక్ష్య మని, ఆ దిశగానే రైతుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బాణోత్ రవి చందర్ తో పాటు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





**ఏసుక్రీస్తు బోధనలు భావితరాలకు అందించాలి...**

ఏసు క్రీస్తు బోధనలు బావితరాలకు అందించాలని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోనీ ఓలి మిని స్ట్రీట్ చర్చి, లిటిల్ ఫ్లవ ర్ స్కూల్లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలైన స్వార్ధ రహిత జీవనం, ప్రేమా, దయ, ఎదుటి వారిని క్షమించే గుణం, తమకు ఉన్న జ్ఞానాన్ని పంచు కోవడం, శాంతి సౌభ్రాతృత్వన్నిపంచే క్రీస్తు బోధనలు యధాతధంగా ఎంత గొప్పగా ప్రచారంలోకి వస్తే ఈ ప్రపంచానికి అంత గొప్ప మేలు జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వన దుర్గ భవాని అమ్మ వారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 25(నినాదం న్యూస్):** మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బుధవారం నాడు ప్రత్యేక విమానం ద్వారా ఏడుపాయలకి చేరుకున్నరు. దేవదాయ శాఖ అధికారులు దేవాలయ రోహితులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికి గర్భ గుడిలోకి తీసుకెళ్లిన ఆలయ పూజారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుర్గ భవాని మాత కు పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసి ఆలయ పూజారుల ఆశీర్వాదం తీసుకున్నారు.తర్వాత 750 కోట్ల పైచిలుకు రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసి మెదక్ చర్చికి బయలుదేరారు.

**- ఏడుపాయలలో శంకుస్థాపన చేసిన పనుల వివరాలు...**

మెదక్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల కోసం రూ..750 .కోట్ల పైచిలుకు విలువైన పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడుపాయలలో శంకుస్థాపన.మెదక్ ఇందిరా మహిళా శక్తి భవనం 5 కోట్లు.ఏడుపాయలలో బీటీ రోడ్డు, డివైడర్, హై మాస్ట్ లైట్ల ఏర్పాటు కోసం రూ.35 కోట్లు.గిరిజన తండాలకు రూ.45.32 కోట్లతో రోడ్ల నిర్మాణం.అర్అండ్ బీ రోడ్ల నిర్మాణం పనుల కోసం రూ.7.44 కోట్లు. శతాబ్ది వేడుకలు జరుపుకుంటున్న మెదక్ చర్చికి సుమారుగా 29.1850 కోట్లరూపాయలు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్. 203కోట్లు. స్వయంసహాయక గ్రూప్లకు బ్యాంకు లింకేజ్ కోసం 100 కోట్ల రూపాయల చెక్కును ముఖ్య మంత్రి అందచేసారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి,పి. సి.సీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ, ఘనంగా స్వాగతం పలికిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు, నారాయణఖేడ్ ఎమ్మెల్యే, సంజీవరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి వద్ద ఘోర ప్రమాదం.. ఇద్దరు దుర్మరణం



**యాదాద్రి భువనగిరి :** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భువనగిరి బొమ్మపల్లి చౌరస్తాలో ఓ ఇన్నోవా కారు అదుపుతప్పి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డు ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం హైదరాబాద్లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ఈ ఆరుగురు యాదగిరిగుట్ట దర్శనం అనంతరం హైదరాబాద్కు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు పోలీసులు నిర్ధారించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది. ప్రమాదానికి గురైన ఇన్నోవా నంబర్.. ఏపీ 09 బీఎన్ 5568.

## సూర్య-44తో ఇక ప్రేక్షకులకు
# గూస్‌బంప్స్



స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం సూర్య 44. ఈ చిత్రానికి రెట్రో టైటిల్ను ఫిక్స్ చేశారు. మేకర్స్ ముందుగా ప్రకటించినట్లుగా రెట్రో టైటిల్ టీజర్ను లాంచ్ చేశారు. హీరోహీరోయిన్లు ఇద్దరూ ఓ ఆలయం మెట్లపై కూర్చుని ఉండగా.. సూర్యకు తాయిత్తు కడుతోంది పూజాహెగ్డే. ఇది (తాయిత్తు)నా కోపాన్ని కంట్రోల్ చేస్తే.. నా తండ్రితో కలిసి పనిచేయడం ఆపేస్తా.. హింస, రౌడీయిజం లాంటి వాటిని ఈ క్షణం నుంచి వదిలిపెడతానంటు న్నాడు సూర్య. ఇంతకీ సూర్య ఎమోషన్స్ను ఆ తాయిత్తు కంట్రోల్ చేస్తుందా.. ? అనేది సస్పెన్స్లో పెడుతూ కట్ చేసిన టీజర్ సూర్యను పూర్తిగా మాస్ అవతార్లో చూపించబోతున్నట్టు చెప్పకనే చెబుతోంది. ఈ మూవీకి సంతోష్ నారాయణన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. సూర్య హోం బ్యానర్ 2డీ ఎంటర్టైన్మెంట్పై నిర్మిస్తున్న ఈ మూవీలో పాపులర్ మలయాళ నటుడు జోజు జార్జ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. పీరియాడిక్ వార్ అండ్ లవ్ బ్యాక్ డ్రాప్లో వస్తోన్న ఈ మూవీకి తిరు, 24, పేటా ఫేం సినిమాటోగ్రఫర్ డీవోపీగా వర్క్ చేస్తున్నాడు. ఈ చిత్రాన్ని 2025 ఏప్రిల్లో విడుదల చేయనున్నట్టు వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

## ఇలా చేస్తే ఎలా కీర్తి
### కీర్తి ఆఫర్‌కు అభిమానికి ఫిదా



కీర్తి సురేష్-వరుణ్ ధావన్ జంటగా నటించిన 'బేబీ జాన్' చిత్రం బుధవారం (డిసెంబర్ 25) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సౌత్లో స్టార్ హీరోయిన్ హోదా తెచ్చుకున్న కీర్తి సురేష్ చేసిన తొలి బాలీవుడ్ చిత్రం ఇదే కావడం విశేషం. దీంతో కీర్తి సురేష్ ఫ్యాన్స్ చాలా ఇంట్రెస్టింగ్గా ఈ సినిమా కోసం ఎదురుచూశారు. అందులోనూ ఇప్పటికే ఈ సినిమా లోని 'నైన్ మాటక్క' సాంగ్ బాగా వైరల్ అయింది. సోషల్ మీడియా ఓపెన్ చేస్తే చాలు ఈ పాటే కనిపిస్తుంది. ఈ చిత్రం ప్రమోషన్స్ కోసం వరుణ్ ధావన్తో కలిసి కీర్తి సురేష్ ముంబై మొత్తం చుట్టే సింది. పలు టీవీ షోలకి కూడా వెళ్లింది. ఇటీవల ఫేమస్ కపిల్ శర్మ షోలో కూడా కీర్తి సురేష్ సందడి చేసింది. ఆ షోకి సంబంధించిన ఓ వీడియో ఇప్పుడు సోషల్ మీడియా లో వైరల్ అవుతోంది. ఇందులో కీర్తి సురేష్తో మాట్లాడేందుకు ఓ ఫ్యాన్ స్టేజ్ మీదకి వచ్చాడు. అతని హెయిర్ చూసి ఏది ఇలా చెయ్ అంటూ రజినీ కాంత్ స్టయిల్లో జుట్టు ఎగరేసింది కీర్తి. సేమ్ అలానే ఆ ఫ్యాన్ కూడా చేశాడు. దీంతో ఎంత స్టయిల్గా ఉంది అంటూ కీర్తి అనగానే ఆ అభి మాని తెగ సిగ్గుపడి పోయాడు. చూడు చూడు ఎంత సిగ్గు పడుతున్నాడో అంటూ మరో హీరోయిన్ వామికా గబ్బి అంది. దీనికి మరి ఫ్యాన్ కదా ఆ మాత్రం ఉంటుంది అంటూ ఆ అభిమాని అన్నాడు. ఇది చాలా.. ఇంకేమన్నా చెప్పాలా అని కీర్తి సురేష్ అనగానే వద్దువద్దు ఈ మూమెంట్లోనే అతనికి నాలుగేళ్లు గడిచిపోతాయ్ అంటూ కపిల్ సరదాగా అన్నాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## ప్రభుత్వాల మద్దతుతోనే చిత్ర
# పరిశ్రమ ఎదిగింది
### సభ్యులకు కీలక సూచనలు చేసిన మంచు విష్ణు



హైదరాబాద్ సంధ్య థియేటర్ తొక్కిసలాట, అల్లు అర్జున్ అంశాలు ఇప్పుడు సినీ పరిశ్రమను కుదిపేస్తున్నాయి. ఈ ఘటనల తర్వాత సినిమా వాళ్లకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన వార్నింగ్ నేపథ్యంలో తెలంగా ణలో సినీ పరిశ్రమ సంక్షోభంలో పడే పరిస్థితి నెలకొంది. ఇలాంటి సమయంలో మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) సభ్యులకు అధ్యక్షుడు మంచు విష్ణు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వాల మద్దతుతోనే చిత్ర పరిశ్రమ ఎదిగిందని మా అధ్యక్షుడు మంచు విష్ణు తెలి పారు. మన కళాకారులు ఎల్లప్పుడూ అన్ని ప్రభుత్వాల ప్రజాప్రతినిధులతో అనుబంధం, సాన్ని హిత్య సంబంధాలు కలిగి ఉంటారని తెలిపారు. గతంలో వివిధ ప్రభుత్వాల మద్దతుతోనే చిత్ర పరిశ్రమ ఎంతో ఎగిందని చెప్పారు. హైదరాబాద్లో తెలుగు సినీ పరిశ్రమ స్థిరపడటానికి అప్పటి సీఎం చెన్నారెడ్డి అందించిన ప్రోత్సాహం అత్యంత ముఖ్యమైనదని అన్నారు. ఈ విధంగా, ప్రతి ప్రభుత్వంతో మన పరిశ్రమకు ఎల్లప్పుడూ సత్సంబంధాలు కొనసాగుతూ వస్తున్నాయని తెలిపారు. ఇటీవల జరిగిన పరిణామాలను దృష్టిలో ఉంచుకొని, సభ్యులందరూ సున్నితమైన విషయాలపై వ్యక్తిగత అభిప్రాయాలను బహిరంగంగా ప్రకటించవద్దని మా సభ్యులను మంచు విష్ణు విజ్ఞప్తి చేశారు. వివాదాస్పద అంశాల్లో పక్షాలు తీసుకోవద్దని సూచించారు. కొన్ని సమస్యలు వ్యక్తిగత మైనవని, మరికొన్ని విషాదకరమైనవని చెప్పారు. వాటిపై చట్టం తన దారిలో తను న్యాయం చేస్తుందని పేర్కొన్నారు. అలాంటి అంశాలపై మాట్లాడటం వల్ల అది సమస్యలను పరిష్కరిం చడానికి బదులుగా, సంబంధిత వ్యక్తులకు మరింత నష్టం కలిగించే అవకాశం ఉందని అభిప్రాయ పడ్డారు. ఈ సమయంలో మనకు సహనం, సానుభూతి, ఐకమత్యం అవసరమని అన్నారు. తెలుగు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఓ పెద్ద కుటుంబమనే సంగతి గుర్తుంచుకుందామన్నారు. ఏ సమ స్యలు వచ్చినా, మనమంతా కలిసి ఎదుర్కొందామని చెప్పారు.

## క్రిస్మస్ తాత వేషంలో నితిన్



టాలీవుడ్ యాక్టర్ నితిన్ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం రాబిన్హుడ్. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్నాడు. శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా నేడే ప్రేక్షకుల ముందుకు రావాల్సింది. పలు కారణాల విడుదల వాయిదా పడ్డది. అయితే మూవీ లవర్స్లో జోష్ నింపేందుకు రాబిన్ హుడ్ లుక్ ఒకటి షేర్ చేశారు మేకర్స్. క్రిస్మస్ తాతగా మారిపోయి గిఫ్టులు పంచుతున్నాడు నితిన్. శాంటా లుక్లో ఉన్న నితిన్ ఓ చిన్నారికి క్రిస్మస్ కానుకను అందిస్తున్నాడు. ఈ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. అనివార్య కారణాల వల్ల రాబిన్ హుడ్ డిసెంబర్ 25న విడుదల కావడం లేదు. కొత్త తేదీని త్వరలోనే ప్రకటిస్తామని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రాన్ని 2025 ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్టు వార్తలు వస్తుండగా మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ మూవీలో నటకిరిటీ రాజేంద్రప్రసాద్ ఏజెంట్ జాన్ స్నో పాత్రలో కనిపించబోతున్నారు. రాబిన్ హుడ్ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్పై నవీన్ యేర్నేని, రవి శంకర్ నిర్మిస్తుండగా, జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇప్పటికే షేర్ చేసిన గ్లింప్స్ వీడియోలో డబ్బు చాలా చెడ్డది.. రూపాయి రూపాయి నువ్వేం చేస్తావే అంటే అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ల మధ్య చిచ్చు పెడతానంటది. అన్నట్టే చేసింది.. దేశమంత కుటుంబం నాది. ఆస్తులున్నోళ్లంతా నా అన్నదమ్ముళ్లు. ఆభరణాలు వేసుకున్నోళ్లంతా నా అక్కాచెల్లెళ్లు. అవసరం కొద్దీ వాళ్ల జేబుల్లో చేతులు పెడితే ఫ్యామిలీ మెంబర్ అని కూడా చూడకుండా నా మీద కేసులు పెడుతున్నారు.. అంటూ నితిన్ చెబుతున్న సంభాషణలు సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి.

## క్రిస్మస్ రోజున నా కుమారుడు చనిపోయాడు : త్రిష



'క్రిస్మస్ రోజున నా కుమారుడు చనిపోయాడు' అంటూ ప్రముఖ నటి త్రిష పెట్టిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు ఒక్కసారిగా షాక్ అవుతున్నారు. అసలు విషయం ఏంటంటే.. త్రిష పెంపుడు శునకం జోరో బుధవారం తెల్లవారు జామున మరణిం చింది. గత 12 (2012 నుంచి) ఏళ్లుగా ఆ శునకం త్రిష వద్దే ఉంటోంది. దానికి జోరో అని ముద్దుగా పేరు పెట్టింది. దాన్ని కన్నబిడ్డలా చూసుకుంటోంది. దురదృష్టవశాత్తూ ఆ శునకం ఇవాళ తెల్లవారుజామున ప్రాణాలు కోల్పోయింది. ఈ విచారకరమైన వార్తను త్రిష ఎక్స్ వేదికగా అభిమానులతో పంచుకుంటూ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. 'క్రిస్మస్ రోజు వేకువజాముున నా కుమారుడు జోరో మరణించాడు. నా గురించి తెలిసిన వారికి తెలుసు జోరో లేకపోతే నా లైఫ్ శూన్యంతో సమానం అని. నేను, నా ఫ్యామిలీ ఇప్పుడు చాలా బాధలో ఉన్నాము. ఈ షాక్ నుంచి కోలుకోవడానికి నాకు కొంత సమయం పడుతుంది. సినిమాల నుంచి కాస్త విరామం తీసుకుంటున్నా. కొన్ని రోజుల వరకూ అందుబాటులో ఉండను' అంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. ఈ మేరకు జోరో ఫొటోలను కూడా పంచుకుంది. ప్రస్తుతం త్రిష పోస్ట్ వైరల్ అవుతోంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741